1-2Pg1exHMNWJQEV 1 GNT_1-2Pg1exHMNWJQEV.qxd 01/Feb/26 12:20 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు : fb.com/vaartha Digital



ఒక రోజు ముందే పింఛన్ల పంపిణి 2లో

మహారాష్ట్ర డిసిఎంగా సునేత్ర పవార్ 9లో



Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

1-2-2026 ఆదివారం సంపుటి: 31 సంచిక: 361 పేజీలు: 12 వెల: 8.00


నేడే కేంద్రబడ్జెట్

## మధ్య తరగతిపై పన్నీటి జల్లు!



పన్ను ఊరటపై వేతన జీవుల ఆశలు

కార్పొరేట్, పారిశ్రామిక రంగాలకు మరిన్ని రాయితీలు

పార్లమెంటుకు పద్దులు సమర్పించనున్న ఆర్థికమంత్రి సీతారామన్

**న్యూఢిల్లీ,జనవరి 31:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం పార్లమెంటులో 2026-27 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈసారి బడ్జెట్‌లో వృద్ధి వేగాన్ని కొనసాగిస్తూనే, సంక్షేమ పథకాలకు, ఆర్థిక క్రమశిక్షణకు మధ్య ప్రభుత్వం సమతుల్యత పాటించనుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా రక్షణ, మౌలిక సదుపాయాలు, మూలధన వ్యయం, విద్యుత్, అందుబాటు ధరల్లో గృహ నిర్మాణం వంటి రంగాలకు ప్రాధాన్యత ఇవ్వవచ్చని భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో దేశీయ వృద్ధి లక్ష్యాలకు, ద్రవ్యలోటు నియంత్రణకు మధ్య బడ్జెట్ ఒక చక్కటి సమన్వయాన్ని సాధించాల్సి ఉంది. ప్రభుత్వం ఇప్పటికే ఆర్థిక క్రమశిక్షణ మార్గంలో స్థిరంగా పయనిస్తోంది. కోవిడ్ సమయంలో 9.2 శాతంగా ఉన్న ద్రవ్యలోటును 2026 ఆర్థిక సంవత్సరానికి 4.4 శాతానికి తగ్గించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈమార్గం నుంచి ప్రభుత్వం పెద్దగా పక్కకు వెళ్లకపోవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంలో ఇది 15వ బడ్జెట్ కాగా, నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టి రికార్డు సృష్టించనున్నారు. గత బడ్జెట్‌లో మధ్యతరగతి వినియోగాన్ని పెంచేందుకు పన్ను రాయితీలపై దృష్టి సారించగా, ఈసారి వినియోగాన్ని ప్రోత్సహించే విధానం పరిమితంగానే ఉంటుందని తెలుస్తోంది. వ్యూహాత్మకంగా ముఖ్యమైన రంగాల్లో మూలధన వ్యయాన్ని పెంచడంపైనే ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించవచ్చని >>2

# సుపరిపాలనే లక్ష్యం

**కుప్పం, జనవరి 31 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. మూడురోజుల కుప్పం పర్యటనలో భాగంగా శనివారం శాంతిపురం మండలం తులసినాయనపల్లి వద్ద ఏర్పాటుచేసిన ప్రజావేదిక బహిరంగసభలో ప్రజలనుద్దేశించి సిఎం ప్రసంగించారు. అంతకు ముందు పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా బెగ్గిలపల్లిలో పేదలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ప్రజలు సైకిల్‌కు ఓట్లే శారని రాష్ట్రంలో ప్రజలకు అభివృద్ధి చేసి చూపుతున్నామన్నారు. ఆరోగ్య, స ంపద, ఆనందకర సమాజమే ధ్యేయ ంగా పనిచేస్తున్నామన్నారు. పేదలముఖాల్లో ఆనందమే నిజమైన సమాజం అని సిఎం పేర్కొన్నారు. పేదలకు సాయం చేసేందుకే సూపర్‌సిక్స్ పథకాలుఅమలు చేస్తున్నామన్నారు. వాట్సప్ గవర్నెన్స్ సేవు గేమ్‌ఛేంజర్‌గా మారాయన్నారు. దేశంలోనే ఆదర్శంగా రాష్ట్ర మంతా సంజీవని ప్రాజెక్టును అమలు చేస్తామన్నారు. అవకాశాలు అందిపుచ్చుకోవడం తన జీన్స్‌లోనే ఉందన్నారు. తాను కొత్త ఆవిష్కరణలు చేస్తుంటానని దాని ఫలితాలు అందరికీ దక్కాలని కోరుకుంటానని పేర్కొన్నారు. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు వస్తాయని తద్వారా మహిళలు అధికంగా ఎమ్మెల్యేలు, ఎంపిలు అయ్యేఅవకాశం ఉందన్నారు.

ఐదేళ్ల వైఎస్సార్సీ పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. రైతుల భూముల పాస్‌పుస్తకాలు, సర్వేరాళ్లపై జగన్ బొమ్మలను 700కోట్లు ఖర్చుతో వేయించుకున్నారన్నారు. రైతుల భూములకు ఎసరు పెట్టే ల్యా ండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చారన్నారు. ప్రభుత్వ భూముల్ని 22ఎ జాబితాలో పెట్టారన్నారు. ప్రతినెలా9వతేది తానే స్వయ ంగా రెవెన్యూ వ్యవహారాలు పరిశీలిస్తున్నానని పేర్కొన్నారు. రూపాయి అవినీతి లేకుండా తాను ప్రక్షాళన చేస్తున్నట్లు పేర్కొన్నారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దుచేయడంతోపాటు రైతుల భూములకు సంబంధించి బ్లాక్‌చైన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్ విధానాలు తెచ్చామని తద్వారా రైతుల భూరికార్డులు పకడ్బందీగా ఉంటాయన్నారు. >>2



శనివారం గుడుపల్లె మండలం బెగ్గిలపల్లిలో పెన్షన్లు పంపిణీ చేస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన గత ప్రభుత్వం

రూపాయి అవినీతి లేకుండా ప్రక్షాళన

రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్రణాళిక

కుప్పం ప్రజావేదిక సభలో సిఎం చంద్రబాబు



2లో

కుప్పం - పలమనేరు జాతీయ రహదారిలో సైకిల్ తొక్కుతున్న సిఎం చంద్రబాబు

## మూడు కి.మీ.లు సైకిల్ తొక్కిన సిఎం చంద్రబాబు



# అమెరికాలో మరోసారి షట్‌డౌన్

**వాషింగ్టన్, జనవరి 31:** అమెరికా ప్రభుత్వం మరోసారి షట్‌డౌన్ అయింది. 2026 బడ్జెట్ ఆమోదానికి విధించిన గడువు అర్ధరాత్రిలో ముగిసింది. దాంతో ప్రభుత్వ కార్యకలాపాలు పాక్షికంగా నిలిచిపోనున్నాయి. ఈ మేరకు అంతర్జాతీయ మీడియా శనివారం వెల్లడించింది. మినియాపొలిస్‌లో ఇటీవల ఇద్దరు ఆందోళనకారులు ఇమిగ్రేషన్, కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసిఇ) అధికారుల కాల్పుల్లో మరణించడంతో సెనెట్ డెమోక్రాట్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'చట్టాన్ని అమలుచేసే అధికారులకు అమెరికా ప్రజలు మద్దతిస్తారు. సరిహద్దు భద్రతా దళాలకు మద్దతుగా నిలుస్తారు. కానీ వీధుల్లో భయభ్రాంతులకు గురిచేసే, అమెరికా పౌరులను చంపే ఐసిఇ అధికారులను ఉపేక్షించబోరు' అని తీవ్రంగా స్పందించారు. దానిని సంస్కరించకపోతే నిధుల విడుదల బిల్లుకు అవసరమైన ఓట్లు వేయబోమంటూ వారు హెచ్చరించారు. దీంతో హోంలాండ్ భద్రత, ఇతర విభాగాలకు నిధులు నిలిచిపోనున్నాయి. అయితే ఇది పాక్షికమేనని వచ్చే వారం ఈ నిధుల బిల్లుపై మరోసారి చర్చలు జరగనున్నాయని చట్టసభ సభ్యులు పేర్కొన్నారు. గతేడాది అక్టోబరు 1న కూడా అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ అయింది. ఆ దేశ చరిత్రలో సుదీర్ఘకాలం (43 రోజులు) పాటు కొనసాగింది. అమెరికాలో షట్‌డౌన్ మొదలైతే ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేం. 1981 నుంచి యుఎస్ ప్రభుత్వం 16 సార్లు మూతపడింది. 2018-19 మధ్య దాదాపు 35 రోజుల పాటు మూతపడగా.. నాడు ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్నారు.

ఆర్థికబిల్లు ఆమోదం పొందేవరకూ అత్యధిక సిబ్బందికి జీతంలేని విధులే..

అత్యవసర సర్వీసుల వరకే పరిమితం



మీడియాతో మాట్లాడుతున్న అంబటి

గుంటూరులో హైటెన్షన్

# అంబటి అరెస్టు



సిఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యల కేసులో రాంబాబు అరెస్టు

అంబటి ఇంటివద్ద తీవ్ర ఉద్రిక్తత

నివాసం వద్ద తోపులాటలో పలువురికి గాయాలు

సిఎంపై వ్యాఖ్యలు చేయలేదు, టిడిపి కార్యకర్తలను దూషించడం తప్పేనని ఒప్పుకొన్న అంబటి

**విజయవాడ.జనవరి 31,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి, వైకాంగ్రెస్ పార్టీనేత అంబటి రాంబాబును పోలీసులు శనివారం రాత్రి పోలీసులు అరెస్ట్ చేసారు. సీఎం చంద్రబాబుపై అసభ్యకర వ్యాఖ్యలు చేసారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బాజీ చౌదరి ఇచ్చిన ఫిర్యాదుపై గుంటూరు పరిధిలోని నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేసారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ తాను అరెస్టుకు భయపడేది లేదని, సీఎంను తాను అనుచితంగా మాట్లాడలేదని స్పష్టం చేసారు. టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారి తీసాయి. సీఎంపై అంబటి చేసిన వ్యాఖలకు క్షమాపణ చెప్పాలని టీడీపీ కార్యకర్తలు డిమాండ్ చేస్తూ ఆయన ఇంటి మీదకు దూసుకుని వెళ్ళడంతో తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది, ఈ పరిస్థితుల నడుమ అంబటి వ్యాఖ్యలపై టీడీపీ కార్యకర్తలకు పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఇక పరిస్థితుల నేపథ్యం గమనిస్తే తిరుమల నెయ్యి కల్తీపై గుంటూరులో టీడీపీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ కాసేపు ఉద్రిక్తతకు కారణమైంది. గోరంట్లలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద "మహాపాపం "పేరుతో టీడీపీ నేతలు ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీని తొలగించాలని లేకుంటే తామే తొలగిస్తామని వైఎస్సార్సీపీ నేత అంబటి రాంబాబు నిన్న ప్రకటించారు. ఈ క్రమంలో శనివారం ఉదయం గోరంట్ల వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అంబటి ఫ్లెక్సీ వద్దకు వస్తామని ప్రకటించారు. విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఫ్లెక్సీ వద్దకు భారీగా చేరుకున్నారు. గొడవ జరిగే అవకాశం ఉందని భావించిన పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అంబటి రాంబాబును ఫ్లెక్సీ వద్దకు రావొద్దని కోరారు. అయితే ఆలయంలో పూజల తర్వాత రాంబాబు ఆ మార్గంలో వెళ్తుండగా టీడీపీ శ్రేణులు అడ్డుకున్నాయి. రాంబాబు వాహనం దిగేందుకు ప్రయత్నించగా పోలీసులు వారించారు. ఆగ్రహంతో ఊగిపోయిన అంబటి రాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబును తీవ్ర అసభ్య పదజాలంతో దూషించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అంబటి రాంబాబును పోలీసులు అక్కడి నుంచి పంపించి వేశారు. చంద్రబాబుపై అంబటి రాంబాబు వ్యాఖ్యలను రాష్ట్రవ్యాప్తంగా కూటమి నేతలు ఖండించారు. బరితెగించి మాట్లాడిన అంబటి రాంబాబు చంద్రబాబుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబటి రాంబాబుపై గుంటూరు జిల్లా ఎస్పీకి టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. టీడీపీ నేతల ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. అంబటి రాంబాబు ఇంటి వద్ద ఉద్రిక్తత నెలకొంది. అంబటి ఇంటిపై టీడీపీ శ్రేణులు రాళ్లు రువ్వారు. కిటికీ అద్దాలు, పూలకుండీలు ధ్వంసం చేశారు. టీడీపీ మహిళా కార్యకర్తలు కోడిగుడ్లు విసిరి నిరసన తెలుపుతున్నారు. అంబటి వెంటనే క్షమాపణలు చెప్పాలని మహిళా కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. నవభారతనగర్‌లోని అంబటి ఇంటి వద్ద పోలీసులు మోహరించారు. అంబటి ఇంటి వద్ద టీడీపీ శ్రేణులు ఆందోళనకు దిగారు. టీడీపీ మహిళలను వెనక్కి వెళ్లాలని పోలీసులు కోరారు. ఇంచుమించు శనివారం ఉదయం నుంచి సాగుతున్న ఈ నాటకీయ రాజకీయ పరిణామాలకు అంబటి అరెస్ట్‌తో తెరపడినట్లయింది. సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేయలేదు,,టీడీపీ కార్యకర్తలను బూతులు తిట్టకుండా ఉండాల్సింది. తనపైకి దూసుకుని వచ్చారన్న ఆవేశంతో టీడీపీ కార్యకర్తల్ని తాను తిట్టి ఉండాల్సింది కాదని వైసీపీ నేత అంబటి రాంబాబు అన్నారు. ఆమేరకు ఆయన >>2

'లడ్డూ కల్తీ'లో వైసిపికి

# క్లీన్ చిట్ రాలేదు

ఆర్థిక మంత్రి పయ్యావుల

**విజయవాడ.జనవరి 31,ప్రభాతవార్తప్రతినిధి:** టీటీడీ లడ్డూ కల్తీ వ్యవహారంలో వైసీపీకి ఎలాంటి క్లీన్ చిట్ రాలేదని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. వైసీపీ తమకు క్లీన్ చిట్ వచ్చినట్లు చేసుకుంటున్న ప్రచారం పూర్తిగా అసత్యమని, దేవదేవుడి విషయంలో పాపం చేసి సంబరాలు చేసుకోవడానికి ఆ పార్టీ నేతలకు సిగ్గుండాలని విమర్శించారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 201419 మధ్య టీడీపీ ప్రభుత్వం స్వామివారి లడ్డూ పవిత్రతను కాపాడేందుకు అనేక పకడ్బందీ నిబంధనలు పెట్టిందని, కానీ, వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ నిబంధనలను సడలించి కల్తీకి బీజం వేసిందని అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే 2022లో సీఎఫ్‌టీఆర్ఐ(సెంట్రల్ ఫుడ్ టెక్నాలజీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్) నెయ్యి పేరిట సరఫరా అయిన పదార్థాల్లో జంతు అవశేషాలు ఉన్నాయని నిర్ధారించిందని ఆ నివేదికను నాటి వైసీపీ ప్రభుత్వం తొక్కిపెట్టడంతో పాటు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మంత్రి విమర్శించారు. దేవుడి ప్రసాదానికి ముడిసరకు పంపిణీని ఆర్థిక అంశంగా మాత్రమే గత పాలకులు చూశారన్నారు. వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్నప్పన్నకు హవాలా మార్గంలో వచ్చిన డబ్బు ఎవరెవరికి వెళ్లిందో తేలాల్సి ఉందన్నారు. దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక ల్యాబ్ అయిన ఎన్‌డీడీబీ(నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు) జంతు అవశేషాలు ఉన్నాయని నిర్ధారణ చేసిన అంశాన్నే సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడారని ఇదే విషయం సిట్(స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్) అనుబంధ ఛార్జ్ షీట్ 35వ పేజీలో స్పష్టంగా ఉందని మంత్రి వివరించారు. వైసీపీ చెబుతున్నట్లుగా క్లీన్ చిట్ ఎక్కడ వచ్చిందో వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని పయ్యావుల కేశవ్ డిమాండ్ చేశారు.



చేసినతప్పుకు క్షమాపణలు కోరాల్సింది >>2

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేత

## రమేష్ దారుణ హత్య

ట్రాక్టర్‌తో ఢీకొట్టి, రాళ్లతో దాడి చేసిన దుండగులు

**కర్నూలు, జనవరి 31, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా బొందిమడుగుల గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందిమడుగుల రమేష్ శుక్రవారం సాయంత్రం దారుణ హత్యకు గురయ్యారు. గుర్తు తెలియని దుండగులు ట్రాక్టర్‌తో ఢీకొట్టి అనంతరం రాడ్లతో దాడి చేయడంతో ఆయన మృతి చెందినట్లు సమాచారం. ఈ ఘటనలో పదిమందికి పైగా దుండగులు పాల్గొని ఉండవచ్చని రమేష్ అనుచరులు ఆరోపిస్తున్నారు. ఈ హత్యకు నిరసనగా శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కర్నూలు నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద దళిత సంఘాల నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. రమేష్ మృతదేహాన్ని రోడ్డుపై ఉంచి ధర్నా చేయడంతో సుమారు రెండు గంటలపాటు >>2

మల్టీపర్పస్ హెల్త్ అసిసెంట్లు

# 730 మంది పునర్నియామకం

ప్రభుత్వం కీలక నిర్ణయం

**విజయవాడ,జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మొత్తం 730 మంది మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ల(పురుష) పునర్ నియామకానికి అనుమతి ఇచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాల అమలులో భాగంగా వీరిని ఒప్పంద ప్రాతిపదికన విధుల్లోకి తీసుకోవాలని తెలిపింది. మూడు రోజుల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు వైద్యఆరోగ్యశాఖపై సమీక్ష చేసిన సమయంలో అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎంపీహెచ్ఏలను విధుల్లోకి తీసుకోవాలన్నారు. ఈ మేరకు తాజాగా వీరందరిని మళ్లీ విధుల్లోకి తీసుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మూడు నెలల క్రితం మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లకు సంబంధించి సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నియమించిన 1200మంది హెల్త్ అసిస్టెంట్లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను సుప్రీం కోర్టు ఆదేశించింది. హైకోర్టు 2013లో అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కొట్టేయగా.. మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లు హైకోర్టు నిర్ణయాన్ని సుప్రీం కోర్టులో సవాలు చేయగా.. వారందరికి ఊరట లభించింది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2002లో అప్పటి ప్రభుత్వం మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ల నియామకాలకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే కొంతమంది అభ్యర్థులు హైకోర్టు, సుప్రీం కోర్టులను ఆశ్రయించారు. అప్పటి ప్రభుత్వం టెన్త్ క్లాస్, డిప్లొమో ఉన్నవారు అర్హులని ఇచ్చిన నోటిఫికేషన్‌ను సుప్రీంకోర్టు సమర్థించింది. ఈ క్రమంలో అప్పటి ప్రభుత్వం ఇంటర్ అర్హతతో అపాయింట్ అయిన 1200మందిని కోర్టు ఉత్తర్వులతో టెర్మినేట్ చేశారు. ఆ తర్వాత 2013లో వీరందరిని కారుణ్య నియామకాల నిబంధనల కింద విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో 2013లో ఈ జీవోను హైకోర్టులో కొందరు సవాల్ చేయగా హైకోర్టు ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబట్టి జీవోను రద్దు చేసింది. ఆ తర్వాత అర్హులైన వారు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తమకు >>2

# 'కల్తీ' నెయ్యిలో బోలేబాబా డెయిరీ కీలకం

సిబిఐ సిట్ కీలక నివేదికల దుమారం! రసాయనాలు కలిపిన నెయ్యినే సరఫరా



**తిరుపతి,జనవరి 31ప్రభాతవార్తప్రతినిధి:** 2019-24 మధ్యకాలంలో రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వ హయాంలో అప్పటి టిటిడి బోర్డు పెద్దలు, అధికారులు నెయ్యి సరఫరా టెండర్ల నిబంధనలు మార్చి తీసుకున్న నిర్ణయం ఇప్పుడు సిబిఐ సిట్ ఇచ్చిన కీలక నివేదికలు పెద్ద దుమారం రేపుతూన్నాయి. నివేదికలు మార్చి స్వచ్ఛమైన ఆవునెయ్యి సరఫరా చేయాల్సిన సంస్థలు పలు రకాల రసాయనాలు కలిపి నెయ్యి కల్తీచేసి లడ్డూల తయారీకి టిటిడికి పంపారనేది సిట్ అధికారులు క్లైమాక్స్‌లో ఏసిబి కోర్టుకు సమర్పించిన నివేదికలో పేర్కొంది. ఈ నేపథ్యంలో రెండురోజులుగా సిట్ నివేదికలు ప్రభుత్వానికి అందడంతో కల్తీనెయ్యి బాగోతంలో కర్త, కర్మ, క్రియ ఎవరనేది ఆధారాలతో తేల్చేసినా సూత్రధారులు ఎవరనేది వెల్లడించకపోవడం వెనుక పెద్ద ట్విస్ట్ ఉందని ప్రస్తుత టిటిడి బోర్డు పెద్దలు ఛైర్మన్ బిఆర్‌నాయుడు, సభ్యులు తిరుపతిలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించడం పెద్ద హాట్‌టాఫిక్‌గా మారింది. ఇదే సమయంలో గత టిటిడి ఛైర్మన్, వైసిపి ఉమ్మడి చిత్తూరుజిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి ఆయన ఇంట్లో నిందారోపణ ప్రాయశ్చిత్త పరిహార హోమం చేపట్టడంతో మరింత వేడెక్కించింది. తప్పులుచేసి అబద్దాలతో హోమాలు చేయడం దేనికి నిదర్శనమని తాజా బోర్డు సభ్యులు విరుచుకుపడ్డారు. ఇప్పటికే నెయ్యికల్తీ జరిగిందనేది సిబిఐ సిట్ సమగ్రంగా ఆధారాలతో కోర్టుకు సమర్పించిన రిపోర్టులో పేర్కొనడం సంచలనం కలిగిస్తోంది. ఈ కల్తీనెయ్యికి ఉత్తరాఖండ్ బోలేబాబాడెయిరీ యాజమాన్యం కీలకమని కూడా సిబిఐ సిట్ అధికారులు నిర్ధారించారు. 2022 లోనే నెయ్యి సరఫరా టెండర్లలో పాల్గొన్న ఈ డెయిరీని టిటిడి బ్లాక్‌లిస్ట్‌లో పెట్టారని, అయితే ఆ తరువాత మాల్‌గంగ డెయిరీని బోలేబాబా తెరపైకి తీసుకు వచ్చిందని, ఈ డెయిరీకి కమీషన్లు ఇచ్చి సుగంధ ఆయిల్స్, పామోలిన్‌తోబాటు మరికొన్ని రసాయ నాలు కలిపి తయారుచేసిన కల్తీనెయ్యిని పరోక్షం గా బోలేబాబా డెయిరీనే టిటిడికి పంపిందని సిట్ తేల్చేసింది. కల్తీ నెయ్యి విషయంలో 2020-24వరకు జరిగిన విషయాలపై మాజీ ఇఒ సమగ్రంగా ఆధారాలతో సిట్‌కు వాంగ్మూలం ఇవ్వడం కూడా జరిగింది. గత ఐదేళ్ళలో 250 కోట్ల రూపాయలకుపైగా విలువైన 68.17లక్షల కిలోల కల్తీనెయ్యి సరఫరా చేసినట్లు సిబిఐ సిట్ బృందం నివేదికల్లో పేర్కొంది. అదే సమయంలో గత ఏడాది >>2

01-02Pg3exHMNWJQEK 3 G O_01-02Pg3exHMNWJQEK.qxd 31/Jan/26 9:34 PM Page 1



# దీర్ఘకాలిక సమస్యగా ఉన్న 22(ఎ) భూములపై పరిష్కారానికి త్వరలో విధాన ప్రకటన

### - రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్



**విజయవాడ.జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** దీర్ఘకాలిక సమస్యగా ఉన్న 22(ఎ) భూములపై పూర్తిస్థాయి పరిష్కారానికి త్వరలో విధాన ప్రకటన చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. ఇందుకోసం ఒక విధానాన్ని రూపొందించాలని ఉన్నతాధికారులకు సూచించారు. మంగళగిరి సిసిఎల్ఎ కార్యాలయంలో రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సాయిప్రసాద్, సిసిఎల్ఎ జయలక్ష్మి తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారులు విధానాన్ని రూపొందిస్తే ఆ తర్వాత ప్రభుత్వ స్థాయిలో చర్చించి త్వరలోనే ప్రకటిస్తామని చెప్పారు. ఇప్పటికే ఈ సమస్యపై మంత్రి వర్గ ఉప సంఘంలో చర్చలు జరిగాయన్నారు. జిల్లాల్లో జరుగుతున్న రెవెన్యూ క్లినిక్స్ వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని, వీటిని మరింత సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. అదే విధంగా ఏ నెలలో ఉత్పన్నమైన రెవెన్యూ సమస్యలను ఆ నెలలోనే పరిష్కరించేలా రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరాన్ని అనగాని గుర్తు చేశారు. భూముల రీ సర్వే2.0లో గతంలో జరిగిన తప్పులు ఎట్టి పరిస్థితుల్లోనూ మళ్లీ జరగకూడదన్నారు. రీ సర్వే కాలపరిమితిని 140 రోజులకు పెంచుతూ కొత్తఎస్ఓపిని విడుదల చేశామని, దాని ప్రకారం రైతులకు నమ్మకం కలిగేలా రీ సర్వే నిర్వహించాలన్నారు. రీ సర్వేలో రైతులను తప్పనిసరిగా భాగస్వామ్యం చేయాలన్నారు. ఒక వేళ సంబంధిత రైతులు అందుబాటులో లేకుంటే సర్వేను వాయిదా వేసి వారు వచ్చిన తర్వాతే నిర్వహించాలని మంత్రి సూచించారు. ఫిబ్రవరి 2నుంచి 9వరకు పట్టా దారు పాస్‌పుస్తకాలు పంపిణీని పకడ్బందీగా నిర్వహిం చాలన్నారు. కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇచ్చే ముందు భూమి రికార్డుల వివరాలను రైతులకు, భూ యజమానులకు చూపించి వారి అనుమతి తోనూ పాస్ పుస్తకం ముద్రణకు వెళ్ళాలన్నారు. ఒక్కసారి పుస్తకం ముద్రించిన తర్వాత అందులో ఒక్క తప్పు కూడా ఉండడానికి వీల్లేదన్నారు. రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణ తీసుకురావాల్సిన అవసరాన్ని మంత్రి సత్యప్రసాద్ పేర్కొన్నారు.

# నేడు త్రిశూల స్నానానికి విస్తృత ఏర్పాట్లు

**శ్రీకాళహస్తి,జనవరి 31 ప్రభాతవార్త** :శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే నెల నెల ఉత్సవాల్లో మహాశివరాత్రికి ముందు వచ్చే పెద్ద ఉత్సవం త్రిశూల స్నానం. ఆదివారం జరిగే త్రిశూల స్నానానికి ఆలయాధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి ఆదేశాలతో ఇంజనీరింగ్ శాఖకు చెందిన శ్రీనివాసులు రెడ్డి వారి సహచరులు యుద్ధ ప్రాతిపదికపై ఏర్పాట్లు చేపట్టారు. చక్కటి పందిళ్ళు ఏర్పాటు చేసారు. ఆకట్టుకునే రీతిలో పూలసొబగులను తీర్చిదిద్దుతున్నారు.

**చక్కటి ఏర్పాట్లు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ ఉత్సవానికి వేలాది మంది మహిళా భక్తులు వస్తారు. కాబట్టి ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని ఇఓ డి.బాపిరెడ్డి,స్థానిక శాసన సభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి సూచనలతో ఇంజనీరింగ్ సిబ్బందికి సూచించారు. శివరాత్రి ఉత్సవాలకు ముందు నిర్వహించే ఉత్సవం ఏటి ఉత్సవం, సద్యోముక్తి వ్రతం.ఈ ఉత్సవం ఆదివారం కాబట్టి భారీ ఎత్తున భక్తులు హాజరు తారనే అంచనాలతో ఏర్పాట్లు చేపట్టారు. ఈ ఉత్సవంతో పట్టణ వాసులకు శివరాత్రి సంకేతాలు వెళతాయి. ఈ ఏడాది శాసనసభ్యుని సూచనలతో ధర్మకర్తల మండలి, అధికారుల పర్యవేక్షణలో జరుగుతున్న మహాశివరాత్రి కాబట్టి అధికారులు ముందు జాగ్రత్తగా చక చకా పనులు నిర్వహిస్తున్నారు. అంతా సజావుగా చక చకా పనులు సాగిపోతున్నాయి. ధర్మకర్తల మండలి అధికారుల సంయుక్త బాధ్యత కాబట్టి ఎవరి కోసం ఎదురుచూడక కార్యక్రమాలు సాగుతున్నాయి. సద్యోముక్తి వ్రతానికి అ సారి విస్తృత ఏర్పాట్లు చేపట్టారు.కట్టుదిట్టమైన ఏర్పాట్లు 15 రోజులుగా చేస్తున్నారు. ప్రత్యేక చలమను ఏర్పాటు చేశారు.

**సద్యోముక్తి ఉత్సవం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో మహాశివరాత్రికి ముందు వచ్చే పెద్ద ఉత్సవం 'త్రిశూల స్నానం' ఈ ఉత్సవంతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టినట్లే. సాధారణంగా ఈ ఉత్సవాన్ని సువర్ణ ముఖి నదిలో నిర్వహించటం ఆనవాయితి.ఈ ఉత్సవాల్ని ఆ రోజు నదిలో సద్యోముక్తి ప్రాధాన్యతను వివరిస్తారు.త్రిశూలాన్ని పవిత్ర సువర్ణముఖి నది జలాల్లో స్నానమాచరింప జేస్తారు. ఉత్సవర్లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహిస్తారు. ఇందుకు ఏర్పాట్లు చేయుటకు ఇఓ ఇంజనీరింగ్ విభాగం అధికారులకు ఆదేశించారు. ఉత్సవం అనంతరం గ్రామంలో పంచమూర్తుల్ని ఊరేగిస్తారు.



స్వర్ణముఖి నదిలో చలము ఏర్పాటు చేస్తున్న దృశ్యం

# ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేస్తూ 7.8 శాతం వృద్ధి రేటు నమోదు చేయడం ప్రశంసనీయం

### - ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు సంస్థ చైర్మన్ లంక దినకరన్

**విజయవాడ,జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలలో ఒకటైన భారత్ ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేస్తూ 7.8 వృద్ధి రేటు నమోదు చేయడాన్ని అందరూ గుర్తించాల్సిన అవసరం ఉందని ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు ( వికసిత్ భారత్ స్వర్ణ ఆంధ్రప్రదేశ్ ) సంస్థ రాష్ట్ర చైర్మన్ లంక దినకరన్ వ్యాఖ్యానించారు.పార్లమెంటు సమావేశంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెడుతున్న సందర్భంగా దినకరన్ ఒక ప్రకటన విడుదల చేసారు.అనేక అంశాలపై కీలక వ్యాఖ్యలు చేస్తూ ప్రధాని నరేంద్రమోది నేతృత్వంలో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ 2026- 27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ను ప్రవేశపెడుతున్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా 9వ బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతున్నారు. నారిశక్తి, స్వదేశీ, ఆత్మనిర్భర భారత్, సమ్మిళిత వృద్ధి ద్వారా వికసిత్ భారత్ "కు బాటలు వేసే విధంగా ఈ బడ్జెట్ ఉండబోతోంది" . దేశ ఆర్థిక వృద్ధి రేటు 7.8 ఉండబోతుందని ఆర్థిక నిపుణులు, అంతర్జాతీయ సంస్థలు తెలియజేయడం ఆనందకరం. వృద్ధి రేటు పై వాస్తవ దూరమైన వ్యాఖ్యలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ అంతర్జాతీయ సంస్థల అంచనాలను దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది. డాలర్ తో పోల్చినపుడు రూపాయి విలువ పడిపోతోందని దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి, ప్రపంచంలోని ఇతర కరెన్సీల విలువలను డాలర్ తో పోల్చి గమనిస్తే వాస్తవాలు అర్థమవుతాయి. గృహ పొదుపు అప్పు నిష్పత్తి గణనీయంగా తగ్గిందని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తున్నది. గతంలో పొదుపు నగదు బ్యాంకుల్లో డిపాజిట్ల రూపంలో ఉండేవి, వాటి నుండి వచ్చే ఆదాయం తక్కువగా ఉండేది. మోది సర్కార్ నేతృత్వంలో సంస్కరణలు, ఆర్థిక ప్రగతి నేపథ్యంలో బంగారం, రియల్ ఎస్టేట్, షేర్లు, మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడుల ద్వారా ప్రజల ఆదాయం గతంలో కంటే అధికంగా ఉంది. అప్పు జిడిపి నిష్పత్తి 80 గా చాలా ఎక్కువ ఉందని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారం పైన చర్చించాల్సిన అవసరం ఉంది. కోవిడ్ సమయంలో ప్రభుత్వ ఆదాయం గణనీయంగా తగ్గినా ప్రజలకు ఉచిత వ్యాక్సినేషన్ ఇచ్చి ప్రజల అవసరాలకు మరియు వివిధ మౌలిక సదుపాయాలు కోసం నిధులు ఖర్ చేసినందున చు అప్పు జీడిపి నిష్పత్తి 88.5 ఉండగా, నేడు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నియంత్రణ చర్యలు వల్ల 80 కి తగ్గింది. రాబోయే 5 సంవత్సరాలలో అప్పు జీడిపి నిష్పత్తిని 60 కి తగ్గించేందుకు కేంద్రం సంస్కారణాత్మక చర్యలు చేపడుతోంది. 2014లో విదేశీ అప్పు జీడిపి నిష్పత్తి 23.7 ఉండగా, 202425 సంవత్సరంలో 18.7 నియంత్రించడం జరిగినది. దేశంలో ప్రస్తుతం 700 బిలియన్ డాలర్ విదేశీ మారక ద్రవ్యం ఉండడంవల్ల "బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్స్ కూడా చక్కగా జరుగుతోంది. డీడాలరైజేషన్ చేసి బంగారు నిల్వలు పెంచే చర్యలు కేంద్రం చేపడుతోంది. 2014 ముందు ప్రభుత్వం చేసిన అప్పులు కేవలం ఆహార వినియోగం మరియు ప్రభుత్వ నిర్వహణకు చేయగా, 2014 నుండి 2025 వరకు చేసిన అప్పులు ఆస్తుల కల్పన, సంక్షేమం కోసం చేయడం జరిగినది. 56 కోట్ల జనధన్ ఖాతాల నుండి రూ. 45 లక్షల కోట్లు వివిధ పథకాల ద్వారా నగదు బదిలీ జరిగి ప్రజలకు అభివృద్ధి ఫలాలను అందించాయి.



# తెలుగు భాష రాయడం, చదవడం తప్పనిసరిగా నేర్పడమే అందరి బాధ్యత

### - హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్

**విజయవాడ, జనవరి31, ప్రభాత వార్తప్రతి నిధి:** తెలుగు భాష రాయటం. చదవటం తప్పనిసరిగా నేర్పటమే అందరి బాధ్యత అని గుర్తించాలని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ అన్నారు.అదే వేటూరికి అర్పించే నివాళి అవుతుందన్నారుజ మోపిదేవి మండలం పెదకళ్లేపల్లిలో సుప్రసిద్ధ సినీ పాటల రచయిత స్వర్గీయ వేటూరి సుందర రామమూర్తి 90వ జయంతి వేడుకలు అమెరికా వేటూరి సాహిత్య అభిమాన సమితి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. వేటూరి సినీయేతర సాహిత్య సంపుటాలను వారి స్వగ్రామంలో ఆవిష్కరించే అవకాశం కలగటం తన అదృష్టం అన్నారు. ఆరుద్ర అన్నట్లు తరానికొక్క గొప్ప కవి వేటూరి అని తెలిపారు. వేటూరి పాటల్లోని భావం, అర్థం నేటి పాటల్లో లేదన్నారు. నేటి పాటల్లో మ్యూజిక్, సౌండ్ మినహా పాట అర్థం కాదన్నారు. క్లాస్, మాస్ పాటలతో అన్ని వర్గాల వారిని వేటూరి అలరించారని తెలిపారు. నేటితరం పేరెంట్స్ ఇంగ్లీష్ భాష పై మక్కువతో పిల్లలను తెలుగు భాషకు దూరం చేయటం భావ్యం కాదన్నారు. అవసరం కోసం ఆంగ్లం నేర్చుకున్నా.. మాతృ భాష తప్పనిసరిగా నేర్పాలని పిలుపునిచ్చారు. తెలుగు భాషకు ప్రాచీన హోదా వేటూరి కృషితోనే సాధ్యమైందని తెలిపారు. మాతృ భాషను తిరస్కరిస్తే.. మాతృదేవీ తృణీకారం అవుతుందని వేటూరి విశ్వసించే వారని తెలిపారు. తెలుగు భాషకు ప్రాచీన హోదా కోసం జాతీయ పురస్కారం తిప్పి పంపిన వేటూరి సుందర రామమూర్తి పోరాటంతోనే కేంద్ర ప్రభుత్వం తెలుగు భాషకు ప్రాచీన హోదా ఇచ్చిందని తెలిపారు. పీల్చే గాలి తెలుగు, తాగే నీరు తెలుగు, పలికే మాట తెలుగు, బ్రతికే బ్రతుకు తెలుగు అని గుర్తించి ప్రతి ఒక్కరూ గుర్తు ఉంచుకొని తెలుగు భాష పరిరక్షణకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. నేటి తరం పిల్లలు తెలుగులో మాట్లాడాలి, తెలుగు నేర్చుకోవాలి అని సూచించారు. మమ్మీ, డాడి అంటే గొప్ప కాదని, అమ్మ నాన్న అంటేనే గౌరవం ఉంటుందన్నారు. 1999లో పెద్ద కళ్ళేపల్లిలో సంగీత సాహిత్య వసంతోత్సవాల నిర్వహణ బాధ్యత తన భుజస్కంధాల పై వేసిన నాటి నుంచి వేటూరితో మొదలైన ప్రయాణం.. వారితో సాన్నిహిత్యం, బాంధవ్యం వారు అందించిన బాంధవ్యం తనకు ఆశీస్సులు అన్నారు.

## 323 అసిస్టెంట్ కోచ్ (రెగ్యులర్) పోస్టుల భర్తీకి ఉత్తర్వులు

### - శాప్ చైర్మన్ రవి నాయుడు

**విజయవాడ.జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:**యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా దేశవ్యాప్తంగా 26 క్రీడా విభాగాలలో మొత్తం 323 అసిస్టెంట్ కోచ్ (రెగ్యులర్) పోస్టుల భర్తీకి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసినట్లు శాప్ చైర్మన్ రవి నాయుడు తెలిపారు. ఈ నియామకాలకు రాష్ట్రంలో అర్హత కలిగిన క్రీడాకారులు కోచ్‌లు 2026 ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని రవి నాయుడు విజ్ఞప్తి చేశారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను స్పోర్ట్స్ అథార్టీ వెబ్‌సైట్‌లో మాత్రమే సమర్పించాల్సి ఉంటుందని, అర్హతలు, ఎంపిక విధానం తదితర పూర్తి వివరాలు వెబ్‌సైట్‌లో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రాష్ట్రంలోని అర్హత కలిగిన క్రీడాకారులు, కోచ్‌లు సద్వినియోగం చేసుకోవాలని రవి నాయుడు తెలిపారు.

## గుడివాడ బస్‌స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని శవం

**విజయవాడ.జనవరి 31,ప్రభాతవార్తప్రతినిధి:** గుడివాడ స్టేషన్ సెంటర్ వద్ద శనివారం ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం కావడం స్థానికంగా కలవరం సృష్టించింది.. టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బస్టాండ్ స్టేషన్ సమీపంలో ఉన్న డ్రైనేజీ కాలువలో సుమారు 40ఏళ్ల వయస్సు గల వ్యక్తి శవమై కనిపించాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి, పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడు ఎవ్వరైంది ఇంకా గుర్తించలేదు.

# కొండ ప్రాంత వాసులకు మేలు చేయండి

**ఎమ్మెల్యే సుజనా చౌదరి**

**విజయవాడ.జనవరి 31,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో పశ్చిమ నియోజక వర్గంలో కొండ ప్రాంత నిర్వాసితులకు ప్రత్యామ్నాయ నివాసాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సుజనా చౌదరి జిల్లా కలెక్టర్ ను కోరారు. గత రెండు సంవత్సరాలుగా పశ్చిమ నియోజకవర్గంలోని మల్లిఖార్జునపేట, కొత్తపేట, లంబాడీ పేట, విద్యాధరపురం తదితర ప్రాంతాల్లో కొండల పై నివసించే వారి ఇళ్లు శిథిలావస్థకు చేరాయి. వర్షాకాలంలో 38, 44, 46, 52 డివిజన్ లకు సంబంధించిన కొండ ప్రాంత నివాసితుల ఇళ్లు వర్షాలకు కూలిపోవడం, కొండ చరియలు పడటం వల్ల కొంత మంది నిర్వాసితులయ్యారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తే కొండపై ఇళ్లు ఖాళీ చేసి వచ్చేస్తామని ఎమ్మెల్యే కు తెలిపారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఈ మేరకు కలెక్టర్ తో మాట్లాడి వారికి ప్రత్యామ్నాయ నివాసాలు ఏర్పాటు చేయాలని కోరారు. పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయం కార్యదర్శి పత్తిపాటి శ్రీధర్ ఆయా డివిజన్ల చెందిన 36 మంది నిర్వాసితులను కలెక్టర్ వద్దకు తీసుకు వెళ్లారు. నిర్వాసితుల సమస్యను శ్రీధర్ కలెక్టర్ ముందుంచారు.

వారి సమస్యలను వివరించారు. రెండు వారాల్లోగా వారందరికీ ప్రభుత్వ పథకం ద్వారా ఇళ్లు కేటాయించే ఏర్పాట్లను చేస్తానని కలెక్టర్ వారికి హామీ ఇచ్చారు.

సుజనా చౌదరికి నిర్వాసితులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బేసి కంటేశ్వరుడు, సుజనా మిత్రులు దొడ్ల రాజా, సప్పా శ్రీనివాస్, నిర్వాసితులు పాల్గొన్నారు.

# మహిళా నాయకులను తీర్చిదిద్దడమే లక్ష్యం

## ఐసర్‌లో జాతీయ స్థాయి సింపోజియం

**శ్రీకాళహస్తి,జనవరి 31 ప్రభాతవార్త** సమాజంలో మహిళా నాయకులను తీర్చిదిద్దటమే లక్ష్యంగా శ్రీకాళహస్తికి సమీపంలోని ఐసర్‌లో జాతీయ స్థాయి సింపోజియంను నిర్వహించారు. శనివారం రెండు రోజుల శిభిరం ముగింపు సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తిరుపతిఐఐటి, ఢిల్లి ఐఐటి తిరుపతి మహిళా యూనివర్శిటి సహకారంతో ఐసర్‌లో స్టెమ్ నిర్వహించారు.మహిళా నాయకులను తీర్చిదిద్దటానికే రెండు రోజుల జాతీయ సింపోజియంను నిర్వహించారు.ఈ సింపోజియంలో స్టెమ్ లో నాయకత్వ మార్గలను నావిగేట్ చేయటానికి ప్రారంభ కేరీర్ మహిళా శాస్త్రవేత్తలు,పరిశోధకులు,నిపుణులను శక్తి వంతుల్ని చేయటానికి లక్ష్యంగానే సింపోజియం నిర్వహిస్తున్నట్లు వివరించారు.ఈ సింపోజియంలో తిరుపతి పరిసరాల్లోని చుట్టుపక్కల ఉన్న వివిద సంస్థల నుంచి సుమారు 50 మందిఅధ్యాపకులు,పరిశోధకులు హాజరయ్యారు.ఈ సింపోజియంను ఐసర్‌కు చెందిన డాక్టర్ వసుధారాణి దేవనాథణ్ తిరుపతి ఐఐటికి చెందిన డాక్టర్ పూజా వ్యవహారే న్యూఢిల్లికి చెందిన డాక్టర్ శిల్పి శర్మ, తిరుపతి మహిళా యూనివర్శిటికి చెందిన ప్రొఫేసర్ ఎం.విద్యావతిల పర్యవేక్షణలో సింపోజియం నిర్వహించారు.ఈ సందర్భంగా శనివారం జరిగిన సెషన్స్‌లో వ్యవస్థాపకత,ఆవిష్కరణ శిక్షణకు అంకితం చేయబడిందన్నారు.ఆలోచనలను ప్రభాతవంతమైన వెంచర్‌లుగా అనువదించటనికి నైపుణ్యాలతో సన్నధం చేస్తుందని వివరించారు.ఈ సెషన్స్‌కు డాక్టర్ శ్రేయమాలిక్,డాక్టర్ అంబరిష్ సక్సేనా,డాక్టర్ సుధీర్‌వరదరాజన్ నాయకత్వం వహించారు. వ్యవస్థలలో వ్యవస్థాపక మనస్తత్వం, అవకాశాల గుర్తింపు మరియు నాయకత్వాన్ని పెంపొందించటంప దృష్టి సారించాలని పిలుపు నిచ్చారు.



సింపోజియంలో పాల్గొన్న మహిళా నాయకులు

## ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర విజయవంతం చేయండి

### - పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**విజయవాడ. జనవరి 31,ప్రభాత వార్త ప్రతి నిధి:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలనే డిమాండ్‌తో ఫిబ్రవరి రెండున చేపట్టే ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల కోరారు. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో పార్టీ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, అనుబంధ సంఘాల నాయకులతో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. ఎఐసిసి ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా బండ్లపల్లి నుంచి ఈ యాత్రను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ యాత్రతో ఉపాధి హామీ పథకంపై కేంద్ర ప్రభుత్వ కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. నరేంద్రమోడీ నియంతృత్వ విధానాలు,పేదలను కొట్టి పెద్దలకు పంచే కుటిల నీతిని వివరించాలన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగిస్తామన్నారు.ఏపీలోను పాలనలో అనేక దుర్మార్గాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి జెడి శీలం, మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలీ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ నగర పోలీస్ కమిషనరేట్‌లో పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారులకు ఘనంగా వీడ్కోలు

**విజయవాడ.జనవరి 31.ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్.టి.ఆర్ జిల్లా ,విజయవాడ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలం పాటు క్రమశిక్షణతో, అంకితభావంతో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన ఆరుగురు పోలీస్ అధికారులకు శనివారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఆత్మీయంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు అడ్మిన్ డీసీపీ కె.జి.వి. సరిత ఇతర ఉన్నతాధికారులతో కలిసి పదవీ విరమణ చేసిన అధికారులను పోలీస్ మర్యాదలతో శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా డీసీపీ సరిత మాట్లాడుతూ.. సుదీర్ఘకాలం చట్టాలకు అనుగుణంగా ప్రజాసేవకు తమ సమయం, శక్తిని అంకితం చేసి విశిష్ట సేవలందించినందుకు అభినందించారు. పోలీస్ శాఖలో అందరూ ఒకే కుటుంబ సభ్యులమని, విధి నిర్వహణలో చూపిన చిత్తశుద్ధి, అంకితభావం అభినందనీయమని పేర్కొన్నారు. ఉద్యోగ బాధ్యతలతో ఇప్పటివరకు 24 గంటలూ బిజీగా గడిపిన వారికి పదవీ విరమణ అనంతరం ఒక్కసారిగా ఖాళీ సమయం రావడం కష్టంగా అనిపిస్తుందని, అందువల్ల ఆధ్యాత్మికత వైపు మళ్లడమో లేదా ఏదైనా మంచి వ్యాపకం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యం కాబట్టి అందరూ ఆనందంగా జీవితాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ చేసిన అధికారుల కుటుంబ సభ్యులను కూడా ఆమె ఆత్మీయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ శాఖ తరఫున వారి సేవలకు కృతజ్ఞతలు తెలియజేశారు. పదవీ విరమణ పొందిన వారు: భవానీపురం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ పి.ఎస్. ప్రకాష్ రావు, నాల్గవ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎన్. నాగ సుబ్బారావు, కొత్తపేట పోలీస్ స్టేషన్ అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ జి. శ్రీనివాస బాబ్జి, మహిళా హోం గార్డులు ఎం.వి.ఎన్. కుమారి, వి. చిన్ని, కె. శేషు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ సునీత, ఏఆర్ఎ అదనపు డీసీపీ కె. కోటేశ్వరరావు, ఏఆర్ఎ ఏసీపీ ప్రేమ్ కుమార్, ఆర్ఐలు శ్రీనివాసరావు, సురేష్ రెడ్డి, ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్య క్షుడు ఎం. సోమయ్య, అసోసియేషన్ సభ్యులు, సీపీఓ సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సిఎం జగన్‌ను కలిసిన వైఎస్సార్సీ ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

**విజయవాడ.జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌ను నివాసంలో వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కలిసారు.మద్యం అక్రమ కేసులో సుదీర్ఘ కాలం పాటు జైల్లో ఉన్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, బెయిల్ పై విడుదలైన తరువాత జగన్ కార్యాలయానికి వెళ్ళి ఆయనను కలిసారు.తనపై టీడీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు, తన కుమారులను, కుటుంబ సభ్యులను కేసులతో వేధిస్తున్న తీరును వైయస్ జగన్‌కు వివరించిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తప్పుడు కేసులపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, చట్టపరంగా ఎదుర్కొందామని భరోసానిచ్చిన వైయస్ జగన్. ప్రజల పక్షాన, ప్రజల తరుపున చేసున్న పోరాటంలో ఎదురయ్యే ఆటంకాలు, వేధింపులు ధీటుగా ఎదుర్కొని ప్రజలకు అండగా నిలుద్దామని, పార్టీ నాయకులు, క్యాడర్ ఆందోళన చెందాల్సిన అవసరం వైయస్ జగన్ లేదన్నారు. వైయస్ జగన్‌ను కలిసిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుమారులు మోహిత్‌రెడ్డి, హర్షిత్ రెడ్డిలు కలుసుకున్నారు.



వైఎస్ జగన్‌తో చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఆయన కుమారులు

## అనుమతులు తీసుకోని భవన నిర్మాణాల క్రమబద్ధీకరణకు బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం

**విజయవాడ జనవరి 31 ప్రభాతవార్త ప్రతినిధి:** అనుమతులు తీసుకోని భవన నిర్మాణాల క్రమబద్ధీకరణ కోసం బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం లో ప్రజలే నేరుగా సంబంధిత పోర్టల్‌లో దరఖాస్తులు అప్‌లోడ్ చేయొచ్చని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్‌కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించి సాంకేతిక సమస్యలు తలెత్తినా, సందేహాలున్నా సమీప స్వర్ణ వార్డు కార్యాలయాల్లో ప్లానింగ్ సెక్రటరీలను సంప్రదించొచ్చని సూచించారు. బీపీఎస్ పోర్టల్‌లో దరఖాస్తులు అప్‌లోడ్ చేసేందుకు లైసెన్స్ కలిగిన టెక్నికల్ పర్సన్లు కొందరు ప్రజల నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నా రన్నా ఫిర్యాదుల నేపథ్యంలో ప్రకటన చేశారు.

# తిరుపతి లడ్డూ కల్తీ ఆరోపణలపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టత ఇవ్వాలి :వైస్సార్సీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల

**విజయవాడ.జనవరి 31,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి లడ్డూలో జంతు కొవ్వు కలిపారంటూ చేసిన ఆరోపణలపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టత ఇవ్వాలని వైసీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. తమ పార్టీ హయాంలో లడ్డూలో జంతు కొవ్వు వాడారని చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, లేదా ల్యాబ్ నివేదికల నేపథ్యంలో ఒక నిర్దిష్ట ప్రకటన చేయాలని ఆయన కోరారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తిరుపతి లడ్డూలో ఎలాంటి జంతు కొవ్వు లేదని ల్యాబ్ నివేదికలు స్పష్టంగా తేల్చి చెప్పాయని సజ్జల అన్నారు. ఈ అంశంపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని, దీనిని తీవ్రంగా పరిగణించాలని అన్నారు. ముఖ్యమంత్రి వంటి ఉన్నత పదవిలో ఉన్న వ్యక్తి, ఇంత బాధ్యతా రహితమైన ప్రకటన చేసినందుకు ఆయనను నిలదీయాలని పేర్కొన్నారు. రెండు జాతీయ ప్రయోగశాలల నుంచి వచ్చిన నివేదికల ఆధారంగా సిట్ ఇచ్చిన రిపోర్ట్‌లో లడ్డూలో జంతు కొవ్వు లేదని తేలిందని, అయినా ఈ అంశాన్ని రాజకీయం చేయడానికి చంద్రబాబు ప్రయత్నించారని విమర్శించారు. ఈ వ్యవహారం లో అప్పటి టీటీడీ చైర్మన్ లేదా బోర్డు సభ్యుల ప్రమేయం ఉన్నట్లు సిట్ నివేదికలో ఎక్కడా పేర్కొనలేదని సజ్జల గుర్తుచేశారు. ఇది తమకు క్లీన్‌చిట్ లాంటిదని, ఈ ఆరోపణలు న్యాయ పరమైన పరిశీలనకు లోబడి ఉంటాయని తెలిపారు. వాస్తవాలు అంగీకరించకుండా, చంద్రబాబు, ఆయన ప్రచార యంత్రాంగం కప్పిపుచ్చుకుంటుందన్నారు.

## ఎపిఎస్ఆర్‌టిసి ఇన్‌ఛార్జిగా తిరుమల కృష్ణబాబు



**విజయ వాడ, జనవరి 31, ప్రభా త వార్త ప్రతి నిధి:** ఎపిఎస్ ఆర్‌టిసి ఇన్‌ఛార్జి ఎం.డీ మొవ్వా తిరుమల కృష్ణ బాబును నియమించారు. ఈ మేరకు జిఓఆర్‌టి నెంబరు 188ని ప్రభుత్వం విడుదల చేసింది. ఇప్పటి వరకు ఎమ్‌డిగా పనిచేసిన ద్వారకా తిరుమలరావు ఈ నెల 31తో పదవీకాలం ముగుస్తుంది. ఈ నేపథ్యంలో కృష్ణబాబును ఈ పదవిలో నియమించారు.

కృష్ణబాబు ప్రస్తుతం రోడ్డురవాణా శాఖలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు.గతంలో వైద్య ఆరోగ్యశాఖలోను, ఆర్టీసీలోను కీలక బాధ్యతలు నిర్వహించారు.

## ఏలూరు జిల్లా పోలవరంలో పెద్దపులి కలకలం

# పశువులపై దాడి - రెండు లేగ దూడలు మృతి

**చింతూరు(ఏలూరు) జనవరి 31 ప్రభాతవార్త** ఏలూరు జిల్లా పోలవరం, సీతానగరం,దేవిపట్నం మండలాల్లో పెద్దపులి కదలికలు గత కొన్ని రోజులుగా కలకలం సృష్టిస్తుంది.తాజాగా శనివారం పోలవరం మండలం ఇటుకలకోట గ్రామములో మడకం కనకమ్మకు చెందిన రెండు లేగ దూడలపై పులి దాడి చేసి హతమార్చింది. దాంతో విషయం అటవిశాఖ అధికారుల దృష్టికి వెళ్ళటంతో ఘటన స్థలాన్ని పోలవరం రేంజ్ అధికారి షేక్ వలీ,ఎపి ట్రైకార్ చైర్మెన్ బొరగం శ్రీనివాస్,జనసేన నాయకులు గునపర్తి చిన్న తదితరులు సందర్శించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పులికి ఎటువంటి హాని తలపెట్టవద్దని,అటవిశాఖ సిబ్బంది పులి కదిలికలను పర్యవేక్షిస్తున్నారని,పులికి సంబంధించిన ఎటువంటి సమాచారం అయిన తమ కార్యాలయానికి తెలియజేయాలని అటవిశాఖ అధికారులు కోరారు.అంతేగాక సీతానగరం మండలం కొండేపూడి ప్రాంతంలో పులి పాదముద్రలను అటవిశాఖ అధికారులు గుర్తించారు.దాంతో దేవిపట్నం,పోలవరం, సీతానగరం పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,పొలం పనులకు వెళ్ళేవాళ్ళు ఒంరిగా వెళ్ళ వద్దని,ప్రజలు రాత్రి సమయాల్లో చీకటి ప్రాంతాల్లో సంచరించ వద్దని అధికారులు గ్రామాల్లో ప్రచారం చేస్తున్నారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంలో పులి కదలికలు ఉన్నాయని సూచించారు.పులి కదలికలను పరిశీలిస్తున్నట్టు అధికారులు తెలిపారు.



పెద్దపులి దాడిలో మృతిచెందిన లేగ దూడలను పరిశీలిస్తున్న అటవిశాఖ అధికారులు

## పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అండ : మంత్రి నాదెండ్ల

**తెనాలి మున్సిపాలిటీ, జనవరి 31 ,(ప్రభాతవార్త):** పేదలు మధ్య తరగతి వారి ఆరోగ్యానికి,కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఆహార పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.శనివారం లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ,ఇప్పటి వరకు 422 మంది లబ్ధిదారులకు రూ. 4 కోట్ల 60 లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి సాయం అందజేయడం జరిగిందని, పేద వర్గాలకు



తెనాలి నియోజకవర్గంలోని 92 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.84, 74,463 లక్షల విలువైన చెక్కులను పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ప్రజలకు భరోసా కల్పిస్తూ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఎలు,సంబంధిత అధికారులు,స్థానిక ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

## పేదలకు అండగా సిఎం సహాయ నిధి : మంత్రి అనగాని

**రేపల్లె, జనవరి 31, ప్రభాతవార్త:** పేద, మధ్యతరగతి వర్గాల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగ పడుతున్నదని పత్రాలను లబ్ధిదారులకు అందజేశామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంకల్పం ప్రకారం సకాలంలో సహాయ నిధి లబ్ధిదారులకు



రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. శనివారం రేపల్లెలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో 21 మంది లబ్ధిదారులకు రూ.47 లక్షల సిఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ చెక్కులు,ఎల్ఓసి అందుతున్నదని ఆయన చెప్పారు.ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వం బాధ్యత అని సత్యప్రసాద్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రేపల్లె పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకా రామకృష్ణ,తాతా ఏడుకొండలు,తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### నగరంలో నిర్దేశిత నిబంధనల ప్రకారమే

## భవనాల నిర్మాణం జరగాలి

### నగర కమిషనర్ కే మయూర్ అశోక్

**గుంటూరు కార్పొరేషన్, జనవరి 31 ( ప్రభాతవార్త) :** గుంటూరు నగరంలో నిర్దేశిత నిబంధనల ప్రకారం భవనాల నిర్మాణం జరగాలని నగర కమిషనర్ కే మయూరి అశోక్ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



బహుళ అంతస్తులు 500 స్క్వేర్ మీటరులు, ఆపై, అంతకంటే లోపు నిర్మించే భవనాలకు సంబంధించి నిర్మాణాలు ర్యాండమ్ గా ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు. శనివారం ఆర్టీసీ కాలనీలో డెవలప్మెంట్ పర్మిషన్ మేనేజ్మెంట్ సిస్టం ( డిసిఎంఎస్) లో దరఖాస్తుదారుని భవన నిర్మాణాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులకు తదుపరి చర్యలు నిమిత్తం తగిన ఆదేశాలు చూసినట్లు ఇచ్చారు. భవన నిర్మాణ దశలోనే ప్రభుత్వ ఆదేశాలు పాటించే విధంగా ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి భవన నిర్మాణాలు చేపడితే తక్షణమే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏ ఒక్క దరఖాస్తు డీమ్డ్ ప్రూవ్ కావటానికి వీల్లేదని నిర్దేశించిన గడువు ప్రకారం 15 రోజుల పని దినాలలో పరిశీలించి ఏమైనా లోపాలు ఉంటే నోటీసులు జారీ చేసి సరి చేసుకునేలా చూడాలని ఆదేశించారు. అలాగే ఫీజుల చెల్లింపు, సెట్ బ్యాక్ లు, గ్రీనరీకి తగిన స్థలం కేటాయించేలా నిబంధనలో ప్రకారం ఉండే విధంగా చూడాల్సిన బాధ్యత టౌన్ ప్లానింగ్ అధికారులపై ఉందన్నారు. నిబంధనలు పాటించే విధంగా టౌన్ ప్లానింగ్ కార్యదర్శులు, ఈపీఎస్ లే బాధ్యత వహించాల్సి ఉంటుందని, ఎల్ ఆర్ ఎస్ గడువు పొడిగించిన నేపథ్యంలో ఎల్టిపీలకు, బిల్డర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. గడువు ముగిసిన అనంతరం ఆయా వెంచర్లపై తీసుకున్న నిర్ణయాలను తనకు వివరించాలని సిటీ ప్లానర్ను కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో సిటీ ప్లానర్ రాంబాబు, ఏసీపీ రహమాన్, టీటీడీవో సత్యనారాయణ, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల పై విద్యార్థులు,యువతకు అవగాహన

**గుంటూరు క్రైమ్, జనవరి31,ప్రభాతవార్త:** గుంటూరు జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా మార్చాలనే లక్ష్యంతో "సంకల్పం – మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం" అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు,యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేలా విస్తృత అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా చట్టరీత్యా నేరమని, అటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. ఈగల్,టాస్క్ ఫోర్స్ బృందాలు నిరంతరం నిఘా నిర్వహిస్తున్నాయని వివరించారు.గంజాయి,మాదక ద్రవ్యాల కేసు నమోదైతే, పాస్పోర్ట్, వీసా, ఉద్యోగ అవకాశాలు, ఎన్ఓసీ వంటి అంశాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని హెచ్చరించారు."క్షణిక ఆనందం కోసం చేసిన తప్పు జీవితాంతం వెంటాడుతుంది" అంటూ విద్యార్థులు తమ అలవాట్లు, స్నేహ





వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీలలో ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే మానసిక, శారీరక, సామాజిక దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. అలాగే ఈ ద్రవ్యాల వినియోగం వలన భవిష్యత్తుపై పడే ప్రభావం, చట్టపరమైన నేరాలు, శిక్షలు వంటి అంశాలను పోలీసులు వివరించారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ విద్యార్థి దశ జీవితంలో అత్యంత కీలకమైన దశ అని, ఈ దశలో తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తును ప్రభావితం చేస్తాయని పేర్కొన్నారు. సరదా కోసం సిగరెట్, మద్యం, గంజాయి వంటి పదార్థాలను ప్రయత్నించడం చివరకు బాని సత్వానికి దారి తీస్తుందని హెచ్చరించారు.మాదక ద్రవ్యాలకు బానిసలైన కొందరు డబ్బు కోసం అక్రమ వ్యాపారం, దొంగతనాలు, ఇతర నేరాలు చేస్తుండటం ఆందోళనకరమని తెలిపారు. గంజాయి,ఇతర మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయం, సరఫరా వలయాన్ని పరిశీలించి మంచి మార్గంలో సాగాలని సూచించారు.ఎవరైనా మాదక ద్రవ్యాలకు అలవాటు పడినట్లయితే, పోలీసులకు సమాచారం అందిస్తే కౌన్సిలింగ్, డీఅడిక్షన్ చికిత్స ద్వారా సహాయం అందిస్తామని పేర్కొన్నారు.మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై తమ స్నేహితులు, కుటుంబ సభ్యులు, పరిసర ప్రజలకు అవగాహన కల్పించి, అందరూ కలిసి ఈ మాదక ద్రవ్యాల వ్యసనాన్ని నిర్మూలించేందుకు సంకల్పం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. గంజాయి,ఇతర మాదక ద్రవ్యాల కార్యకలాపాలపై ఏదైనా సమాచారం ఉన్నట్లయితే, స్థానిక పోలీస్ స్టేషన్కు గానీ, డయల్ 112 లేదా 1972 నంబర్లకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.ఇప్పటివరకు గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీలలో సుమారు 160 "సంకల్పం" కార్యక్రమాలు నిర్వహించి, దాదాపు 3000 మంది విద్యార్థులకు మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించినట్లు గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

# గుంటూరు వార్త

## వినియోగదారుల సంఘాల క్యాలెండర్ ఆవిష్కరణ

**గుంటూరు, అగ్రికల్చర్,జనవరి31, ప్రభాతవార్త** జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ శ్రీవాత్సవ శనివారంవినియోగదారుల సంఘాల క్యాలెండర్ ను ఆవిష్కరించారు.వినియోగదారుల రక్షణ చట్టం లోని హక్కులను, బాధ్యతలను నిర్వర్తిస్తున్న వినియోగదారుల సంఘాల ప్రతినిధులు అభినందనీయమన్నారు.



అనంతరం వినియోగ సమాచారం మాస పత్రిక ను, 2026 సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోగుంటూరు జిల్లా రెవిన్యూ అధికారి కాజావలి,భారత రథయాత్ర కన్వీనర్ డాక్టర్ చదలవాడ హరిబాబు, భారత రథయాత్ర కో కన్వీనర్ చేకూరి రాజశేఖర్ జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు బీరాల నాగేశ్వరరావు, మునిపల్లె కవిత, గాయకోటి బేబీ సరోజిని తదితరులు పాల్గొన్నారు

### రహదారి భద్రత నిబంధనలు

## వాహనదారులు పాటించాలి

### కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

**గుంటూరు వెస్ట్, జనవరి 31,ప్రభాతవార్త:** దేశంలో రహదారి ప్రమాదాలు వలన తీవ్రమైన పబ్లిక్ హెల్త్ ఇష్యూ, పేదరికం, ప్రోడక్టవిటీ సమస్యలకు దారి తీస్తుందని, సురక్షితమైన ప్రయాణానికి రహదారి భద్రత నిబంధనలు వాహనదారులు పాటించాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్శాఖ సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు.శనివారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా చేపట్టిన "శిక్షణతో భద్రత, సాంకేతికత ద్వారా పరివర్తన" కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా పెమ్మసాని చంద్రశేఖర్, జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు, గళ్లా మాధవి, రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు పాల్గొన్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశంలో ప్రతి సంవత్సరం 1.60 లక్షల మంది రహదారి ప్రమాదాల్లో చనిపోతున్నారని చెప్పారు. ఇది విమాన ప్రమాదాలు, భూకంపాలు , యుద్ధాలు జరిగినప్పుడు మరణించే వారి సంఖ్య కంటే ఎక్కువగా ఉంటుందన్నారు. ఇలా చనిపోయేవారిలో సగం మంది పైగా యువతే ఉంటున్నారని చెప్పారు. పరిపక్వత లేని మెదడు వలన వాహన ప్రమాదాలు వలన జరిగే తీవ్ర నష్టాలపై అవగాహన లేక రహదారి భద్రత నిబంధనలపై యువత నిరక్ష్యం చేస్తున్నారన్నారు. యాక్సిడెంట్లలో వెన్నుపూసలు, కాలి, చేతి ఎముకలు తదితర ప్రమాదాలు జరిగి జీవితాంతం మంచం పాలు అయితే, ఆ ప్రభావం మీ పైనే మాత్రమే కాదు యావత్ కుటుంబ భవిష్యత్తుపైనే



ప్రభావం చూపుతోందని మర్చిపోవద్దని హితవు పలికారు. హెల్మెట్ ధరించడం వల్ల జుట్టు రాలిపోతుంది అనేది కేవలం అపోహ మాత్రమే అని, ఎంతోమంది రేసర్లు నిత్యం హెల్మెట్ పెట్టుకుంటున్నా ఎ ఒక్కరికీ జుట్టు రాలడంలేదని అందరూ గుర్తించాలన్నారు. కొద్ది మోతాదులో మద్యం సేవించిన అది మెదడుపై తీవ్ర ప్రభావాన్ని చూపి వాహనం నడిపేటప్పుడు ప్రమాదానికి దారితీస్తుందన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు నడిపేవారు సీటు బెల్టు ధరించాలని, మద్యం సేవించి, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడపరాదన్నారు. రహదారి భద్రత నిబంధనలు పాటించడం ద్వారానే మన ప్రమేయం లేకుండా జరిగే వాహన ప్రమాదాల నుంచి రక్షణ పొందవచ్చు అన్నారు. రహదారి ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. రహదారి భద్రత నిబంధనలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడంతోపాటు, నిబంధన ఉల్లంగించే వారిపై నిరంతరం తనిఖీ నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటున్నారన్నారు. వాహనదారులకు ఇబ్బంది లేకుండా గుంతల రహితంగా రహదారులను తీర్చిదిద్దడంతో పాటు, ప్రమాదాలకు అవకాశం ఉన్న బ్లాక్ స్పాట్ వద్ద ఎప్పటికప్పుడు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు.



ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణమే వైద్య సహాయం అందించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజలు ముఖ్యంగా యువత రహదారి భద్రత నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు.

జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రహదారి భద్రతా నిబంధనలు బాధ్యతగా పాటించటం ద్వారా అమూల్యమైన ప్రాణాలను కాపాడుకోవచ్చు అన్నారు. దేశంలో జరుగుతున్న రహదారి ప్రమాదాల్లో జాతీయ సంపద అయిన యువత ఎక్కువగా మరణించటం ఆందోళన కలిగిస్తుందన్నారు. హెల్మెట్, సీటు బెల్ట్ ధరించకపోవడం, మితిమీరిన వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ఎక్కువగా రహదారి ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. శాసనసభ్యులు గళ్లా మాధవి మాట్లాడుతూ పాఠశాల, కళాశాల స్థాయి నుంచే విద్యార్థులు, యువతకు రహదారి భద్రత నిబంధనలపై అవగాహన కల్పించాలన్నారు. రహదారి ప్రమాదాల్లో భారతదేశం మొదటి స్థానంలో ఉండటం. ప్రమాదంలో చనిపోతున్నవారిలో 50 మంది యువత ఉండటం ఆందోళన కలిగిస్తుందన్నారు. అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాలలో రహదారి భద్రత నిబంధనలు కఠినంగా అమలు చేస్తున్నారన్నారు. జిల్లాలో రహదారి భద్రత నిబంధనలు ఉల్లంఘించే వారిపై సంబంధిత శాఖలు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో ఆటోలు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, అడిషనల్ ఎస్పీ రమణమూర్తి, జిల్లా ఉప రవాణా కమిషనర్ సీతారామిరెడ్డి, ఆర్ అండ్ బీ ఎస్ఈ శ్రీనివాసమూర్తి, జాతీయరహదారుల పీడీ పార్వతీశం, ఆర్డీవో శ్రీనివాసులు, ఆర్టీవో శ్రీహరి, ఎంవీఐలు, ఏఎంవీఐలు, డ్రైవర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక సంక్షోభంలోనూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం

### మంత్రి అనగాని సత్యప్రసాద్

**రేపల్లె, జనవరి 31. ప్రభాతవార్త:** ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ప్రజలకు సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు.శనివారం పట్టణంలోని 13వ వార్డులో ఫించన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకిచ్చిన హామీ



ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను క్రమం తప్పకుండా అమలు చేస్తూ భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అతి పెద్ద సంక్షేమ పథకాల రాష్ట్రంగా నిలిపిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు.ఫించన్లు అందుకున్న లబ్ధిదారులలో సంతోషంతో కూటమి ప్రభుత్వం పట్ల కృతజ్ఞతా భావంతో ఉండటం అభినందనీయమన్నారు.ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా పనిచేస్తున్నదని మంత్రి అనగాని వెల్లడించారు.ప్రతి నెలా 1వ తేదీ పెన్షన్ అందజేస్తున్నామన్నారు.ఆ తేదీన సెలవు వస్తే ముందు రోజే పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు.అనంతరం రేపల్లె పట్టణంలో కొలువుదీరిన శ్రీ బూరుగులమ్మ అమ్మవారి 14వ తిరునాళ్ళ మహోత్సవం సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలను మంత్రి అనగాని సత్యప్రసాద్ అందజేశారు.ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్డీవో ఎన్.రామలక్ష్మి,పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకా రామకృష్ణ,గుర్రం మురహరిరావు తదితరులు పాల్గొన్నారు.

## లడ్డూ నెయ్యిలో కెమికల్స్ వినియోగం వాస్తవం : నాదెండ్ల

క్లీన్ షీట్ అంటూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం 10




## గుంటూరులో వైకాపా కీలక నేత అంబటి రాంబాబు వ్యాఖ్యలపై తెదేపా నాయకుల ఫైర్

**- అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దహనం చేసిన కూటమి నేతలు, కార్యకర్తలు**
**-అంబటి రాంబాబు తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలి**
**-అంబటి ఇంటిని చుట్టుముట్టిన కూటమి నేతలు**

**గుంటూరు వెస్ట్, జనవరి 31, ప్రభాతవార్త:** వైసీపీ హయాంలో తిరుపతి లడ్డూ తయారీలో వాడిన నెయ్యి కల్తీ అయిందని, నెయ్యికి బదులు జంతువుల కొవ్వు వాడారని ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఈ వ్యవహారంపై కూటమి ప్రభుత్వం విచారణ చేపట్టింది. ఆ ఆరోపణలపై విచారణ జరిపిన సీబీఐ సంచలన విషయాలు వెల్లడించింది. వైసీపీ హయాంలో తిరుపతి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడారని సిట్ తేల్చింది. ఈ నేపథ్యంలోనే సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేత అంబటి రాంబాబుపై టీడీపీ నేతలు, కార్యకర్తలు కన్నెర్రజేశారు.



తక్షణమే క్షమాపణలు చెప్పాలని.. లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ కీలక నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా దుమారం రేపుతున్నాయి. అంబటి రాంబాబు వెంటనే సీఎం చంద్రబాబుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ టీడీపీ అభిమానులు ఆందోళన చేపట్టారు. సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ టీడీపీ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు గుంటూరు పోలీసులు కేసు నమోదు చేశారు. దిష్టిబొమ్మ దహనం వయసుకి పదవికి గౌరవం ఇవ్వలేని స్థాయికి దిగజారిపోవడమేనా అంబటి రాంబాబు నేర్చుకున్న రాజకీయం అంటూ ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ధ్వజమెత్తారు. నర్సీపట్నంలో అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దహనం చేశారు. చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు



చేయడంపై టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుపై అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యల్ని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తీవ్రంగా ఖండించారు. వైసీపీ నేతలు నోళ్లు అదుపులో పెట్టుకోకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, తెలుగు భాషపై అదుపుతప్పి, బూతులు మాట్లాడే వారిపై కొత్త చట్టం తేవాలని పశువులు కూడా సిగ్గుపడేలా.. అంబటి రాంబాబు బరితెగించి మాట్లాడారని మాజీ మంత్రి దేవినేని ఉమ ఫైర్ అయ్యారు. ఆయన మాటలు క్షమించరానివని అన్నారు. చేసిన పాపానికి సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి.. అచ్చోసిన ఆంబోతుల్లా అసత్యాలు ప్రచారం చేస్తారా ? అని మండిపడ్డారు. హద్దూఅదుపూ లేకుండా బూతులతో నాయకులను కించపరుస్తూ మాట్లాడిన మాటలు సభ్యసమాజం సహించకూడదన్నారు. రాజకీయాలు



దిగజారిపోయాయి అనడానికి అంబటి మాటలే నిదర్శనమని మండిపడ్డారు. ఇటువంటి బూతుల పంచాంగం భవిష్యత్తులో ఎవరూ మాట్లాడకుండా సుమోటోగా కేసు నమోదు చేసి.. శిక్ష పడేలా చూడాలని డిమాండ్ చేశారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేద ప్రజలకు కొండంత అండ

### పింఛన్లు పంపిణీ చేసిన కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

**గుంటూరు కార్పొరేషన్, జనవరి 31, (ప్రభాతవార్త) :** ఎన్టీఆర్ భరోసా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ప్రతి నెల అందిస్తున్న పెన్షన్లు పేదలకు కొండంత అండ అని కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి, గుంటూరు పార్లమెంటు సభ్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు నగరంలోని



పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న 34 డివిజన్లోని కోబాల్ట్ పేటలో శనివారం స్థానిక శాసన సభ్యురాలు గల్లా మాధవి, గుంటూరు నగర కోవెలమూడి రవీంద్ర, గుంటూరు నగర కమిషనర్ కే మయూర్ అశోక్ లతో కలిసి కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని పలువురు పేదలకు పెన్షన్ అందించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఒకటో తేదీ రాకముందే ఒకరోజు ముందే పేదల కళ్ళల్లో ఆనందం చూడాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా కార్యక్రమంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించే కార్యక్రమం చేపట్టారని తమ్మసాని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, డప్పు కళాకారులు, చర్మకారులు, ఒంటరి మహిళలు ఇలా ప్రతి ఒక్కరికి గుంటూరు కార్పొరేషన్ పరంగా ప్రభుత్వం రూ. 25 కోట్ల రూపాయలను అందిస్తుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు, సచివాలయాల సెక్రటరీలు పాల్గొన్నారు.

## సాంబిరెడ్డి మృతికి సంతాపం



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి31, ప్రభాతవార్త:** ఏఎన్యు ఎలక్ట్రికల్ విభాగంలో టైంస్కేల్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న సాంబిరెడ్డికి వర్సిటీ నివాళులు అర్పించింది. పరిపాలనా విభాగంలో ఏర్పాటుచేసిన సంతాపసభలో రెక్టార్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలంలు సాంబిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సాంబిరెడ్డి సేవలను కొనియాడి ఆయనతో ఉన్న అనుబంధాన్ని ఉద్యోగులు గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వికాస అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.ప్రసాద్, జె.శ్రీనివాసరావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కొప్పర్రు ఎత్తిపోతల పథకం పునః ప్రారంభించిన కూటమి ప్రభుత్వం

**పెదనందిపాడు జనవరి 31 (ప్రభాతవార్త) :** పెదనందిపాడు మండలం కొప్పర్రు గ్రామంలో. కొప్పర్రు ఎత్తిపోతల పథకం. గత వైసిపి పాలనలో అభివృద్ధి కి నోచుకోకపోగా. ఎత్తిపోతలకు సంబంధం చిన సామాను దొంగల పాలు అయినాయి. ఈ నేపథ్యంలో గుంటూరు ఎంపీ కేంద్ర మంత్రి



పెమ్మసాని చంద్రశేఖర్. పత్తిపాడు శాసన సభ్యులు బుర్ల రామాంజనేయుల సహకారంతో ఈ ప్రాంత రైతాంగం కోరిక మీద డి ఎం ఎఫ్ నిధులు పది లక్షలతో పథకాన్ని తిరిగి మరమ్మత్తులు చేయించి శనివారం కూటమి ప్రభుత్వనాయకులు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్. స్థానిక శాసన సభ్యులు రామాంజనేయులు మాజీ మంత్రి డాక్టర్ మాకినేని పెద్ద త్తయ్యలు ఈ పథకాన్ని పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి పాలనలో రైతాంగం పట్ల ఉన్న నిరక్ష్య ధోరణితో కొప్పర్రు ఎత్తిపోతల పథకం నిరుప యోగంగా మారి, ఇందులోని పరికరాలు దెబ్బతిన్నాయని. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను దొంగిలించడం లాంటి సంఘటనలు జరిగాయని.కూటమి ప్రభుత్వం వచ్చాక డిఎంఎఫ్ నిధులు 10 లక్షల రూపాయలతో ఈ పథకం సమర్ధ వంతంగా పనిచేసేందుకు సిద్ధమైందని ఇది రైతాంగం చేసుకున్న పుణ్యఫలం అన్నారు. ఈ పథకం తిరిగి వినియోగంలోకి రావడం వలన.వరగాని, వంగిపురం, మల్లాయపాలెం,పుసులూరు, అన్నపర్రు,కట్రపాడు, పల్లపాడు,రావిపాడు,పెదనందిపాడు,గోగులమూడి,ప్రత్తిపాడు గ్రామాలకు చెందిన 11, 520 ఎకరాల కు సాగు నీరందడంతో. ఈ ప్రాంత రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు

## చంద్రబాబుపై 'అంబటి' అనుచిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి ముప్పు: ఎమ్మెల్యే డాక్టర్ 'చదలవాడ'

నరసరావుపేట,జనవరి 31 ప్రభాతవార్త ::రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు చేసిన అనుచిత, అవమానకర వ్యాఖ్యలను నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు గారు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉన్నప్పటికీ, వ్యక్తిగత దూషణలు చేయడం నేరమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.శనివారం సాయంత్రం నరసరావుపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ఐదేళ్లుగా తెలుగుదేశం పార్టీ నాయకులపై వైసీపీ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తూనే ఉన్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ విమర్శలకు హద్దులు ఉంటాయని, కానీ వ్యక్తిగతంగా దూషించడం సంస్కారహీన రాజకీయాలకు నిదర్శనమని అన్నారు."ఆంధ్రప్రదేశ్ ప్రజలు గత ఎన్నికల్లో స్పష్టమైన తీర్పు ఇచ్చారు. వైసీపీని కేవలం 11 సీట్లకే పరిమితం చేసి బుద్ధి చెప్పినా కూడా, కొంతమంది నేతలు తమ పద్ధతిని మార్చుకోలేదు. ప్రజల తీర్పును గౌరవించకుండా, ఇంకా అదే అహంకార ధోరణితో మాట్లాడటం దురదృష్టకరం" అని డాక్టర్ అరవింద బాబు మండిపడ్డారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని, అలాంటి నాయకుడిపై అవాకులు చవాకులు మాట్లాడటం వైసీపీ నాయకుల రాజకీయ దివాళాకోరుతనాన్ని వెల్లడిస్తోందని వ్యాఖ్యానించారు. ప్రజల సమస్యలపై మాట్లాడాల్సిన వారు వ్యక్తిగత దూషణలకే పరిమితమవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన అంబటి రాంబాబు కు హెచ్చరిక చేశారు. "నోరు అదుపులో పెట్టుకోవాలి. బాధ్యతాయుతంగా మాట్లాడాలి. లేకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది" అని స్పష్టమైన హెచ్చరిక చేశారు.తెలుగుదేశం పార్టీ ప్రజల విశ్వాసంతో అధికారంలోకి వచ్చిందని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుంటూ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతుందని డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలిపారు. ప్రజల తీర్పును అవమానించేలా మాట్లాడే వారిని ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.



## దర్శి ఇన్‌చార్జి కమిషనర్ ఇంటిపై ఏసీబీ దాడులు

నరసరావుపేట క్రైమ్, జనవరి 31 ప్రభాతవార్త :: ప్రకాశం జిల్లా దర్శి పురపాలక సంఘ ఇన్చార్జి కమిషనర్ యాదల మహేశ్వరరావు ఇంటిపై ఏసీబీ అధికారులు శనివారం తెల్లవారుజామున దాడులు నిర్వహించారు. నరసరావుపేట తో పాటు ప్రకాశం జిల్లాలోనూ, గుంటూరు, వినుకొండ, సత్తెనపల్లి పట్టణాల్లోని మహేశ్వరరావు ఆస్తులపై ఏసీబీ అధికారులు ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఆరు ప్రత్యేక బృందాలు సోదాలలో పాల్గొన్నాయి. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయని సమాచారంతో ఏసీబీ అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఉమామహేశ్వరరావు ఇళ్లతో పాటు వారి బంధువులు, స్నేహితులు ఇళ్లల్లోనూ ప్రత్యేకంగా అధికారులు దాడులు చేశారు. మహేశ్వరరావుకు ఆదాయానికి మించి పలు పట్టణాలలో ఇల్లు, బంగారం, నగదు ఉన్నాయనే పక్కాగా వచ్చిన సమాచారంతోనే ఏకకాలంలో సోదాలు జరిగినట్లు చెబుతున్నారు. నరసరావుపేట పురపాలక సంఘంలోనూ రెవిన్యూ విభాగంలో మహేశ్వరరావు కొంతకాలం విధులు నిర్వహించారు. గతంలోనూ ఆయన పై పలు అవినీతి ఆరోపణలు వచ్చాయి. సోదాలలో కీలకమైన పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు చెబుతున్నారు. మెరుపు దాడులకు సంబంధించి వివరాలను తెలిపేందుకు అవినీతి నిరోధక శాఖ అధికారులు నిరాకరించారు. కాగా దర్శి పురపాలక సంఘం ఇన్చార్జి కమిషనర్ పై ఏసీబీ దాడులు స్థానికంగా సంచలనం కలిగించాయి.




## మున్సిపల్ కార్యాలయంలో సమ్మె నోటీస్ సంధించిన ఏఐటీయూసీ నాయకులు

నరసరావుపేట టౌన్,జనవరి 31 ప్రభాతవార్త :: నరసరావుపేట మున్సిపల్ కార్యాలయంలో ఫిబ్రవరి 12వ తేదీన దేశ వ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నామని సమ్మెకు సహకరించాలని మున్సిపల్ కార్యాలయంలో సమ్మె నోటీస్ ని ఏఐటీయూసీ నాయకులు అందజేయడం జరిగింది.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని లేబర్ కోడ్స్ రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ 12వ తేదీన జరిగే సమ్మెలో కార్మికులందరూ పాల్గొంటారని వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పలపాటి రంగయ్య పార్టీ ఏరియాకార్యదర్శి చక్రవరామ్ సత్యనారాయణ రాజు సిపిఐ మండల కార్యదర్శి రోడ్ల అంజిరెడ్డి ఏఐటియుసి నాయకులు దేవిడ్ జక్రం,రాజు,జమ్ముల వెంకటేశ్వర్లు, నిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## పల్నాడు జిల్లా మత్స్యశాఖ అధికారి సంజీవరావుపై సస్పెన్షన్ వేటు

నరసరావుపేట క్రైమ్, జనవరి 31 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా మత్స్య శాఖ అధికారి సంజీవరావు పై ఆ శాఖ ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేశారు. ఈ మేరకు ఉత్తర్వులు లిఖితపూర్వకంగా జిల్లా కార్యాలయానికి పంపారు. కాగాగత ప్రభుత్వ హయాంలో జిల్లాలో మస్యకారులకు ఇచ్చే వాహనాలలో చేతివాటం ప్రదర్శించారని ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా అర్హత లేకున్నా వారికి ప్రభుత్వం తరపున బోట్లు మంజూరు చేయడం జరిగిందనే సమాచారం ఉన్నతాధికారులకు అందింది. మత్స్యకారులకు సంబంధించిన లైసెన్స్ జారీల విషయంలో అవకతవకలకు పాల్పడ్డారు అని అభియోగాలు ఆయనపై పెద్ద ఎత్తున ఉన్నాయి.ఇటీవల సంజీవరావుపై పలువురు కూటమి పార్టీ నాయకులు ఆ శాఖ రాష్ట్ర అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేశారు. ఆ ఫిర్యాదులో మత్య శాఖలో సుమారు మూడు కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఆరోపణలు వారు వివరించారు. ఈ నేపథ్యంలోనే అధికారులు విచారణ చేశారు.విచారణలో ఆరోపణలు వాస్తవం అని తేలడంతో ఉన్నతాధికారులకు విచారణ అధికారి నివేదిక సమర్పించారు. దీనితోసంజీవరావుని సస్పెన్షన్ చేస్తూ కమీషనర్ రమాశంకర్ నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో ఫ్రెషర్స్ డే

నకరికల్లు,జనవరి 31 ప్రభాతవార్త:: ఎం ఏ ఎం కళాశాల ప్రాంగణంలోని కళా వేదికలో ఉత్సాహంగా, ఘనంగా విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. ప్రసాదరావు అధ్యక్షత వహించారు. వేడుకలకు కళాశాల చైర్మన్ ఎం.ఆర్. శేషగిరిరావు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే ముఖ్య అతిథిగా డా. అట్లూరి శాంతి శ్రీనివాస రెడ్డి ఏ. ఎం రెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ నుండి విచ్చేసి నూతన విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగం చేశారు.ఈ సందర్భంగా డా. అట్లూరి శాంతి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఫార్మసీ విద్యార్థులు భవిష్యత్తులో వైద్య రంగంలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యార్థి దశలోనే క్రమశిక్షణ, కష్టపడి చదవడం, నైతిక విలువలను అలవరచుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని సూచించారు.కళాశాల చైర్మన్ ఎం.ఆర్. శేషగిరిరావు మాట్లాడుతూ, ఎం ఏ ఎం కాలేజీ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సమగ్ర వ్యక్తిత్వ వికాసం అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని అన్నారు. కార్యక్రమం మొత్తం ఆనందోత్సాహాల మధ్య సజావుగా సాగింది.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, సీనియర్ మరియు జూనియర్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.



## చలి నుండి రక్షణగా నవజాత శిశువులకు బహుమతులు

నరసరావుపేట, జనవరి 31 ప్రభాతవార్త ::నవజాత శిశువులు చలిని తట్టుకోలేరని, బిడ్డలు చల్లగా అవ్వకుండా వెచ్చగా ఉంచుకోవాలని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డా లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తల్లులకు తెలియజేశారు. జనవరి నెలలో ఉండే తీవ్రమైన చలి నుండి ఆస్పత్రిలో జన్మించిన బిడ్డలకు రక్షణగా, శిశు వైద్య విభాగం తరపున బహుమతులు అందించే కార్యక్రమంలో ఆఖరి రోజు వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు. అయిదుగురు బిడ్డలకుబహుమతులు అందించారు.నరసరావుపేట ఏరియా వైద్యశాల లో జనవరి నెలలో జన్మించిన బిడ్డలు కు చలి నుండి రక్షణగా బేబీ స్లీపింగ్ బ్యాగ్, బేబీ టవల్, క్యాప్,గ్లోవ్స్ మరియు సాక్స్ లు శిశువైద్య విభాగం తరపున అందించాలని నిర్ణయించామన్నారు. జనవరి 5 వ తేదీ న వైద్యశాలలో ఈ కార్యక్రమం ప్రారంభించినట్లు వారు తెలియజేశారు. ఈరోజు వరకు 140 మంది చిన్నారులకు బహుమతులు అందించడం జరిగిందని డాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ సురేష్, శిశువైద్య నిపుణులు సతీష్, అలేఖ్య, హెడ్ సిస్టర్ కోటమ్మ పాల్గొన్నారు.



## నామజప యజ్ఞ కరపత్రాలు విడుదల

నరసరావుపేట టౌన్ జనవరి 31 ప్రభాతవార్త:: నరసరావుపేట పట్టణంలో కపలవాయి విజయకుమార్ జువెలరీ షాప్ నందు చిన్మయ మిషన్ 75 సంవత్సరాల అమృత ఉత్సవం సందర్భంగా కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. విశ్వశాంతి కొరకు శివ నామ జప యజ్ఞం చిన్మయ మిషన్ 75 సంవత్సరాల అమృతోత్సవం సందర్భంగా విశ్వశాంతి కొరకు నామ జప యజ్ఞ ఆహ్వాన పత్రికలను కపలవాయి విజయ్ కుమార్ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1226 ఆదివారం నుండి తిరిగి మాఘ పౌర్ణమితో పూర్తి అవుతుందన్నారు. 365 రోజులు అఖండ పంచాక్షరి జపయజ్ఞం ఆశ్రమంలో శివాలయం నందు జరుపబడునని కావున భక్తులు తమ వంతు సహాయ సహకారంతో ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావలసినదిగా కోరినారు. ప్రతిరోజు ఆశ్రమంలో పాల్గొను వారందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును. ఆశ్రమ నిర్వాహకురాలు పూజ్య స్వామిని నిర్మలానంద గారిచే భగవద్గీత ప్రవచనము మరియు అఖండ శివనామ స్మరణ నిర్వహించబడును. కరపత్రాల విడుదల చేసిన కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు బత్తుల మురళి, పెరుమాళ్ళ సత్యనారాయణ, చేగు వెంకటేశ్వరరావు, తాడువాయి శ్రీనివాసరావు,కెఎంఎల్ ప్రసాద్,నవులూరి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పల్నాడు జిల్లా వార్త



## కోటప్పకొండ తిరుణాళ్లకు ముమ్మర ఏర్పాట్లు: ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

నరసరావుపేట,జనవరి 31 ప్రభాతవార్త ::మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ శైవ క్షేత్రమైన కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి వారి వార్షిక తిరుణాళ్ల మహోత్సవ ఏర్పాట్లు జరుగుతున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. పట్టణంలోని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) బస్టాండ్ ప్రాంగణంలో శనివారం మెగా సానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని, చీపురు చేతబట్టి స్వయంగా బస్టాండ్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. కోటప్పకొండ తిరుణాళ్ల సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్‌కు భక్తులు, ప్రయాణికులు భారీ సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో, బస్టాండ్‌లో చేపడుతున్న పారిశుధ్య పనులు, తాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్లు, బస్సుల రాకపోకల నిర్వహణ తదితర ఏర్పాట్లపై ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలని సూచించారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రత చర్యలు చేపట్టాలన్నా రు. బస్టాండ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు,ఆర్టీసీ అధికారులు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తిరుమల లడ్డు ప్రసాదంపై విష ప్రచారాలు ఆపండి : వైకాపానేత డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట, జనవరి 31 ప్రభాతవార్త::..తిరుపతి లడ్డు ప్రసాదం పై అసత్య ప్రచారాలు చేస్తున్న కూటమినేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని పల్నాడు జిల్లా వైయస్సార్సీపి వర్కింగ్ ప్రెసిడెంట్ నరసరావుపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బరంపేటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేకపూజలుచేశారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి గారుమాట్లాడుతూ.ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న చంద్రబాబు గారు కోట్లాది మంది ఆరాధ్యంగా బావించే వెంకటేశ్వరస్వామి ప్రసాదం గురించి నోటికొచ్చినట్లు విమర్శలు చేశారు. కనీస అవగాహన లేకుండా వైయస్ఆర్ సీపీ పై అబద్ధాలు ప్రచారం చేయాలనే ఉద్దేశంతో జంతువుల కొవ్వు కలిసిందనీ మాట్లాడారు. రాజకీయాల కోసం దేవుడిని కూడా వాడుకుని చంద్రబాబు దిగజారిపోయారు. విదీదీశ్/విదీశి ఇచ్చిన రిపోర్ట్ దృష్టిలో ఉంచుకొని కూటమి నేతలు బహిరంగ క్షమాపణలు చెప్పాలి. పవన్ కళ్యాణ్ గుడికి వచ్చి మెట్లు కడగాలి. హిందుత్వం పై నమ్మకం ఉంటే చేసిన తప్పు సరిదిద్దుకోవాలి. రాజకీయ లబ్ధి కోసం జగన్ పై వైయస్ఆర్ సీపీ పై బురద జల్లాలనుకున్నారు. పైన వెంకటేశ్వర స్వామి అన్ని చూస్తున్నాడు ఎవరిని వదలడు.ఇప్పుడు మొహం చూపించుకోలేక కూటమి నేతలు దాక్కొని తిరుగుతున్నారు.ఎల్లో మీడియా తో మళ్ళీ అబద్దాలు ప్రచారం చేయించాలని చూస్తున్నారు. ప్రజల దగ్గరకు వచ్చిలెంపలువేసుకొని,గుంజీలు తీసి క్షమాపణలుకోరాలి.భక్తులు స్వయంగా వచ్చి కూటమి నేతలు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మళ్ళీ ఇలాంటి ప్రచారాలు చేయకూడదని డిమాండ్ చేస్తున్నామన్నారు.జగన్ గారి హయాంలో అన్ని వర్గాల ప్రజలకు మంచి జరిగింది.చంద్రబాబు గతంలో అభివృద్ధి పేరుతో అనేక గుడులు కూల్చేశారు హిందువులు అంటే చంద్రబాబు గారికి,పవన్ కళ్యాణ్ గారికి గౌరవం లేదని విమర్శించారు.జంతువుల కొవ్వు కలిసింది అని సంవత్సరం పాటు అబద్ధపు ఆరోపణలు చేశారు ఇకనైనా ఈ ప్రచారాన్ని మానుకోవాల్సిందిగా డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు చట్టా విజయభాస్కర్ రెడ్డి,సురేంద్ర, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.



## భావితరాలకు ఆదర్శం మీ సేవలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకం: జిల్లా ఎస్పీ

నరసరావుపేట క్రైమ్,జనవరి 31 ప్రభాతవార్త :: పల్నాడు జిల్లా పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం పాటు సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన పోలీసు సిబ్బందిని జిల్లా పోలీస్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎస్పీ బీ కృష్ణారావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. సన్మాన కార్యక్రమంలో పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది, కుటుంబ సభ్యుల సమక్షంలో పూలమాలలు వేసి, బహుమతులు అందించా రు. జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్) జె. వి సంతోష్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉద్యోగ విరమణ పొందిన వారిలో పి.సుబ్బారావు(తిశీ. 1256) గారు 1990 సంవత్సరంలో పోలీస్ విభాగంలో కానిస్టేబుల్ చేరారు.ప్రస్తుతం సత్తెనపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఎఎస్ ఐగా విధులు నిర్వహిస్తూ ఈరోజు ఉద్యోగ విరమణచేశారన్నారు.డి.సామ్రాజ్యం1997 వ సంవత్సరంలో పోలీసు విభాగంలో హోంగార్డు గా చేరి ఉమ్మడి గుంటూరు జిల్లా డీపీవో నందు, పల్నాడు డీపీవో నందు విధులు నిర్వహిస్తూ వీరు ఈరోజు రిటైర్డ్ అయినారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రజల స్వేచ్ఛ, సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కొరకు సుదీర్ఘ కాలం పని చేసి ఈ రోజు ఉద్యోగ విరమణ పొందుతున్న పోలీసు సిబ్బందికి అభినందనలుతెలిపారు. ఎస్పీ తో పాటు జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్) జె వి.సంతోష్ ,అదనపు ఎస్పీ(ఎ ఆర్) వి. సత్తి రాజు,ఎ ఆర్ డీఎస్పీ మహాత్మా గాంధీ రెడ్డి ,సత్తెనపల్లి పట్టణ సీఐ నాగ మల్లేశ్వర రావు ,వెల్ఫేర్ ఆర్ఐ ఎల్.గోపీనాథ్ ,బీడీ టీం ఆర్ఐ ఎం.రాజా పల్నాడు జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి.మాణిక్యాల రావు,. పోలీస్ సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## పోగొట్టుకున్న బంగారాన్ని బాధితుడికి అప్పగించిన పోలీసులు

నరసరావుపేట క్రైమ్, జనవరి 31 ప్రభాతవార్త : ఆటోలో బంగారమును మర్చిపోయిన బాధితులకి టూ టౌన్ పోలీసులు బాధితులకి అప్పగించారు. టూ టౌన్ సీఐ ప్రభాకర్ శనివారం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నాగ భూషణ్ అనే వ్యక్తి చీవలమ్రిలో తన బావ చనిపోయాడని తెలుసుకొని అక్కడికి వెళ్ళాడు. అక్కడ నుంచి బంగారం తీసుకొని నరసరావుపేట లోని బ్యాంకులో తాకట్టు పెట్టి డబ్బు తీసుకుందామని ఆటోలో నరసరావుపేట వచ్చాడు. ఆటో దిగే క్రమంలో ఫోన్ రావడంతో బ్యాగును ఆటోలో మర్చిపోయి దిగాడు. అనంతరం బ్యాగు మర్చిపోయానని తెలుసుకొని టూ టౌన్ పోలీసులు ఆశ్రయించారు. వారు అనంతరం మల్లవరం సెంటర్లో ఆటోలన్నింటినీ చెక్ చేస్తున్న సందర్భంలో ఒక ఆటో డ్రైవర్ బ్యాగు ఉన్నట్లు తెలిపారు. ఆటో డ్రైవర్ నిజాయితీని సీఐ ప్రభాకర్ గారి మెచ్చుకున్నారు. అనంతరం 10 లక్షలు విలువ చేసే బంగారాన్ని నాగభూషణకు అందించడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు సౌందర్య రాజన్, ఎస్సైలు పాల్గొన్నారు.



## ఇంజనీరింగ్ విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన

నరసరావుపేట,జనవరి 31 ప్రభాతవార్త :: నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం రోడ్డు భద్రత నియమాలపై ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా సదస్సును నిర్వహించారు. రోడ్డు ట్రాన్స్పోర్ట్ జిల్లా అధికారులు, అధ్యాపకులు కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు చేశారు. జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి సంజీవ్ కుమార్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం నాగేశ్వరరావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు మనీషా, పవన్ కుమార్ మాట్లాడారు. రోడ్డు భద్రత మాస ఉత్సవాల విశిష్టతను తెలియజేశారు. విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపవద్దన్నారు. వాహనాలపై పరిమితికి మించి ప్రయాణించటం ప్రమాదకరమన్నారు. అతివేగంతో ఎందరో విలువైన జీవితాలను పోగొట్టుకుంటున్నారని ఉదాహరణలతో వివరించారు. తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో చదువుకుంటారని కళాశాలలకు పంపారన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ చట్టాల గురించి కచ్చితంగా తెలుసుకోవాలన్నారు. యువత సమాజంలో చైతన్యవంతంగా ఉండి ప్రమాదాల నివారణకు సహకరించాలని రోడ్డు ట్రాన్స్పోర్ట్ అధికారులు కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు



## వినుకొండలో వైకాపా నుంచి తెదేపాలోకి భారీగా చేరికలు

వినుకొండ, జనవరి31,ప్రభాతవార్త: వినుకొండ నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన సుమారు 100 ముదిరాజ్ కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ,డీసీసీబీ మక్కెన పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ చంద్రబాబు సుపరిపాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు పూర్తి స్థాయిలో సంతృప్తిగా ఉన్నారని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ముదిరాజ్ సామాజిక వర్గ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. గత జగన్ పాలన కంటే చంద్రబాబు పాలన సమర్ధవంతంగా ఉందని చంద్రబాబు,జీ.వీ నాయకత్వంపై నమ్మకంతో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులమై తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని పార్టీలో చేరిన పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## నేడు రవ్వారం శ్రీ కొండగురునాధస్వామి తిరునాళ్ళ

నూజెండ్ల,జనవరి31,ప్రభాతవార్త: నేడు మండలంలోని రవ్వారం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండగురునాధస్వామి తిరునాళ్ళ ఘనంగా జరగనుంది. తిరునాళ్లలో భాగంగా శనివారం మెట్ల పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామస్తులు,చుట్టుపక్కల గ్రామాల ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆదివారం తిరునాళ్ల సందర్భంగా స్వామివారికి తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. తిరునాళ్ళకు వచ్చే ప్రజలకు,భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు. సాయంత్రం వేళ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు గ్రామస్తులు 8 భారీ విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేశారు. వినుకొండ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.బ్రహ్మయ్య,ఐనవోలు పోలీస్ స్టేషన్ ఎస్ఐ బీ.వీ కృష్ణారావు కొండను సందర్శించి తిరునాళ్ల ఏర్పాట్లు పరిశీలించారు. తిరునాళ్ళ సందర్భంగా గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని బందోబస్తు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. పలువురు విద్య,వ్యాపార,పారిశ్రామిక,సినీ,రాజకీయ రంగాలకు చెందిన ప్రముఖులు తిరునాళ్ల వేడుకలకు హాజరుకానున్నారు.



## ఫోటోగ్రఫీలో వంగపల్లి బ్రహ్మయ్యకు జాతీయ పురస్కారం

వినుకొండ,జనవరి31,ప్రభాతవార్త: పట్టణానికి చెందిన ఫోటోగ్రాఫర్ వంగపల్లి బ్రహ్మయ్యకు ఫోటోగ్రఫీలో జాతీయ స్థాయి అవార్డు లభించింది. తెలంగాణ రాష్ట్రం మోతుగూడెంలో మాస్టర్ ఫ్రేమ్ ఫైన్ ఆర్ట్ ఫోటోగ్రఫీ అకాడమీ వారు నిర్వహించిన వర్క్ షాప్‌లో జనరల్ కేటగిరిలో బ్రహ్మం తీసిన





చిల్డ్రన్స్ ఫోటోకి ఈ అవార్డు దక్కింది. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 50 మంది ఫోటోగ్రాఫర్లు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాస్టర్ ఫ్రేమ్ ఫైన్ ఆర్ట్స్ ఫోటోగ్రఫీ అకాడమీ చైర్మన్ బి.కె అగర్వాల్,ఐ.మార్క్ జగన్,వెంకన్న,వి.రవికుమార్,యన్.వి ప్రసాద్,శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న బ్రహ్మంకు నియోజకవర్గ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కేశనపల్లి సుబ్బారావు,ఫోటోగ్రాఫర్లు అభినందనలు తెలియజేశారు.

## ఇనిమెళ్లలో ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించిన చీఫ్‌విప్ జీ.వీ

ఈపూరు, జనవరి31,ప్రభాతవార్త: పశువుల ఆరోగ్యంపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని,పశుసంపద అభివృద్ధి ద్వారానే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. శనివారం మండలంలోని ఇనుమెళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని జీవీ ప్రారంభించారు. పశువులకు అవసరమైన ఉచిత మందులను పంపిణీ చేయడంతో పాటు పశు వైద్యశిబిరాలకు సంబంధించిన గోడప్రతులను ఆయన ఆవిష్కరించారు. పాడి రైతులకు పశువుల వ్యాధి నిరోధకత కోసం అవసరమైన మందులను,విటమిన్ టానిక్కులను స్వయంగా అందజేశారు. పశువైద్య సేవలపై గ్రామస్థులకు అవగాహన కల్పించేలా రూపొందించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు,పశువైద్యశాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు పాలన పట్ల అన్ని వర్గాల నుంచి సంతృప్తి: చీఫ్‌విప్ జీ.వీ

ఈపూరు,జనవరి31,ప్రభాతవార్త: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు అన్నారు. శనివారం మండలంలోని ఇనుమెళ్ల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్వయంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి వారికి పెన్షన్లు అందజేశారు. ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,వినుకొండ నియోజకవర్గంలో చేపడుతన్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. గత వైకాపా పాలనలో అర్హులైన పేదలకు ఎటువంటి పథకాలు అందలేదన్నారు. కేవలం వైకాపా నాయకులు సిఫార్సు చేసిన వారికి మాత్రమే అందజేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో ఎటువంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అవినీతికి తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు పాలన పట్ల రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికే తీసుకురావచ్చని ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పింఛన్లు అందుకున్న లబ్ధిదారులు ఈ సందర్భంగా జీ.వీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## చెకురుపాలెంలో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్

అచ్చంపేట, జనవరి 31చ (ప్రభాతవార్త): అచ్చంపేట మండలంలోని చెరుకుంపాలెం గ్రామంలో ఈరోజు తెల్లవారుజామున 6 గంటల సమయంలో పోలీసులు విస్తృత స్థాయిలో కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు అనుమానితుల కదలికలపై నిఘా ఉంచడమే ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం సత్తెనపల్లి సబ్‌డివిజన్ పోలీసు అధికారి హనుమంతరావు పర్యవేక్షణలో సబ్‌డివిజన్ పరిధిలోని పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమాన్ని అచ్చంపేట పోలీస్ స్టేషన్ నిర్వహించగా, స్టేషన్ హౌస్ ఆఫీసర్ పోలూరి శ్రీనివాసరావు ప్రత్యక్ష పర్యవేక్షణ చేశారు.ఇక చేకురుపాలెం గ్రామంలో పోలీసులు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడిన డీఎస్పీ హనుమంతరావు, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని గట్టిగా హెచ్చరించారు. ప్రజలు పోలీసులకు సహకరించి తమ ప్రాంతాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు తోడ్పడాలని కోరారు.



## 'అంబటి' వ్యాఖ్యలను ఖండించిన ఎమ్మెల్యే 'భాష్యం'

పెదకూరపాడు, జనవరి 31, ప్రభాతవార్త: మాజీ మంత్రి వైకాపా నేతఅంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తీవ్రంగా ఖండించారు.నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలకు, సమాజంలో మహిళల గౌరవానికి భంగం కలిగించేలా మాట్లాడటం వైసీపీ నాయకుల దురహంకారాన్ని మరోసారి బయటపెట్టిందన్నారు. మాజీ మంత్రి స్థాయిలో ఉండి దిగజారిన భాషను ఉపయోగించడం పూర్తిగా ఖండనీయం అని పేర్కొన్నారు. మాజీ ముఖ్య మంత్రి జగన్ మీకు నేర్పిన సంస్కారం ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి వ్యాఖ్యలు వైసీపీ నాయకుల రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు వ్యవస్థలను దుర్వినియోగం చేసిన వైసీపీ నేతలు, ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చాక నోరు అదుపులో లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అంబటి రాంబాబుపై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఒకసారి చట్టపరమైన చర్యలు కఠినంగా తీసుకుంటే, ఇలాంటి బూతులు మాట్లాడే నేతలందరికీ బుద్ధి వస్తుందని స్పష్టం చేశారు.రాష్ట్రంలో శాంతి భద్రతలు, సామాజిక సమతుల్యత కాపాడాలంటే ఇలాంటి వ్యాఖ్యలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజలు కూడా వైసీపీ నాయకుల అసలు స్వరూపాన్ని గుర్తించాలన్నారు.



## రోగికి ఆర్థిక సహాయం అందజేత

**రేపల్లె, జనవరి 31, ప్రభాతవార్త:** పురపాలక సంఘంలోని 20వ వార్డుకు చెందిన జల్లి భాగ్యమ్మ అనారోగ్యంతో బాధపడుతున్నందున తెలుగుదేశం పార్టీ నాయకుడు పంతగాని ప్రేమలత ఛార్లెస్ ఈ విషయాన్ని రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకువెళ్ళగా రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని పంపించారు.వైద్య చికిత్స పొందుతున్న భాగ్యమ్మకు శనివారం పార్టీ నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు మేకా రామకృష్ణ,పార్టీ నాయకులు జి.వి.నాగేశ్వరరావు, జి.పి. రామారావు,దున్నా జయప్రద,కాళేపల్లి హారిక తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



## సకాలంలో స్పౌజ్ పించన్లు

**నిజాంపట్నం, జనవరి 31, ప్రభాతవార్త:** కుటుంబంలో పింఛన్ తీసుకునే కుటుంబ పెద్ద మరణించిన ఆ కుటుంబంలో పింఛన్ తీసుకునే అర్హత ఉన్న భార్యకు సకాలంలో పింఛన్ మంజూరు చేస్తామని ఎంపిడిఓ నాగలక్ష్మి తెలిపారు. శనివారం మండలంలోని ఆముదాల పల్లిలో గత నెలలో పింఛన్ తీసుకుంటూ మరణించిన దబ్బకూటి వెంకటేశ్వర్లు భార్య దబ్బకూటి లక్ష్మికి, న ర్రా వెంకటేశ్వర్లు భార్య నర్రా వెంకయ్యమ్మకు స్పౌజ్ పింఛన్‌లను సకాలంలో మంజూరు చేయించామని ఆమె తెలిపారు. దబ్బకూటి లక్ష్మికి, నర్రా వెంకయ్యమ్మకు పింఛన్‌లను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయలక్ష్మి, శ్రీనివాసరావు,నాగరాజు, నర్రా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పల్లెకోన ఉప్పుకాలువ రహదారి వంతెన ఆధునీకరణకు రూ.5కోట్లు మంజూరు : ఎమ్మెల్యే ఆనందబాబు

భట్టి ప్రోలు(రేపల్లె), జనవరి 31, ప్రభాతవార్త:రేపల్లె-భట్టిప్రోలు ప్రధాన రహదారి మార్గంలోని పల్లెకోన వద్ద బ్రిటీష్ కాలంనాటి ఉప్పుకాల్వ రహదారి వంతెన ఆధునీకరణ కోసం రూ.5 కోట్లు నిధులు మంజూరు చేయించినట్లు



వేమూరు నియోజకవర్గ శాసనసభ్యుడు నక్కా ఆనందబాబు వెల్లడించారు. శనివారం భట్టిప్రోలు మండలంలోని పల్లెకోనలో ఎన్టీ ఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నక్కా ఆనందబాబు మాట్లాడుతూ రహదారి వంతెన శిథిలావస్థకు చేరిన నేపథ్యంలో నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు.పేదలు, వృద్ధులు,వికలాంగులు బలహీన వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా పనిచేస్తున్నదని తెలిపారు.అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఖచ్చితంగా అందుతాయని ఆయన చెప్పారు.నేరుగా లబ్ధిదారులకే సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు .పేదల జీవితాలలో భరోసా కల్పించేందుకు ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పథకం పటిష్టవంతంగా అమలవుతున్నదని తెలిపారు.ప్రజలు కష్టాలలో ఉంటే ప్రభుత్వం తోడుగా ఉంటుందని ఆనందబాబు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ముగ్గురు లబ్ధిదారులకు రూ.3 లక్షల ముద్ర రుణాల మంజూరు పత్రాలను ఆనందబాబు పంపిణీ చేశారు.అలాగే డ్వాక్రా మహిళలకు సంబంధించి 2 గ్రూపులకు రూ.38 లక్షలు చెక్కులను పంపిణీ చేశారు.జలజీవన్ మిషన్ ద్వారా పైపు లైన్లకు అనుమతి పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు ఎంపిడివో ఎస్.వెంకటరమణ, వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ గొట్టిపాటి జయవెంకట పూర్ణకుమారి,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,పల్లెకోన మాజీ సర్పంచ్‌లు మండవ రామకోటేశ్వరరావు,రాయన ప్రసాదరావు, మాజీ ఎంపిపి వేజండ్ల సతీష్‌బాబు,వేజెండ్ల శ్రీరామప్రసాద్, రావూరి వరప్రసాద్,వేములపల్లి జగన్నాధరావు,డొక్కు శ్రీనివాసరావు,ఆదిన బసవపున్నయ్య, మద్దా చిన నాంచారయ్య, సోమశేఖరరావు,పర్చూరి శ్రీనివాసరావు,వై.శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, యానిమేటర్ రావూరి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ప్రభుత్వం

**0కర్లపాలెం,జనవరి30,ప్రభాతవార్త:** ప్రతి నెల ఒకటిన పేదలకు సంక్షేమ పథకాలు పంపిణీ చేస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ .వి. వినోద్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా అములు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఉదయం కర్లపాలెం



మండలం, నల్లమోతువారిపాలెం గ్రామ సచివాలయము 2 నందు ప్రారంభించి అనంతరం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల ఒకటిన పేదలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పంపిణీ చేస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరుగుతుందన్నారు. నిరుపేదలు వయసు నిండిన వారు సమాజంలో అందరిలాగా జీవించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లు పంపిణీ చేస్తుందన్నారు. వృద్ధాప్య పింఛన్ లబ్ధిదారురాలైన లేళ్ల యాన దమ్మ, ఐ. శంకర,సి.వెంకయమ్మ లకు కలెక్టర్ నేరుగా వారి ఇండ్ల వద్దకు వెళ్లి వితంతు పింఛన్, వృద్ధాప్య పింఛన్ అందజేశారు. లబ్ధిదారుల యోగక్షేమాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇస్తున్న పింఛన్ సొమ్ము ను ఎలా వినియోగించుకుంటున్నారనివారిని అడిగి తెలుసుకున్నారు. వెంకయమ్మ గుండె జబ్బుతో బాధపడుతూ ఆపరేషన్ చేయించుకోవాలని, చెప్పడంతో తక్షణమే వైద్యాధికారులను పిలిపించి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.శంకర తనకు సొంత ఇల్లు లేదని చెప్పడంతో ఇంటి స్థలం కేటాయించి, పి యం ఏఐవైఎఫ్ పథకం కింద ఇల్లు మంజూరు చేయాలని ఆదేశించారు.అంతకుముందు గ్రామం నందు నిర్వహించిన గ్రామసభ లో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి పిల్లలను బడికి పంపించి చదివించాలన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ ఈ గ్రామం నందు హెల్త్ క్లీనిక్ నిర్మాణం దశలో ఉందని దాన్ని పూర్తి చేయాలని మరియు గ్రామంలో ఉన్న గిరిజనులకు ఇండ్లు మంజూరు చేయాలని గ్రామంలోని విద్యుత్ స్తంభాలు శిథిలావస్థలో కూలిపోయే పరిస్థితిలో ఉన్నాయని వాటిని మార్చి కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టర్ వెంటనే స్పందించి మీరు చెప్పిన విషయాలను నోట్ చేసుకోవడం జరిగిందని అధికారులు పరిశీలించి ఈ గ్రామ సమస్యలను పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ గ్రామస్తులకు సూచించారు అనంతరం జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా గ్రామస్థాయిలో చేపడుతున్న గోకుల్ షెడ్ మరియు ఇంకుడు గుంతల నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రతి గ్రామంలోనూ ఇంకుడు గుంతలు ప్రతి కుటుంబం తవ్వుకునేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. ఈసందర్భంగా జిల్లాలోని 1730 సభ్యులకు శ్రీనిధి ద్వారా రూ. 15 కోట్ల,41 లక్షల మెగా చెక్కును జిల్లా కలెక్టర్ మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్ డి ఓ.పి. గ్లోరియా డిఆర్ డిఏ పి డి సింగయ్య, మండల ప్రత్యేక అధికారి మరియు జిల్లాపౌర సరఫరాల సంస్థ డి యం. శ్రీలక్ష్మి తహసిల్దార్,ఎంపిడిఓ,డిఆర్డీఏ, డ్వామా సిబ్బంది,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీనిధి ద్వారా రూ. 15 కోట్ల,41 లక్షల మెగా చెక్కు పంపిణీ



## మహాత్మ జ్యోతిబా పూలే స్మృతి వనానికి అనుబంధంగా బిసిల భవనాలు నిర్మించాలి

### -బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు

**రేపల్లె, జనవరి 31, ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని అమరావతిలో మహాత్మ జ్యోతిబా పూలే స్మృతి వనాన్ని 100 ఎకరాల విస్తీర్ణంలో వెనుకబడిన తరగతులకు చెందిన అన్ని విభాగాల



అనుబంధ బిసి భవనాలను దేశంలోనే ఆదర్శవంతమైన అద్భుత కట్టడాలుగా నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు కోరారు.శనివారం రేపల్లె పట్టణంలోని శారద ఐటిఐ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 4వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి బిసిల సమస్యలను తీసుకువెళ్తామని బిసి సంక్షేమ శాఖ మంత్రి,అధికారులు ప్రకటించిన నేపథ్యంలో బిసి భవనాల నిర్మాణాన్ని ధీటుగా పూర్తిచేయించేందుకు ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.ఎన్నో దశాబ్ధాలుగా బిసిల సంక్షేమం కోసం సంబంధిత మంత్రులకు, శాఖాధిపతులకు పలు డిమాండ్లను పరిష్కరించాలని వినతిపత్రాలను అందజేస్తూ అనేక ఉద్యమాలు నిర్వహించిన సంఘటనలను కేసన శంకరరావు గుర్తు చేశారు.ఎట్టకేలకు బిసిల సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించడం అభినందనీయమన్నారు.బిసి మంత్రి సవితమ్మ, అధికారులు బిసిల సమస్యల పరిష్కారానికి సంబంధించిన అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబుకు కూలంకుషంగా వెల్లడిస్తారని ఆయన చెప్పారు.బిసిల సంక్షేమం కోసం రూపొందించిన ప్రణాళికలు కార్యాచరణకు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రపంచ స్థాయి రాజధానిగా నిర్మిత మవుతున్న అమరావతిలో అభివృద్ధి తథ్య మన్నారు.జనాభాలో సగానికి పైగా ఉండి అనాదిగా ఉత్పత్తి కులాలుగా సమాజానికి వెన్నుదన్నుగా బిసిలు నిలిచారని ఆయన చెప్పారు.ప్రస్తుత కాలంలో బిసిలు అన్ని రంగాలలో వెనుకకు నెట్టబడ్డారని బిసిల సాధికారిత కోసం అమరావతి రాజధానిలో సమగ్రస్థానం కల్పించాల్సి న బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని కేసన శంకరరావు కోరారు.బిసిల సమగ్రాభివృద్ధితోనే కేంద్ర,రాష్ట్రాల అభివృద్ధి ముడిపడి ఉందని స్పష్టం చేశారు. అమరావతిలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సమావేశ మందిరాలు,వినోద,క్రీడా మందిరాలు, అన్నిరకాల స్టడీ సర్కిల్ భవనాలు ఒకే ప్రదేశంలో ఉండే విధంగా మహాత్మా జ్యోతిపూలే స్మృతి వనంకు అనుబంధంగా నిర్మిస్తే బిసి సమాజం హర్షిస్తుందని ఆయన వివరించారు.వీటి నిర్వహణ,పర్యవేక్షణ సులువై బిసిలలోని 139 కులాల వారికి ఉపయుక్తంగా ఉంటుందన్నారు. వివిధ జిల్లాల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం రాజధానికి వచ్చే బిసి సంఘాల,వాటి అనుబంధ కుల సంఘాల ప్రతినిధులను దృష్టిలో ఉంచుకొని బస,ఆహార ,విహార,వినోదాలన్నీ ఒకే చోట సక్రమంగా అమలు చేసేలా జిల్లాకొక వంద పడకల భవంతిని నిర్మిచాలని శంకరరావు సూచించారు. బిసిల ఆత్మబంధువుగా చంద్రబాబు నాయుడు చరిత్రపుటల్లో నిలవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సమావేశంలో రేపల్లె నియోజకవర్గ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన నాగమల్లేశ్వరరావు,ఉపాధ్యక్షుడు చెన్ను నాగమల్లేశ్వరరావు,శొంఠి సురేష్‌బాబు,కేసన ముక్తేశ్వరరావు,సురేష్ గౌడ్,కె.రవిబాబు,రౌతు వెంకటేశ్వరరావు,శారద ఐటిఐ కళాశాల కరస్పాండెంట్ బడుగు వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పించ్ఛన్లు పేదలకు వరం

**నిజాంపట్నం, జనవరి 31, ప్రభాతవార్త:** పేదల సంక్షేమం కోసం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని జడ్‌పిటిసి సభ్యుడు నర్రా సుబ్బయ్య అన్నారు. శనివారం ఆయన



నిజాంపట్నంలో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు బలహీనవర్గాల ప్రజలకు, వితంతువులకు, వికలాంగులకు, మత్స్యకారులకు, గీత కార్మికులకు అందజేస్తున్న ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు ఒక వరమన్నారు. పనిచేయలేక, పూట గడవని ఎందరో కూటమి ప్రభుత్వం అందించే పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నారని ఆయన తెలిపారు. పింఛన్ అందితేనే వారికి ఆ నెల గడుస్తుందన్నారు. 1వ తారీఖు ఆదివారం అయనందున ఒకరోజు ముందుగా పింఛన్లను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు, తెదెపా పట్టణ అధ్యక్షుడు ఖాదర్‌బాబు అలిఖాన్ ,నర్రా సుందరయ్య, రాధ, తదితరులు పాల్గొన్నారు. కొత్తపాలెంలో మండలపార్టీ అధ్యక్షుడు దండుప్రోలు వెంకటేశ్వరరావు పెన్షన్లు పంపిణీ చేశారు. మండలంలోని 15 పంచాయితీలలో తెదెపా, కూటమి నాయకులు, పంచాయితీరాజ్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పింఛన్లను పంపిణీ చేశారు.

## పెరిగిన బండ్లమ్మ ఆలయ హుండీ ఆదాయం

**పిట్టలవానిపాలెం,జనవరి31,ప్రభాతవార్త:** ప్రసిద్ధిగాంచిన చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న బగళాముఖీ బండ్లమ్మ అమ్మవారి ఆలయంలో ని 5 పర్మినెంట్ హుండీలను శనివారం ఉదయం 11 గంటల నుండి దేవాదాయ శాఖ ఉప కమిషనర్ వారి ఆదేశముల మేరకు బాపట్ల డివిజన్ గోపి పర్యవేక్షణలో ఆలయ పూజారులు ధర్మకర్తల మండలి సభ్యులు పోలీసు వారు భక్తుల సమక్షంలో ఓపెన్ చేసి లెక్కించారు. 110 రోజులకు గాను 6,46,975/ రూపాయలు ఆదాయముగా లభించినదని గతము కంటేరూ 1,56,760 రూపాయలు అధికంగా ఆదాయము లభించినదని దేవస్థానం ట్రస్టు బోర్డు ఛైర్మన్ కలకోట చక్రధర్ రెడ్డి తెలిపారు.ఈ లెక్కింపు కార్యక్రమంలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు పొన్నూరు మేనేజర్ నాగరాజు మరియు సిబ్బంది, చందోలు పోలీసు సిబ్బంది, ట్రస్టు బోర్డు సభ్యులు కేతరాజు పట్టాభిరామారావు, వక్కలగడ్డ ప్రసాదు, అన్నవరపు ఉషారాణి, ఎన్నికపల్లి వెంకటప్పయ్య, చౌడగుడి రాంబాబు మరియు కోదండరామ భక్త సమాజం భవనం వారి పాలెం వారు,శ్రీ వేంకటేశ్వర సేవా సంఘం రేపల్లె వారు దేవస్థానంఈ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారని ఆలయ ఈవో జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలియపరిచారు



## సామజిక పింఛ్ఛన్లను పంపిణీ చేసిన డివిజనల్ అభివృద్ధి అధికారి సిహెచ్ విజయలక్ష్మీ

**పిట్టలవానిపాలెం,జనవరి31,ప్రభాతవార్త:** పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం గ్రామ సచివాలయము డివిజనల్ అభివృద్ధి అధికారి, సి.హెచ్.విజయలక్ష్మీ పంపిణి చేశారు.ఈ పంపిణి కార్యక్రమములో పాల్గొని పింఛన్ లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా పించను దారులకు ప్రభుత్వము నుండి వచ్చు ఐవిఆర్ఎస్ కాల్స్ పై అవగాహన కల్పించారు. తదుపరి మండల పరిషత్ కార్యాలయము నందు జూమ్ మీటింగ్ ద్వారా అందరు పంచాయితీ కార్యదర్శులతో ఇంటి పన్నులు మరియు ఇతర పన్నులు వసూలు పై రివ్యూ చేసి త్వరితగతిన వసూలు పూర్తీ చేయవలసినదిగా ఆదేశించారు. ప్రస్తుతము సచివాలయ పరిదిలో జరుగుతున్న సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఎంపిడివో,డిప్యూటీఎంపిడివో, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతోపాటు విలువలు నేర్పుతాం

**నిజాంపట్నం, జనవరి 31, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు విద్యతోపాటు విలువలు నేర్పుతారని నిజాంపట్నం జడ్‌పి



ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివన్నారాయణ అన్నారు. శనివారం స్థానిక జడ్‌పి ఉన్నతపాఠశాలలో వార్షికోత్సవ దినోత్సవం నిర్వహించారు. 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అవగాహనతో చదివితే పరీక్షలు సులభంగా వ్రాయవచ్చన్నారు. క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన విద్యార్థులను ఆశీర్వదించారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలను జరిపించారు.

## జిల్లా గనులు,భూగర్భ శాస్త్ర అసిస్టెంట్ డైరెక్టర్‌గా జి. శ్రీనివాస్

**బాపట్ల, జనవరి30,ప్రభాతవార్త:** బాపట్ల జిల్లాకు నూతన జిల్లా గనులు భూగర్భ



శాస్త్ర అసిస్టెంట్ డైరెక్టర్‌గా జి. శ్రీనివాస్ నియ మితులయ్యా రు.ఈ సందర్భంగా జి. శ్రీనివాస్ బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్‌ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రస్తుతం పార్వతీపురం మన్యం జిల్లా గనులు మరియు భూగర్భ శాస్త్ర కార్యాలయంలోఅసిస్టెంట్ జియాలజిస్ట్ గా పనిచేస్తున్న ఆయన పదోన్నతి పై బాపట్ల జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపటారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధితో పాటు ఖనిజ వనరుల సంరక్షణ, అక్రమ తవ్వకాల నియంత్రణలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జి. శ్రీనివాస్ బాపట్లలోని డిఎం జిఓ కార్యాలయంలో విధులు చేపట్టారు.

## విద్యార్థి దశ నుంచే విద్యార్థులు రహదారి భద్రత పై అవగాహన పెంపొందించుకోవాలి : కలెక్టర్

**బాపట్ల,జనవరి30,ప్రభాతవార్త:** విద్యార్థి దశ నుంచే విద్యార్థులు రహదారి భద్రత పై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా రవాణా శాఖ అధ్వర్యంలో స్థానిక డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో రహదారి భద్రత పై నిర్వహించి న వ్యాస రచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శనివారం కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ అభినందించి సర్టిఫికేట్స్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే రహదారి భద్రత పై అవగాహన పెంచాల్సి న అవసరం ఉందన్నారు. దీని వలన విద్యార్థులు ప్రమాదాల బారిన పడకుండా తమను తాము రక్షించుకోవడం తో పాటుగా వారి తల్లి తండ్రులకు కూడా రహదారి భద్రత పట్ల అవగాహన కల్పించ గలుగుతారన్నారు. రోడ్డు ప్రమాదాల బారిన పడితే విద్యార్థులు మంచి భవిష్యత్తు ను కోల్పోతారని, రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రహదారి భద్రత పై నిర్వహించిన వ్యాస రచన లో ప్రతిభ కనబరిచిన ఎన్.స్నిగ్ధ(ప్రథమ స్థానం,9 వ తరగతి), కె.సౌందర్య (ద్వితీయ స్థానం, 9 వ తరగతి), బి. సింధు(తృతీయ స్థానం, 9 వ తరగతి)మరియు పి. దీక్షిత (కన్సోలేషన్ బహుమతి, 6 వ తరగతి) లను



కలెక్టర్ అభినందించి సర్టిఫికెట్ లను ప్రదానం చేశారు. రహదారి భద్రత లో సేవలందించిన మెడికల్ ఆఫీసర్ ఎ. నరేంద్ర కుమార్ మరియు సైకాలజిస్ట్ పి.శ్రీమన్నారాయణ లను కలెక్టర్ అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి టి.కె.పరంధామ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్.ప్రసన్న కుమారి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి. కిషోర్ బాబు, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట పద్మావతి మరియు అధ్యాపకురాలు ఎన్. శివ పార్వతి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభం మీడియా

ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభం అయిన మీడియా నిజ నిర్ధరణతో వాస్తవాలను మాత్రమే వెలుగులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సూచించారు. సి రాఘవాచారి మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జిల్లాలోని విలేకరులకు పునఃశ్చరణ తరగతులు




శనివారం స్థానిక కమ్మ జన సేవా సమితి కళ్యాణ మండపంలో నిర్వహించారు. కార్యక్రమాన్ని ఏపీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ముందుగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పాత్రికేయుడు ప్రశాంత్ రాజు చిత్ర పటం వద్ద పుష్ప గుచ్చాలను ఉంచి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాపట్ల జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ రూపొందించిన డైరీలను కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజాన్ని మేల్కొలిపి, మంచి విషయాలను ప్రజలకు తెలియజేసే బాధ్యత పాత్రికేయులపై ఉందన్నారు. నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడం వారికే సాధ్యమన్నారు. అకాడమీ నిర్వహించే ఈ శిక్షణ తరగతులు మంచి దృక్పథాన్ని, మీకు నూతన ఆలోచనలు నింపుతాయన్నారు. వృత్తి నైపుణ్యాలకు మెరుగులు దిద్దుతాయన్నారు. సామాజిక మాధ్యమాలతో సమాచారం క్షణాల్లో వ్యాపిస్తోందని, వేగంతో పాటు కచ్చితత్వమైన సమాచారం ప్రజలకు ఇస్తే విశ్వసనీయత పెరుగుతుందన్నారు. శిక్షణలతో మీరు నేర్చుకునే అంశాలలో అధికారిక సమాచార వనరుల వినియోగం, వృత్తి నైతికత రోజువారీ పనిలో నైపుణ్యత సాధించాలన్నారు. జర్నలిజం అంటే కేవలం వార్తలు రాయడం మాత్రమే కాదు కానీ ప్రజల విశ్వాసాన్ని సంపాదించడం అన్నారు. ఆ విశ్వాసం ఒక్కసారి పోతే తిరిగి తెచ్చుకోవడం చాలా కష్టం అని, బాధ్యతతో పనిచేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో వృత్తిలో నిమగ్న మై, పనిచేస్తున్న మీడియా ప్రతినిధులు మీ ప్రాణాలు, మీ కుటుంబం బాధ్యతను గమనించాలన్నారు. మీడియా ప్రతినిధులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐఏఎస్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి గడిచిన 10 ఏళ్లలో పాత్రికేయులు ఎంతో సహకారం అందించారని గుర్తు చేశారు. మీ నైపుణ్యాలను వృద్ధి చేసుకోవడానికి పునఃశ్చరణ శిక్షణలు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల హక్కులను గౌరవించడం, సౌభ్రాతృత్వం కాపాడటం వృత్తిలో భాగమేనన్నారు. ప్రజలకు సేవ చేయడానికి, వారి హక్కులు పరిరక్షించడానికే ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థానంగా నిలిచిందని ఆయన వివరించారు. శిక్షణ తరగతులతో మీ వృత్తి నైపుణ్యాలను మెరుగు పరుచు కోవాలని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు చెప్పారు. పాత్రికేయ వృత్తిలో ఉన్న వారందరికీ అక్రెడిటేషన్ కార్డులు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల మృతి చెందిన ప్రశాంత రాజు కుటుంబానికి ఉపాధి చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, విశాలాంధ్ర కార్యనిర్వాహక సంపాదకులు అజయ్ కుమార్, సీనియర్ పాత్రికేయులు విజయ్ కుమార్, శ్రీశైలం రమేష్, అన్నవరపు బ్రహ్మయ్య, పాల్గొన్నారు.

## ద్విచక్రవాహన దారులు ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించాలి

**బాపట్ల,జనవరి30,ప్రభాతవార్త:** ద్విచక్రవాహన దారులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్.పి, జి. రామాంజనేయులు అన్నారు. రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో శనివారం బాపట్ల కలెక్టర్ కార్యాలయం నుండి పాత



బస్టాండ్ వరకు హెల్మెట్లతో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్.పి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ గా టు వీలర్ నడిపేవారు దుర్మరణం పాలవుతున్నారన్నారు. హెల్మెట్ ప్రాణాపాయం నుండి కాపాడుతుందన్నారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తే ఖచ్చితంగా ప్రమాదాలను తగ్గించవచ్చున్నారు. యువత ఎక్కువగా ప్రమాదాల బారిన పడుతున్నారని రహదారి భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. కుటుంబ యజమాని రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఆకుటుంబం రోడ్డున పడుతుందని, అప్రమత్తతతో డ్రైవింగ్ చెయ్యాలన్నారు.అడిషనల్ ఎస్పీ హెల్మెట్ ధరించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి టి.కె.పరంధామ రెడ్డి, ఆర్.టి.సి .ఆర్.ఎం, సి.హెచ్.విమల , మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ డి.బి.వి. రంగా రావు, ఎన్. ప్రసన్న కుమారి, బి. రామ కృష్ణా రెడ్డి మరియు మందికి పైగా మోటార్ సైక్లిస్ట్ లు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

**చెరుకుపల్లి, జనవరి 31, ప్రభాతవార్త :** బాల్య వివాహాలను అరికట్టడం సమాజంలోని మన అందరి బాధ్యత అని చెరుకుపల్లి శివాలయం ప్రధాన అర్చకులు రావూరి రఘునాథ శర్మ అన్నారు. శనివారం చెరుకుపల్లి గ్రామంలోని ఏడు అంగనవాడి కేంద్రాల ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో శివాలయం ప్రధాన అర్చకులు రఘునాథ శర్మ మాట్లాడుతూ బాల్య వివాహాల కారణంగా చిన్నతనంలోని ఆరోగ్యకరమైన




సమస్యలతో పాటు మానసిక ఒత్తిడిలు కు గురవు తారని అన్నారు. అంతేకాకుండా బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని అటువంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే వాటిని ఖండించడమే కాకుండా స్థానికులు తక్షణమే అంగనవాడి ,పోలీస్, సంబంధిత శాఖలకు తెలియ పరచడం ద్వారా వాటిని త్వరితగతిన నిర్మూలించవచ్చునని అంగన్వాడి కార్యకర్తలు స్థానికులకు స్థానికులకు సూచించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ అన్నపురెడ్డి సాంబశివరావు, మల్లేశ్వరి, సిహెచ్ వెంకటేశ్వరమ్మ ,బి శైలజ, జి లక్ష్మీ తిరుపతమ్మ, జి నాగమణి, పి నిర్మలాదేవి, జి లెనినా,ఆశా కార్యకర్తలు ,స్థానికులు, పలువురు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటిస్తేనే ప్రాణ రక్షణ : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు వెస్ట్, జనవరి 31,ప్రభాతవార్త:** గుంటూరు కలెక్టరేట్ కార్యాలయం శంకరణ్ హాల్‌లో ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ - జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రజల




జీవితాలతో నేరుగా ముడిపడిన అత్యంత ముఖ్యమైన అంశమని తెలిపారు. రహదారి నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, కేవలం జరిమానాల భయంతో కాకుండా మన ప్రాణాల రక్షణ కోసమే హెల్మెట్, సీట్ బెల్ట్ వంటి నియమాలను పాటించాలని సూచించారు.పిల్లలకు పాఠశాల దశ నుంచే రహదారి సంకేతాలపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ పొందడం కోసం మాత్రమే నియమాలు నేర్చుకోవడం కాకుండా, రోజువారీ జీవితంలో వాటిని అనుసరించడమే అసలైన అవగాహన అని స్పష్టం చేశారు. భారతదేశంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్న విషయాన్ని గుర్తుచేస్తూ, దీనికి ప్రధాన కారణం నియమాలను నిర్లక్ష్యం చేయడమేనని అన్నారు. ఇతర దేశాలు అభివృద్ధిలో ముందంజలో ఉండటానికి అక్కడ ప్రజలు నియమాలను క్రమశిక్షణతో పాటించడమే ప్రధాన కారణమని వివరించారు. రవాణా శాఖ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు కఠినంగా వ్యవహరిస్తేనే యువతలో మార్పు వస్తుందని, జరిమానా విధానం భయంకోసం కాకుండా బాధ్యత పెంచేందుకు ఉపయోగపడాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు.పశ్చిమ నియోజకవర్గంలో రేసింగ్ కారణంగా జరిగిన ప్రమాదాలను అరికట్టేందుకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని, ప్రజలు బాధ్యతగా వ్యవహరిస్తే ఇలాంటి చర్యలు అవసరం ఉండవని తెలిపారు.ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, ఫ్రీ లెఫ్ట్ మలుపు ప్రాంతాలను అడ్డుకోవద్దని, ట్రాఫిక్ రద్దీకి కారణం కాకూడదని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు.కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందిస్తూ, మహిళలు ధైర్యంగా వాహనాలు నడపాలని, ఎలాంటి అయోమయానికి లోనుకాకుండా నియమాలను పాటిస్తూ ముందుకెళ్లాలని ప్రోత్సహించారు.విద్యార్థులు మరియు యువత రహదారి భద్రతపై పూర్తి అవగాహనతో ఉండాలని, బాధ్యతతో ప్రవర్తించి సురక్షిత సమాజ నిర్మాణానికి తోడ్పడాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు.

# కెఎల్‌యులో మానసిక ఆరోగ్య అవగాహన సదస్సు

తాడేపల్లి,జనవరి 31,ప్రభాతవార్త : కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో మానసిక ఆరోగ్య అవగాహన సదస్సును కెఎల్ అకడమిక్ స్టాఫ్ కాలేజ్,వాల్యూ ఎడ్యుకేషన్ సెల్ సంయుక్తాధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐడబ్ల్యూసి జిల్లా 302-జీవన హెల్ప్‌లైన్ వ్యవస్థాపకురాలు డైరెక్టర్ అనిసా బేగం,విజయవాడ సన్‌రైజ్ హాస్పటల్ నెఫ్రాలజీ విభాగంలో క్లినికల్ అసిస్టెంట్,కౌన్సెలర్ డాక్టర్ తేజావతి యు.సి.హాజరయ్యారు.సదస్సును అకడమిక్ స్టాఫ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాధికారాణి చింతల ప్రారంబి., మాట్లాడుతూ మానసిక శ్రేయస్సు, ఒత్తిడి నిర్వహణ,భావోద్వేగ స్థితి



స్థాపకత, ఆరోగ్యకరమైన కుటుంబ సంబంధాల గురించి అధ్యాపకులకు అవగాహన కల్పించారు .ముఖ్యఅతిధి అనిసా బేగం మాట్లాడుతూ, వ్యక్తులు, కుటుంబాలకు ఉచిత మానసిక,సామాజిక ఆన్‌లైన్ కౌన్సిలింగ్ మద్దతును అందించే జీవన టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్ గురించి వివరించారు.డాక్టర్ తేజావతి యు.సి.ముఖ్యోపన్యాసం చేస్తూ మానసిక ఆరోగ్య అవగాహన,ఒత్తిడి నిర్వహణపై ప్రసంగించారు. కార్యక్రమానంతరం అతిథులను ఘనంగా సత్కరిం చారు.కార్యక్రమానికి అధ్యాపకుల నుండి ప్రోత్సా హకరమైన స్పందన లభించింది. కార్యక్రమంలో వర్సిటీ విసి డాక్టర్ జి.పార్ధసారధి వర్మ,ప్రొ విసిలు డాక్టర్ ఎ.వి.ఎస్.ప్రసాద్,డాక్టర్ ఎన్.వెంకట్‌రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, అకడమిక్ స్టాఫ్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ రాధిక రాణి చింతల,వాల్యూ ఎడ్యుకేషన్ సెల్ విభాగాధిపతి డాక్టర్ బి.పవన్‌కుమార్, అధ్యాపకులు హాజరయ్యారు.

# నిర్మల ఫార్మసీ కళాశాల్లో ఉన్నత భారత్ అభియాన్

**తాడేపల్లి,జనవరి 31,ప్రభాతవార్త :** ఉన్నత భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళగిరి నిర్మల ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో శనివారం దుగ్గిరాల మండలంలో 4వ రోజు చిలువూరు గ్రామంలో విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని యుబిఏ సెల్,జాతీయ సేవా పథకం సంయుక్తంగా నిర్వహించారు.గ్రామసర్వే ప్రారంభ కార్యక్రమానికి చిలువూరు గ్రామ సెక్రటరీ మొగిలి శరత్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సర్వే మార్గదర్శకాలు,సూచనలు చేసి సర్వే టీమ్‌కు జెండా ఊపి ప్రారంభించారు.అదేవిధంగా గ్రామ సర్పంచ్ చిలువూరు మాణిక్యం,గ్రామపార్టీ ప్రెసిడెంట్ తోటకూరి సీతారామయ్య,మండల పరిషత్ ప్రెసిడెంట్ షేక్ జబీనా,ఎంపిటిసి చిలువూరు మరియ రోజమ్మ,ఎక్స్ జెడ్ పిటిసి యేళ్ళ జయలక్ష్మీ,గ్రామ టిడిపి నాయకులు యడ్ల రామారావు,షేక్ నిజాముద్దీన్,చిలువూరు శేషగిరి,పినపాటి కరుణాకర్,మేళం ఆనంద్,పేరూరి సత్యనారాయణ,స్వర్ణ గ్రామ సిబ్బంది,తదితర




గ్రామపెద్దలు,విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.యుబిఏ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ రేఖా నరేష్‌బాబు ఉన్నత భారత్ అభియాన్ కార్యక్రమ లక్ష్యాలను తెలిపారు.బాలబాలికలకు పరిసరాల పరిశుభ్రత,ఆరోగ్యం,జీవిత లక్ష్యాలు అనే అంశాలపై అవగాహన కల్పించి విద్యార్థులను ఉత్సాహ పరిచినందుకు పాఠశాల హెచ్‌ఎం డి.సత్యనారాయణ,నిర్మల ఫార్మసీ కళాశాల విద్యార్థులను ప్రశంసించారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కృష్ణవేణి,స్టూడెంట్స్ కోఆర్డినేటర్స్ జి హర్షవర్ధన్,భార్గవి,జెస్సీ,ఎం.హరినాథ్,సిహెచ్ నాగేశ్వరరావు,ఎం.రవి లు పాల్గొని స్టూడెంట్స్ టీమ్స్‌కు బాధ్యత వహించారు.

# సమస్యలు గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్ళిన జవహర్ లాల్ నెహ్రూ బాలల పార్లమెంట్ సభ్యులు

**తాడేపల్లి,జనవరి 31,ప్రభాతవార్త :** గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్టు అధ్వర్యంలో తాడేపల్లి మండలం చిర్రావూరు గ్రామంలోని



జవహర్‌లాల్ నెహ్రూ బాలల పార్లమెంట్ గ్రూప్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పిల్లలు చర్చించి గ్రామ పంచాయితీ సహాయ కార్యదర్శి అడ్మిన్ బాబు కి వినతిపత్రం అందజేశారు.ముఖ్యంగా గ్రామంలో దోమలు విపరీతంగా ఉన్నందున కనీసం వారానికి ఒకసారైనా ఫాగింగ్ చేయాలని,మురుగు కాల్వల పూడిక తొలగించి బ్లీచింగ్ చల్లించాలని వినతిపత్రం ద్వారా కోరారు.పిల్లలకు ఈలాంటి మంచి విషయాలు నేర్పించి సమాజం పట్ల గౌరవం కలిగించేలా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారిలో ధైర్యం,నాయకత్వ లక్షణాలు పెంపొందించడం చాలా గొప్ప విషయమని,గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ సేవలను చిర్రావూరు గ్రామస్థులు అభినందించారు.ఈ విషయాన్ని శానిటరీ ఇన్‌స్పెక్టర్ కి పంపిస్తామని అడ్మిన్ బాబు అన్నారు.కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ సిబ్బంది అత్తోట పోతురాజు,జవహర్‌లాల్ నెహ్రూ బాలల పార్లమెంట్ పిల్లలు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని పూజలు చేసిన బలసాని

**వట్టిచెరుకూరు, జనవరి 31, ప్రభాతవార్త :** కూటమి నేతలకు మంచిబుద్ధి ప్రసాదించాలని కోరుతూ గుంటూరు రూరల్ మండలం, నల్లపాడు గ్రామ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ తన పార్టీ నేతలతో కలిసి శనివారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బలసాని మాట్లాడుతూ..తిరుపతి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు కూటమి నేతలు చేస్తున్న విషప్రచారం పూర్తిగా అసత్యమని వివరించారు. కోట్లాదిమంది భక్తుల ఆరాధ్యంగా భావించే వెంకటేశ్వర స్వామి ప్రసాదం గురించి కూటమి నేతలు నోటికొచ్చినట్లు మాట్లాడటం వారి వివేకానికే నిదర్శనం అన్నారు. రాజకీయాల కోసం కులాలను, మతాలను, దేవుడుని కూడా వాడుకొని జంతువుల కొవ్వు కలిసిందని దిగజారుడు మాటలు



మాట్లాడటం మంచిది కాదని విమర్శించారు. కూటమి నేతలు చేసే ఈ విష ప్రచారాన్ని ప్రజలంతా గమనిస్తున్నారని చెప్పారు. ఈ విషయం సిబిఐ సుప్రీంకోర్టుకు సమర్పించిన చార్జీషీట్‌లో కూడా స్పష్టంచేయడం జరిగిందని వెల్లడించారు. కోర్టులో నిజాలు తెలిసినప్పటికీ కూటమి నేతలు ఇంకా అసత్య ప్రచారాలతో భక్తుల మనోభావాలను గాయ పరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూటమి నేతలు నిజనిజాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై అసత్య ప్రచారాలు మానుకోకపోతే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోను, 2029లో జరిగే శాసనసభ ఎన్నికల్లోను వైసీపీ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ప్రారంభంలో దేవాలయం వద్ద పార్టీ నేతలు, కార్యకర్తలు వైసిపి పార్టీకి అనుకూలంగా, కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా దిక్కులు పిక్కటిల్లేటట్లు నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఐదు మండలాల వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ గ్రామాల వైసీపీ పార్టీ అధ్యక్షులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మండలంలో 88.5శాతం పించ్ఛన్లు పంపిణీ

**వట్టిచెరుకూరు, జనవరి 31, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆదేశానుసారం మండలంలో శనివారం 88.5శాతం పింఛన్లు పంపిణీ పూర్తి చేసినట్లు ఎంపీడీవో రమేష్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ..సామాజిక పింఛన్ పంపిణీ దారులకు ఫిబ్రవరి ఒకటవ తేదీ ఆదివారం రావడంతో జనవరి



31వ తేదీన లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఉదయం 7 గంటలు నుంచి గ్రామ సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లను అందించారని చెప్పారు. జనవరి నెలకు గాను మండలంలో 6845 మంది పింఛన్ దారులకు గాను 6048 మందికి పింఛన్లు అందజేయడం జరిగిందన్నారు. మొదటిరోజు 88.5శాతం పింఛన్లు పంపిణీ పూర్తిచేసి సంబంధిత సమాచారాన్ని ఉన్నతాధికారులకు అందించడం జరిగిందని వివరించారు. నేడు పింఛన్ తీసుకుని వారు ఫిబ్రవరి రెండవ తేదీన సచివాలయ సిబ్బంది నుండి వారి పింఛన్ ను తీసుకోవచ్చని తెలియజేశారు. ముట్లూరు2 సచివాలయంలో 755 మంది లబ్ధిదారులకు గాను 652 మందికి పింఛన్లు అందించగా ఇంకా 103 మంది మిగిలి ఉన్నారని, అలాగే అనంతవరప్పాడు సచివాలయంలో 590 మంది లబ్ధిదారులకు గాను 484 మంది కి పింఛన్లు అందజేయడం జరిగిందని ఇంకా 106 మంది లబ్ధిదారులు వారి పెన్షన్లు తీసుకోలేదని వివరించారు. పింఛన్ తీసుకొని వారందరికీ సోమవారం పింఛన్లు అందిస్తామని తెలియజేశారు. పింఛన్ల పంపిణీలో భాగంగా శనివారం వింజనంపాడు, చమళ్ళమూడి, కాట్రపాడు గ్రామాలలో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందించినట్లు చెప్పారు. ప్రభుత్వం అందించే పింఛన్లను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. కుటుంబంలో పెన్షన్ పొందుతున్న వ్యక్తి మరణించిన సందర్భంలో స్పౌజ్ పెన్షన్ ను ప్రభుత్వం అందిస్తూ వారి కుటుంబాలకు అండగా నిలుస్తుందని వివరించారు. కార్యక్రమంలో వింజనంపాడు పంచాయతీ సెక్రెటరీ బి.లక్ష్మీశారద, ఏఎన్ఎం వరగాని శిరీష, ప్రత్తి పాడు మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు నార్నె బాబు, పొందూరు తిరుపతయ్య, ముత్తుకూరి శివమ్మ, ముప్పరాజు నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

# అవగాహన...లో మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమం

**గుంటూరు కల్చరల్,జనవరి 31,ప్రభాతవార్త :** సత్యమే దేవుడని నమ్మిన మహామనిషి మహాత్మా గాంధీ అని,20వ శతాబ్ది రాజకీయ నాయకుల్లో అత్యధికంగా మానవాళిని ప్రభావితం చేసిన నాయకుడు గాంధీ అని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సభలో గాంధేయవాదులు,సంస్థ సభ్యులు నివాళులర్పించారు.అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సంకుచిత భావాలను వీడి గాంధీ చూపిన బాటలో నడుద్దాం అంటూ సంస్థ సభ్యులు ప్రతినబూనారు.కార్యక్రమంలో గాంధేయవాది,యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్ మాట్లాడుతూ మనదేశపు భిన్నత్వంలోని ఏకత్వాన్ని మనసా వాచా కర్మణా నమ్మి ప్రజల మధ్య వైషమ్యాలు లేని సమైక్య భారతావనిని కలగన్న దార్శనికుడు గాంధీ అన్నారు.

# 1వ తేదీ వచ్చిందంటే పించ్ఛన్ దారుల ముఖాల్లో చిరునవ్వులే

**వట్టిచెరుకూరు, జనవరి 31, ప్రభాతవార్త:** ఒకటో తేదీ వచ్చిందంటే అవ్వ తాతలు, వితంతువులు, దివ్యాంగుల ముఖాల్లో చిరునవ్వులు కనిపిస్తున్నాయని ప్రత్తిపాడు శాసనసభ్యులు, జిల్లా మాజీ కలెక్టర్, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు పేర్కొన్నారు. గుంటూరు రూరల్ మండలం పరిధిలోని తారకరామనగర్ లో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు శాసనసభ్యులు రామాంజనేయులు పాల్గొని స్వయంగా లబ్ధిదారుల దగ్గరికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందించారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రజలకు సంక్షేమాన్ని మరియు అభివృద్ధిని కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రతి నెల ఒకటో తేదీన అన్ని రకాల పెన్షన్లను అందిస్తున్నామని చెప్పారు. ఈసారి ఫిబ్రవరి ఒకటవ తేదీ ఆదివారం రావడంతో ఒకరోజు ముందుగానే అనగా జనవరి 31వ తేదీన అర్హులైన లబ్ధిదారులకు ఉదయం 6 గంటల నుంచే సచివాలయ సిబ్బందితో పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.రాష్ట్రంలో కొత్తగా మంజూరైన 7,994 పింఛన్లతో కలిపి మొత్తం 62.94 లక్షల మందికి గానూ రూ.2,731 కోట్లను ఎన్డీఏ ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు.ముఖ్యమంత్రి చంద్రబాబు



నాయుడు పెద్దదిక్కుగా తమకు అండగా నిలుస్తున్నారని ప్రతి ఒక్కరు రెండు చేతులెత్తి నమస్కరిస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని వివరించారు.కుటుంబంలో పెన్షన్లను పొందుతున్న వ్యక్తి మరణించిన సందర్భాల్లో, స్పౌస్ పెన్షన్లను అందిస్తూ వారి కుటుంబాలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ భీమినేని వందనాదేవి ప్రత్తిపాడు వైసీపీ సమన్వయకర్త కొరపాటి నాగేశ్వరరావు, గుంటూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు కల్లూరి శ్రీనివాసరావు, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు, కార్పొరేటర్లు, మహిళలు, స్థానిక ప్రజలు, పాల్గొన్నారు.

# వివిఐటియులో " 5జి నెట్ వర్క్ మరియు కెరీర్ అవకాశాలు " పై సదస్సు

**గుంటూరు విద్య జనవరి 31 ప్రభాతవార్త**

వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్శిటిలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ మరియు ఐఈటిఈ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు " 5జి నెట్ వర్క్ మరియు కెరీర్ అవకాశాల పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా బెంగళూరుకు చెందిన నానోసెల్ నెట్ వర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ బి. దేవదాస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బి. దేవదాస్



విద్యార్థులకు 5జి నెట్ వర్క్ , ఆధునిక వైర్లెస్ కమ్యూనికేషన్ సాంకేతికత మరియు కెరీర్ అవకాశాలపై వివరించారు. 5జి నెట్ వర్క్ గరిష్ట డేటా వేగం తక్కువ జాప్యంతో సేవలు అందిస్తుందని తెలిపారు. 4జితో పోలిస్తే గణనీయమైన వేగవంతమైన డౌన్లోడ్ అప్లోడ్ అందిస్తుందని వివరించారు. స్మార్ట్ సిటీ మరియు ఐఓటి, పారిశ్రామిక ఆటోమేషన్, టెలీ మెడిసిన్, అడ్వాన్స్డ్ మీడియా రంగాలలో 5జి వినియోగం అధికంగా ఉందని పేర్కొన్నారు. 5జి నెట్వర్క్ ఇంజనీరింగ్ నందు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, సైబర్ సెక్యూరిటీలలో నిపుణులకు అధిక డిమాండ్ ఉందని పరిశ్రమల అవకాశాలకు తగ్గట్టు విద్యార్థులు సన్నద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిఐటియూ రిజిస్ట్రార్ డా॥ వై. మల్లికార్జునరెడ్డి, ఈ.సి. ఈ విభాగాధిపతి డా++ ఎమ్.వై. భానుమూర్తి, ప్లేస్మెంట్ డైరెక్టర్ ఏ. వెంకటేష్ మరియు ప్లేస్మెంట్ బృందం పాల్గొన్నారు.

# ప్రజ్ఞ చక్రనాగ్‌కు ప్రతిష్టాత్మక పురస్కారం

**గుంటూరు విద్య జనవరి 31 ప్రభాతవార్త**

స్థానిక నగరంపాలెం ప్రజ్ఞ విద్యా సంస్థ కరస్పాండెంట్ నాయుడు చక్ర నాగ్ విద్యారంగంలో విశేష కృషి చేసినందుకు కాను ప్రతిష్టాత్మక టైమ్స్ ఆఫ్ ఇండియా అవార్డు పంజాబ్ గవర్నర్ గులాబ్చాంద్ కటారియా చేతుల మీదుగా అందుకున్నారు. నేషనల్ స్కూల్ లీడర్స్ సమ్మిట్ 2026 వార్షిక సమావేశం చండీగఢ్ లో జరిగిన సందర్భంగా నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు



కులభూషణ్ శర్మ అపోస్మ రాష్ట్ర అధ్యక్షులు తులసి విష్ణు ప్రసాద్ అన్ని రాష్ట్రాలలోని ప్రముఖ విద్యా సంస్థల అధినేతల సమక్షంలో నాయుడు చక్ర నాగ్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా చక్ర నాగ్ మాట్లాడుతూ పేద మధ్య తరగతి విద్యార్థుల కోసం పాఠశాల స్థాపించి గత రెండున్నర దశాబ్దాలుగా తాను చేస్తున్న సేవలను జాతీయస్థాయిలో గుర్తించటం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఈ అవార్డును తన పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులకు అంకితమిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. చక్ర నాగ్ కు జిల్లా అపుస్మ నాయకులు నాయుడు కోటేశ్వరరావు, కెనడి శ్రీకాంత్, కన్నా మాస్టర్, మస్తాన్ రావు మహమ్మద్ మున్నా, కాటూరి వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, సంతన్ కుమార్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు

# సీఎం పై అంబటి చేసి అసభ్యకర దూషణల్ని ఖండిస్తున్నాం

## జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి

**గుంటూరు కల్చరల్,జనవరి 31,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పై మాజీమంత్రి,వైసీపీ గుంటూరు జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు అసభ్యకర పదజాలంతో దూషించడాన్ని జనసేన పార్టీ ఖండిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ఎపి ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.రాజ్యాంగ బద్ధమైన సీఎం పదవిలో ఉన్న వ్యక్తిపై అంబటి బూతులు తిట్టడం పై వైసీపీ పార్టీ నీచ సంస్కృతికి నిదర్శన మన్నారు.హిందువులు పవిత్ర క్షేత్రమైన తిరుమల తిరుపతి శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగించి హిందువుల మనోభావాలతో వైసీపీ ఆడుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత వైసీపీ ప్రభుత్వ హాయాంలో హిందూ దేవాలయాలపై జరిగినన్ని దాడులు దేశ చరిత్రలో ఎన్నడూ జరగలేదన్నారు. వైసీపీ గత ఐదేళ్ళ రాక్షస పాలనలో రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలను అణచివేసేలా ప్రతీకార చర్యలకు పాల్పడడమే కాకుండా టిడిపి,జనసేన,బిజెపి పార్టీలపై దాడులుచేసి అక్రమ కేసులతో నేతలను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురిచేసిందని గుర్తు చేశారు.వైసీపీ అరాచక పాలనతో విసిగి వేశారిన రాష్ట్ర ప్రజానీకం ఆ పార్టీకి గుణపాఠం చెప్పెలా



11సీట్లకే పరిమితం చేసినా ఆ పార్టీ నేతల్లో ఎటువంటి మార్పు రాలేదని విమర్శించారు.దాడులు చేసే విష సంస్కృతీ ఉన్న వైసీపీ ని బంగాళాఖాతంలో కలిపే వరకు రాష్ట్రం అభివృద్ధి కాదని ఆవేదన వ్యక్తం చేశారు.కూటమి సర్కార్ రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తుంటే అభివృద్ధిని అడ్డుకునేలా వైసీపీ మెలాలడ్డుతుందన్నారు.ఏది ఏమైనా వైసీపీ నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు పై చేసిన అసభ్యకర విమర్శలు ఎట్టి పరిస్థితుల్లో ఆమోదయోగ్యం కాదని స్పష్టంచేశారు.

# కేబినెట్లో సినీపరిశ్రమ అభివృద్ధి మాయం!

**గుంటూరు విద్య, జనవరి 31 ప్రభాతవార్త : :** ఫిబ్రవరి 3 న జరుగుతున్న రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ఆంధ్రలో సినీపరిశ్రమ అభివృద్ధిపై విధి విధానాలను ప్రకటిన్చాల్సిందిగా మూవీ ఆర్టిస్టు అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్ (మా ఎపి) వ్యవస్థాపకులు, సినీదర్శకుడు దిలీప్ రాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక అరండల్ పేటలోని ఒక హోటల్లో శనివారం జరిగిన ఖిమా ఎపిఖి కార్యవర్గ సభ్యుల సమావేశంలో మాట్లాడుతూ 2024 జూన్ 24 న ప్రస్తుత ప్రభుత్వం తొలి కేబినెట్ సమావేశం నిర్వహించినప్పటినుండి నేటివరకు ఆంధ్రప్రదేశ్ లో సినీపరిశ్రమ అభివృద్ధిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు. సమావేశానికి దర్శకుడు అచ్చన శ్రీనివాస యాదవ్ అధ్యక్షత వహించారు.రాష్ట్రంలో సినీపరిశ్రమ అభివృద్ధి గురించి ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయకపోవడం వెనకున్న ఆంతర్యమేంటని ఆయన ప్రశ్నించారు. ఇప్పటివరకు షుమారుగా జరిగిన 40 కేబినెట్ సమావేశాల్లో ఎపి లో షూటింగ్‌లు జరుపుకోడానికి తగిన మౌళిక సాదుపాయాల కల్పనపై ప్రభుత్వం ఎలాంటి రూట్ మేప్ ని విడుదల చేయకపోవడం దురదృష్టకరమని దిలీప్ రాజా వాపోయారు.2024 జూన్ 12 న ముఖ్యమంత్రిగా నారా చంద్ర బాబు నాయుడు ప్రమాణ స్వీకార్ర చేసినప్పటి నుండి సినిమాటోగ్రఫీ మంత్రిగా నియమితులైన కందుల దుర్గేష్ ఇప్పటి వరకు నిలిచిపోయిన నంది అవార్డుల గురించి ఎందుకు జాప్యం చేస్తున్నారో రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలన్నారు. తెలంగాణలో నంది అవార్డుల స్థానంలో గద్దర్ పేరుతో అవార్డులను ఇప్పటికే అందజేయగా రాష్ట్ర ప్రభుత్వం మోనం వహించటం చూస్తుంటే నిరక్ష్యమ్మే సమాధానంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 3 వేల రూపాయలనుండి 4 వేలుకు పెన్షన్ పెంచ్చడ, ల్యాండ్ టైటిలింగ్ చ్నట్ట రద్దు,16,347 టీచర్ ఉద్యోగాల నియామకం లాంటి ప్రజా ప్రయోజనాల ను యుద్ధప్రాతిపదికన అమలు చేసినట్లే ఆంధ్ర ప్రదేశ్ లో సినీపరిశ్రమ అభివృద్ధిపై సత్వరమే చర్యలు తీసుకోవాల్సిందిగా ముఖ్య మంత్రికి దిలీప్ రాజా మనవి చేశారు.ఈ మేరకు ప్రభుత్వానికి తీర్మానాన్ని పంపారు.సమావేశంలో మా ఏపిఖి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# అంబటి వ్యాఖ్యాలను తీవ్రంగా ఖండించిన గుంటూరు తూర్పుఎమ్మెల్యే, కూటమి నాయకులు

**గుంటూరు వెస్ట్, జనవరి 31,ప్రభాతవార్త:** సభ్య సమాజంలో అంబటి రాంబాబు వ్యాఖ్యలను ఎవరూ సహించబోమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ ఛైర్మన్ నసీర్ అన్నారు. గుంటూరులో సీఎం చంద్రబాబు నాయుడుపై అంబటి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో గుంటూరు తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయం నుంచి ఎన్టీఆర్ ఐలాండ్ వరకు కూటమి నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ ఐలాండ్ సెంటర్ లో అంబటి రాంబాబు జగన్ దిష్టిబొమ్మలను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ నీచ సంస్కృతి కలిగిన అంబటి రాంబాబు విజనరీ లీడర్, సీఎం చంద్రబాబు నాయుడుపై నీచపు వ్యాఖ్యలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూల విషయంలో వైసీపీ ప్రభుత్వంలో కల్తీ జరుగుతుందనే విషయం తెలియడంతో అంబటి రాంబాబు రెచ్చిపోయారు. తమ అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై బూతు పురాణం అందుకోవడం దుర్మార్గమని ఎమ్మెల్యే నసీర్ మండిపడ్డారు. ఇలాంటి వ్యాఖ్యలు మరోసారి చేస్తే అంబటి రాంబాబుకు బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఇలాంటి నాయకులు రాజకీయాల్లో ఉండటాన్ని సమాజం సహించబోదని స్పష్టం చేశారు."ఒక్క చుక్క పాలు లేకుండా నెయ్యి తయారు చేసి ప్రజలను మోసం చేసిన ఘనత వైసీపీదే" అని వ్యాఖ్యానించారు.



సంబంధిత అంశంపై అధికారిక రిపోర్ట్ వచ్చాక కూడా అబద్ధాలు చెబుతూ తప్పుడు ప్రచారం చేయడం తగదని, ఇలాంటి దుష్ప్రచారాన్ని ఇకపై కట్టడి చేస్తామని హెచ్చరించారు. గత నాలుగు నెలలుగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు, వ్యక్తిగత దూషణలు చేస్తూ పిచ్చిపట్టినట్టుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసం? అని ప్రశ్నించారు.

# అర్హులయిన ప్రతి ఒక్కరికీ పించ్ఛన్లును అందిస్తున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం

**గుంటూరు వెస్ట్, జనవరి 31,ప్రభాతవార్త :** గుంటూరు నగరంలోని పశ్చిమ నియోజకవర్గం 34వ డివిజన్‌లో ఎన్టీఆర్ భరోసా కార్యక్రమం కింద పెన్షన్ల పంపిణీ శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి , గ్రామీణ అభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ , గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర , కమిషనర్ మయూర్ అశోక్ గారు పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 34వ డివిజన్ కోబాల్ట్ పేట ప్రాంతంలో పెన్షన్లను అందించడం జరిగిందని, గత ప్రభుత్వంలో కక్షపూరితంగా కొందరి పెన్షన్లు నిలిపివేశారని, అలాంటి వారికి కూడా కూటమి ప్రభుత్వం బాధ్యతగా పెన్షన్లు పునరుద్ధరించి అందజేస్తోందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. గత ఐదేళ్లుగా ఈ ప్రాంతంలో రోడ్లు, డ్రైన్లు, తాగునీటి వంటి మౌలిక సదుపాయాల కొరతతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని, ప్రస్తుతం వాటర్ సమస్యతో పాటు అనేక సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ దేశంలో మరే రాష్ట్రంలో లేనంతగా ఆంధ్రప్రదేశ్‌లో వితంతు, వృద్ధాప్య పెన్షన్లుగా నెలకు రూ.4,000లు, దివ్యాంగులకు రూ.6,000లు అందిస్తున్నామని, గుంటూరు వెస్ట్, ఈస్ట్, పత్తిపాడు నియోజకవర్గాల్లో కలిపి నెలకు సుమారు రూ.25 కోట్లను పెన్షన్ల రూపంలో ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంపై ఆర్థిక భారం ఉన్నప్పటికీ ప్రజలకు సహాయం చేయాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెన్షన్లను నిరంతరం అందిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు : మంత్రి నాదెండ్ల

**తెనాలి టౌన్ జనవరి 31(ప్రభాతవార్త):** రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలులో పూర్తి పారదర్శకం అవలంబిస్తున్నామని, స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.శనివారం తెనాలి పట్టణంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నాదెండ్ల మనోహర్.స్థానిక యడ్ల లింగయ్య కాలనీ, బాలాజీరావు పేటలో ర్వహించిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, నియోజకవర్గ వ్యాప్తంగా 35,136 మంది లబ్ధిదారులకు గానురూ. 15,03,37,500/ మొత్తంలో భాగంగాకొంతమంది లబ్ధిదారులకు నేడు పెన్షన్‌నునేరుగా అందజేసినమంత్రి మనోహర్. అనంతరం ఆయన మాట్లాడుతూ,



ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందేలాఅవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

**గ్యాస్ సిలిండర్ పంపిణీ:** యడ్ల లింగయ్య కాలనీలో దీపం-2.0 పథకం కింద నాలుగవ ఉచిత గ్యాస్ సిలిండర్ అందజేతపై లబ్ధిదారులకు వివరించి,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చిన స్థానిక శాసనసభ్యులు,రాష్ట్ర ఆహార,పౌరసరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ కెవి.గోపాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు, పలువురు ప్రభుత్వ అధికారులు,కౌన్సిలర్లు కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# లడ్డూ నెయ్యిలో కెమికల్స్ వినియోగం వాస్తవం : నాదెండ్ల

**తెనాలి టౌన్ జనవరి 31(ప్రభాతవార్త):** తిరుమల తిరుపతి దేవస్థానంలో గతంలో జరిగిన కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. శనివారం తన కార్యాలయంలో మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ, గత ఏడాది టీటీడీలో నెయ్యి సరఫరా పేరుతో జరిగిన కుంభకోణంపై లోతైన విచారణ జరగాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం దర్యాప్తుకు ఆదేశించిందన్నారు.సిట్‌పై నమ్మకం లేదంటూ వైఎస్సార్‌సీపీ నాయకులు సుప్రీంకోర్టును ఆశ్రయించగా, సుప్రీంకోర్టు ఈ కేసును సుమోటోగా పర్యవేక్షిస్తూ సీబీఐకి అప్పగించిందని మంత్రి గుర్తు చేశారు.ప్రస్తుతం చార్జ్ షీట్ దాఖలైన నేపథ్యంలో, "మాకు క్లీన్ షీట్ వచ్చిందని" అంటూ వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రజల్లో తప్పుడు అభిప్రాయం కలిగించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా, ఆర్థిక లబ్ధి కోసం సుమారు 60 లక్షల లీటర్ల నెయ్యి పేరుతో ఒక్క చుక్క నెయ్యి కూడా లేకుండా, గీ వాసన వచ్చేలా కెమికల్స్‌తో తయారు చేసిన పదార్థాన్ని లడ్డూలు, మహా ప్రసాదంలో వినియోగించారన్నారు.ఈ వ్యవహారంలో నాలుగు సంవత్సరాల కాలంలో సుమారు ..233 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని, ఇది దేశవ్యాప్తంగా మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచిందని అన్నారు.సీబీఐ సమర్పించిన నివేదికలో, శాంపిల్ సైజ్ చిన్నదిగా ఉండటం వల్ల కొన్ని అంశాలను పూర్తి స్థాయిలో నిర్ధారించలేక పోయినప్పటికీ, సరఫరా చేసిన పదార్థంలో అసలు "గీ" అనే పదార్థమే లేకుండా, కేవలం గీ వాసన వచ్చేలా కెమికల్స్ కలిపినట్లు నిర్ధారణకు వచ్చిందని మంత్రి తెలిపారు.ఈ దర్యాప్తు నివేదికపై ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగిందని, అందులో ఎక్కడా "క్లీన్ షీట్" అనే మాటకు ఎక్కడా లేదని స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీ నేతలు పండగలు చేసుకుంటూ రోడ్లపైకి వచ్చి ప్రభుత్వంపై దాడులు చేయడం సమాజానికి సిగ్గుచేటు అన్నారు.ప్రతిపక్ష నాయకులు తొందరపడి వ్యాఖ్యలు చేయకుండా, వాస్తవాలను పూర్తిగా తెలుసుకుని బాధ్యతాయు తంగా వ్యవహరించాలని సూచించారు.ప్రభుత్వం చిత్తశుద్ధితో, పారదర్శకంగా, కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరుపుతోందని, ఎంక్వైరీ నివేదికలు మరియు సీబీఐ రిపోర్టులు ప్రజల ముందుకు వచ్చినప్పుడు ప్రజలే నిజానిజాలు అర్థం చేసుకుంటారని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడడం మన అందరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు.

# హైద్రాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం : మంత్రి అనగాని సత్యప్రసాద్

**రేపల్లె, జనవరి 31, ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల ఆదరాభిమానాలను పొందడం ప్రశంసనీయమని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్స్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.శనివారం రేపల్లెలో ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత ప్రసాద్ మాట్లాడుతూ ఎన్టీరామారావు ఆశయాలను ట్రస్ట్ కొనసాగించడం అభినందనీయమన్నారు.బసవ తారకం క్యాన్సర్ వైద్యశాల ద్వారా ప్రజలు ఎన్నో ప్రయోజనాలను పొందుతున్నారని చెప్పారు.రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నారని తెలిపారు.ట్రస్ట్ ఛైర్మన్‌గా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి ప్రణాళికా బద్ధంగా ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సేవా కార్య క్రమాలను నిర్వహిస్తున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు.ఈ కార్యక్రమంలో అనగాని సత్యప్రసాద్ అభిమాన సంఘం రాష్ట్ర నాయకుడు కొండపల్లి



వెంకటేశ్వరరావు,రేపల్లె పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకా రామకృష్ణ,పొలిటికల్ ఎన్నికల కమిటీ అధ్యక్షుడు కుమారస్వామి,వేమూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకుడు యేమినేని సీతారాం,దాసరి నాంచారయ్య,నాగరాజు,తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో కోత పండుగ వేడుకలు

**వేమూరు జనవరి 31 (ప్రభాతవార్త) :** నియోజకవర్గంలో జనవరి పండుగ (కోత పండుగ)వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించబడుతున్న నేపథ్యంలో మాజీ



మంత్రి మరియు వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు ప్రత్యేక ప్రార్ధన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామం, వేమూరు మండలం వేమూరు గ్రామ మరియు జంపని గ్రామం ప్రాంతాలలోని చర్చిలలో నిర్వహించిన ప్రార్థనల్లో ఆయన హాజరై ప్రజలతో కలిసి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ జనవరి పండుగ అనేది రైతుల శ్రమకు ప్రతిఫలం అందించే పంటల పండుగ మాత్రమే కాకుండా సర్వమత సౌహార్దానికి ప్రతీక అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అన్ని మతాల ప్రజలు ఆనందంగా ఐక్యతతో పండుగలు జరుపుకోవడం మన సంస్కృతి గొప్పతనమని పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖశాంతులతో సమృద్ధిగా జీవించాలని, ఆకాంక్షిస్తూ పంటలు బాగుపడాలని దేవుని ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో స్థానిక చర్చి ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## -దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ సాంబిరెడ్డి

**కొల్లిపర, జనవరి 31 (ప్రభాతవార్త) :** పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ వంగా సాంబిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని వల్లభాపురంలో టిడిపి నాయకులతో కలిసి ఆయన ఇంటింటికి



తిరిగి పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ వృద్ధాప్యంలో పేద ప్రజలను ఆదుకోవడం కోసం రూ.2వేల నుంచి రూ.4వేల వరకు పెన్షన్లను పెంచిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. భారతదేశంలో పేదల సంక్షేమం గురించి ఆలోచించిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొట్టా శ్రీరాములురెడ్డి, ఆరిగ పూర్ణచంద్రారెడ్డి, వల్లభాపురం మరియదాసు, కొండా కృష్ణారెడ్డి, వల్లభాపురం జయరావు, పందిపాటి జోసఫ్, వల్లభాపురం కిషోర్, మండపాటి సుధాకర్, వల్లభాపురం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్‌ఎలు సమయపాలన పాటించాలి

## -తహశీల్దార్ సిద్దార్ధ

**కొల్లిపర, జనవరి 31 (ప్రభాతవార్త) :** వీఆర్‌ఎలు సమయపాలన పాటించాలని గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని తహశీల్దార్ సిద్దార్ధ అన్నారు.



శనివారం మండల కేంద్రం కొల్లిపర రెవెన్యూ కార్యాలయం వద్ద వీఆర్‌ఎలతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దార్ధ మాట్లాడుతూ వీఆర్‌ఎలు ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలన్నారు. సమావేశంలో ఎఎస్‌ఓ మనోహర్‌రెడ్డి, ఆర్ఐ వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# గౌరవ డాక్టరేట్ అందుకున్న పులివర్తి సోమయ్య

**కొల్లిపర, జనవరి 31 (ప్రభాతవార్త) :** బాపట్ల జిల్లా కొల్లూరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన ఎస్ఇన్‌ఫో కంప్యూటర్ ఎడ్యుకేషన్ అనేక మంది విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వడం గుర్తించి ఆ సంస్థ డైరెక్టర్ పులివర్తి సోమయ్యకు శనివారం తమిళనాడు రాష్ట్రంలోని హోసూర్‌లో ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ




రీసెర్చ్ యూనివర్శిటీ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గౌరవ డాక్టరేట్ అవార్డును అందజేశారు. పులివర్తి సోమయ్య 2000సంవత్సరంలో గ్రామీణ ప్రాంతమైన కొల్లూరులో ఎస్ఇన్‌ఫో కంప్యూటర్ విద్య సంస్థను ఏర్పాటు చేసి షుమారు 12వేల మంది విద్యార్థులకు కంప్యూటర్ రంగంలో విద్యను అందించారు. దీనిలోని భాగంగా షుమారు 8వేల మంది విద్యార్థులకు ఉచిత శిక్షణ అందించి ప్రభుత్వ సర్టిఫికేట్స్ అందజేశారు. ఈ సందర్భంగా డాక్టరేట్ అందుకున్న సోమయ్య మాట్లాడుతూ హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఫైలెట్ ప్రాజెక్టుగా ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం తీసుకుని అప్పట్లో అనేక మంది విద్యార్థులకు ఉచిత శిక్షణ మరియు సర్టిఫికెట్ ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా చేయడం జరిగిందన్నారు. అనేక స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఈ ప్రాంతం విద్యార్థులకు సాంకేతిక విద్యపై శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేయడం జరిగిందన్నారు. తన సంస్థలో శిక్షణ పొంది విద్యార్థులు తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ మరియు విదేశాల్లో ప్రైవేట్ ప్రభుత్వ రంగంలో ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. ఎస్ఇన్‌ఫో కంప్యూటర్ ఎడ్యుకేషన్ ద్వారా ఉచితంగా విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి సహకరించిన ఎన్టీఆర్ ట్రస్టు వారికి, ఇతర స్వచ్ఛంద సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ గౌరవ డాక్టరేట్ అవార్డు నాకు రావడం సంతోషంతో పాటు బాధ్యత కూడా పెంచిందన్నారు. సోమయ్యకు అవార్డు రావడం పట్ల కొల్లూరులోని పలు రకాలలోని వ్యక్తులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# పేకాట ఆడుతున్న4గురు వ్యక్తులు అరెస్టు

**కొల్లిపర, జనవరి 31 (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని కుంచవరం గ్రామం నుండి దుగ్గిరాల వెళ్ళే పంటల పొలాల్లో పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.7వేలు, ఒక ఆటో, ఒక బైక్ సీజ్ చేసినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. పారిపోయిన మరో నలుగురు మీద కూడా కేసు నమోదు చేయడం జరిగిందని చెప్పారు.

# కూటమి నాయకులకు మంచి బుద్ధి ప్రసాదించాలి

## మంగళగిరి సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి

**మంగళగిరి, జనవరి 31, ప్రభాతవార్త:** తిరుమల లడ్డు వ్యవహారంలో తెలుగుదేశం నాయకుల విష ప్రచారం చేయటాన్ని నిరసిస్తూ తెలుగుదేశం నాయకులకు మంచి బుద్ధి ప్రసాదించాలని గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని గుడిలో పూజలు నిర్వహించిన నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుదు హనుమంతరావు, మాజీ ఆప్కో చైర్మన్ చిల్లపల్లి మోహన్ రావు.పూజలు నిర్వహించే సమయంలో పోలీసులు గుడి లోపలికి వచ్చి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు మీద అతి ఉత్సాహం ప్రదర్శించారు. గుడిలో ఎవరు ఉండకూడదు నలుగురు మాత్రమే ఉండాలి అంటూ అందరినీ బయటకు వెళ్ళిపోమంటూ అనటంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎందుకు వెళ్లాలి గుడిలో దర్శనం చేసుకోవడానికి కూడా రాకూడదా అని ప్రశ్నించడంతో పోలీసులు అక్కడి నుండి పక్కకి వెళ్లిపోయారు.గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి గుడి బయట ప్రెస్ మీట్ నిర్వహించే సమయంలో కొంతమంది టీడీపీ నాయకులు బైక్ హారన్ మోగిస్తూ పెద్ద శబ్దాలు చేస్తూ ఇబ్బంది పెట్టాలని చూసారు. వాటిని లెక్క చేయకుండా సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి వాటిని లెక్కచేయకుండా మీడియా సమావేశం నిర్వహించారు. మా అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం.కూటమి ప్రభుత్వం చంద్రబాబు చేస్తున్న అసత్య ప్రచారాలు దేవుడు ప్రసాదాలపై దుష్ప్రచారాలు.దేవుడితో పరాచకాలు ఆడుతున్న వారికి జ్ఞానం కలిగించి బుద్ధిని ఇవ్వాలని మా నియోజకవర్గ ప్రజలు మరియు రాష్ట్ర ప్రజలు తరపున కూటమి ప్రభుత్వం,చంద్రబాబు కోసం ప్రత్యేక పూజలు చేశాం. ఇంతకు మించి దిగజారిన రాజకీయాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులను చేస్తూ భయపెట్టాలని ప్రయత్నం చేస్తే వెనక్కి తగ్గేది లేదు. మసిబూసి మారేడు కాయ చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు. మీ తప్పుడు ఆలోచనలతో మీ అరాచకాల కోసం దేవుని సైతం అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారు. ఒకరు సనాతన ధర్మం అంటారు. ఇంకా ఎన్ని రోజులు ఈ అరాచకాలు. గెలిచిన తర్వాత ప్రజలకు చేస్తానన్న హామీలు గురించి ప్రశ్నిస్తే వాటిని మభ్యపెట్టే విధంగా మాపైన దుష్ప్రచారాలు చేస్తూ మాపై బురదజల్లే ప్రయత్నం జరుగుతున్నారు. గడిచిన 20 నెలల్లో 3 కోట్ల 11లక్షల వేల కోట్లు రూపాయలు అప్పు తెచ్చి ఏమి ఉద్ధరించారు రాష్ట్రాన్ని. గత ఆరు నెలలుగా కూటమి ప్రభుత్వాన్ని అడుగుతున్నాం మీరు ఒక సేతపత్రాన్ని విడుదల చేయండి అని ఎక్కడ చేస్తున్నారు.చేయడం లేదు. అరాచక పాలన తప్ప ప్రజల పాలన లేదు. మా పార్టీ వాళ్లపై తప్పుడు కేసులు పెడుతూ మాపై



బురద జల్లుతూ ఉన్నారు తప్ప ప్రజలకు అందించాల్సిన సంక్షేమ పథకాలు అందించడం లేదు. ఇదంతా ఎక్కడ మొదలైంది అంటే ప్రకాశం బ్యారేజ్ వద్దకు బోటు కొట్టుకు రావటం ఆ బోటు మేమే పంపించామంటం అంటూ కొన్ని రోజులు అబద్ధపు ప్రచారాలు చేశారు. చివరికి దేవుడితో కూడా పరాచకాలు ఆడుతున్నారు. ఇక్కడ సామరస్యంగా మా ప్రెస్ మీట్ నిర్వహించుకుంటే పక్కనుండి బైక్ హారన్ కొడుతూ టిడిపి నాయకులు అరాచక సృష్టిస్తున్నారు. మీరు చేసే అరాచక పాలన అడ్డుకట్టు వేస్తాం. ప్రజలు త్వరలో మీకు బుద్ధి చెబుతారు. ఈరోజు వెంకటేశ్వర స్వామిని మేము ఒకటే వేడుకున్నాం. ఈ కూటమి ప్రభుత్వానికి చంద్రబాబుకి ప్రజలకు ఉపయోగపడే ఆలోచనలు కలగచేయమని. మీకు మంచి బుద్ధి రావాలని కోరుకున్నామని అన్నారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం హుందాగా పరిపాలన చేయాలి కానీ ఇలాంటి అబద్ధపు ప్రచారాలు చేస్తూ లడ్డు నెయ్యిలో కల్తీ జరిగిందని పందికొవ కలిసింది అంటూ అబద్ధపు ప్రచారాలు చేయడం సరైన పద్ధతి కాదని ప్రజలు మనోభావాలు దెబ్బతీసే విధంగా ఇలాంటి అబద్ధపు ప్రచారం చేయడం సరైన పద్ధతి కాదు. ప్రతిపక్ష పార్టీల మీద బురదజల్లే ప్రయత్నం తప్ప మరొక ఉద్దేశం ఈ కూటమి ప్రభుత్వానికి లేదని. తప్పు చేస్తే నిలదీసి అడగటం లో తప్పు లేదని కానీ ఈరోజు కూటమి ప్రభుత్వం చంద్రబాబు ఆడుతున్న అబద్ధ ప్రచారాలు ఆపాలని వెంకటేశ్వర స్వామిని వేడుకున్నాం. ప్రజలు ఇలాంటి విదానాన్ని సాహసించరు ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. ప్రతిపక్ష పార్టీల మీద ఇలాంటి అబద్ధ ప్రచారాలు చేయడం బురదజల్లే ప్రయత్నం చేయడం కరెక్ట్ కాదు. ప్రజలందరూ ఈ కూటమి ప్రభుత్వానికి చంద్రబాబుకి త్వరలో బుద్ధి చెబుతారని తెలియజేస్తున్న. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్, మంగళగిరి మండలం అధ్యక్షులు నాలి వెంకటకృష్ణ, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బురుముక్కు వేణుగోపాల స్వామి రెడ్డి, తాడేపల్లి మండల అధ్యక్షులు అమర నాగయ్య, దుగ్గిరాల మండలం అధ్యక్షులు దానబోయిన శివ గోపయ్య , రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ వివిధ విభాగ అధ్యక్షులు నాయకులు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి పరిశోధన నైపుణ్యాలను మెరుగుపరుచు కోవాలి :ప్రొఫెసర్ డా.కోసిగంటి

**వట్టిచెరుకూరు, జనవరి 31, ప్రభాతవార్త:** విద్యార్థి దశ నుండే పరిశోధన నైపుణ్యాలను అభివృద్ధి పరచుకొని, కొత్త ఆవిష్కరణలను సాధించాలని బిట్స్, పిలాని ప్రొఫెసర్ డాక్టర్ కోసిగంటి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండలంలోని విజనంపాడు గ్రామ పరిధిలో ఉన్న కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా (సిఎస్ఐ) నూతన వార్షిక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంటర్ప్రైజ్ ఆర్కిటెక్ట్ మరియు బిట్స్,పిలాని ప్రోగ్రాం అనుబంధ ప్రొఫెసర్ డాక్టర్ కోసిగంటి శ్రీనివాసరావు హాజరైనారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం సిఎస్ఐ ని ఉద్దేశించి కోసిగంటి మాట్లాడుతూ కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా విద్యార్థులలో కమ్యూనికేషన్ మరియు నాయకత్వ నైపుణ్యాలను మెరుగుపరుస్తుందని వివరించారు. పరిశోధన నైపుణ్యాలనుఅభివృద్ధి పరచుకొని కొత్త ఆవిష్కరణలను సాధించాలని, తద్వారా ఇండస్ట్రీకి కొత్త పేటెంట్స్ కాపీరైట్స్ ను పరిచయం



చేయాలని సూచించారు. ఉద్యోగం చేయటం కన్నా కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరచుకొని పరిశ్రమలు ఏర్పాటుచేసి పది మందికి ఉపాధి అవకాశాలు కల్పించే స్థాయికి ఎదగాలని ఉద్బోధించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ కోయి సుబ్బారావు మాట్లాడుతూ.. డాక్టర్ కోసిగంటి ఐటీ రంగంలో 30 సంవత్సరాల అనుభవం ఉందని తెలిపారు ప్రస్తుతం ఆయన బిట్స్ పిలాని ప్రోగ్రామ్స్ అనుబంధ ప్రొఫెసర్ గా సేవలు అందిస్తున్నారని చెప్పారు. యుఎస్ఏ కు చెందిన ప్రముఖ టెక్నాలజీ సంస్థతో అనుబంధం ఉందన్నారు. సిఎస్ఐ మెంబర్స్ ని అభినందిస్తూ కళాశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి మరియు ఉపాధ్యాయులు ఈ ప్రొఫెషనల్ సొసైటీ మరియు క్లబ్స్ ను ఉపయోగించుకొని తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలన్నారు. విద్యార్థులకు టెక్నాలజీ రంగంలో మెలకువలపై సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా మరొక హ్యాక్ నెక్స్ అనే క్లబ్ ను ప్రారంభించారు. దీనివల్ల స్టూడెంట్స్ కోడింగ్ స్కిల్స్ మరియు టెక్నికల్ స్కిల్స్ డెవలప్ అవుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిని శాలువా, మోమెండోతో ఘనంగా సత్కరించారు. సిఎస్ఐ ఈవెంట్స్ లో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కోయి శేఖర్, ప్రిన్సిపల్ డా. పి.బాబు, అకడమిక్ డైరెక్టర్ డా.కె.హరిబాబు, సి.ఎస్.ఐ కోఆర్డినేటర్ డా.ఎ.సునీత, సి.ఎస్.ఐ విభాగాధిపతి ప్రొ.ఆర్. రమేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శోభాయమానంగా కలశ శోభాయాత్ర

పొన్నూరు, జనవరి 31,ప్రభాతవార్త: అఖిల విశ్వగాయత్రీ పరివార్ గాయత్రీ తీర్థ్ శాంతికుంజ్, పొన్నూరు శాఖ ఆధ్వర్యంలో స్థానిక సాక్షి శ్రీ భావనారాయణస్వామివారి దేవాలయ ప్రాంగణంలో అత్యంత భక్తిశ్రద్ధలతో గాయత్రీ మహా యజ్ఞం శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు.



ఉదయం పెద్ద ఎత్తున కలశ శోభాయాత్ర శోభాయమానంగా జరిగింది. వివిధ గ్రామాలు, పట్టణంలోని వివిధవార్డుల నుంచి, వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులతో పట్టణంలో కలశ శోభాయాత్ర జరిగింది. దేవాలయం నుంచి ప్రారంభమైన కలశ శోభాయాత్ర గాంధీబొమ్మసెంటర్, తోటమ్మ తల్లి సెంటర్, కూరగాయల మార్కెట్, ఐలాండ్ సెంటర్, రేపల్లె బస్టాండ్ మీద నుంచి ఎస్పీపీ రోడ్డు గుండా కసుకర్రు రోడ్డులోకి వచ్చి అక్కడి నుంచి తిరిగి దేవాలయం వరకు సాగింది. 24సంవత్సరముల గాయత్రీ మహా యజ్ఞం పూర్తి చేసుకొంటున్న సందర్భంగా కలశ యాత్రలో పాల్గొన్న వారికి స్టీలు కలశాన్ని బహుమతిగా ఇవ్వడం జరిగింది. భారతీయ సాంప్రదాయ దుస్తులు ధరించి భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కలశయాత్ర సందర్భంగా భక్తులు జై బోలో గాయత్రీ మాతాకీ....జై....జై గాయత్రీ మాతాకీ జైజై అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. దీంతో స్వర్ణపురి పట్టణంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. శోభాయాత్ర సందర్భంగా కలపాల విజయలక్ష్మి బృందం నిర్వహించిన మహిళా భక్తుల కోలాట ప్రదర్శన విశేషంగా ఆకట్టుకొంది. అనంతరం భక్తులందరికీ అన్నప్రసాద వితరణ జరిగింది.

**కానరాని పోలీసులు:** పట్టణంలో పెద్ద ఎత్తున కలశ యాత్ర జరుగుతున్నప్పటికీ అర్బన్ పోలీసులు మాత్రం ఎక్కడా కనిపించలేదు. దీంతో



కొంత ట్రాఫిక్‌కు అంతరాయం కలిగినప్పటికీ గాయత్రీ పరివార్ వాలంటీర్లే ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చర్యలు చేపట్టారు. అయితే ఇంత పెద్ద కలశ శోభాయాత్ర జరుగుతున్నప్పటికీ ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు చర్యలు చేపట్టకపోవడం, ఎక్కడా రోడ్డు మీద ఒక్క పోలీసు కూడా కనిపించకపోవడాన్ని పలువురు ప్రశ్నిస్తున్నారు. అదే రాజకీయ నాయకుల సభలకు, ర్యాలీలకు, రాజకీయనాయకులు ఎక్కడైనా పర్యటిస్తున్నారంటే టంచన్‌గా హాజరయ్యే పోలీసులు ఇంత పెద్ద ఎత్తున ఆధ్యాత్మిక శోభాయాత్ర జరుగుతుంటే ఒక్క పోలీసు కూడా కనిపించకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# విజ్ఞాన్‌లో సుమతీ శతకం సినిమా యూనిట్ సందడి

**చేబ్రోలు(పొన్నూరు), జనవరి 31,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శనివారం సుమతీశతకం సినిమా యూనిట్ సందడి చేసింది. సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా హీరో అమర్‌దీప్ చౌదరి, హీరోయిన్ సయిలిం చౌదరి, దర్శకుడు ఎంఎం నాయుడు, నటుడు టేస్టీ తేజ విజ్ఞాన్ బాల మహోత్సవ్-2కె26లో విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా స్టెప్పులు వేసి వేదికను రక్తికట్టించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అమర్‌దీప్ చౌదరి మాట్లాడుతూ సుమతీ శతకం సినిమా ఫిబ్రవరి 6న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుందన్నారు. చిత్రాన్ని పూర్తిస్థాయి కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించామన్నారు. ఇందులో హాస్యం, భావోద్వేగాలు, డ్రామా అన్నీ సమపాళ్ళలో ఉంటాయన్నారు. ఈ సినిమా తన హృదయానికి ఎంతో దగ్గరైన చిత్రమని, ఇందులో తాను పోషించిన పాత్ర ఇప్పటి వరకు చేసిన పాత్రల కంటే భిన్నంగా, వైవిధ్యభరితంగా ఉంటుందన్నారు. హీరోయిన్ సయిలిం చౌదరి మాట్లాడుతూ సుమతీ శతకం సినిమాలో తన పాత్రకు




మంచి ప్రాధాన్యం ఉంటుందని, కథలో కీలక మలుపులు తీసుకొచ్చే పాత్రగా ఇది ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని తెలిపారు. నటుడు టేస్టీ తేజ మాట్లాడుతూ సినిమాలో తన పాత్ర ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించేలా ఉంటుందన్నారు. సుమతీ శతకం పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిందన్నారు. ఈ చిత్రాన్ని కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై సాయి సుధాకర్ కొమ్మాలపాటి నిర్మించారని తెలిపారు. సినిమా యూనిట్ సభ్యులు విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. బాల మహోత్సవ్ వేదికపై సినిమా బృందం చేసిన ఈ సందడి విద్యార్థులకు విశేషంగా ఆకట్టుకుంది.

# నెయ్యిలో కల్తీ లేదన్న సిట్,కూటమి ప్రభుత్వానికి చెంపపెట్టు : మాజీ ఎమ్మెల్యే శివకుమార్



**తెనాలి మున్సిపాలిటీ జనవరి 31(ప్రభాతవార్త):** తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదంలో జంతువుల అవశేషాలు కలవలేదని సిట్ దర్యాప్తు సంస్థ ఇచ్చినతీర్పు కూటమి ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని,మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని వైకుంటపురంలో వేంచేసిన శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం నందు,తిరుమల శ్రీవారి లడ్డుప్రసాదంలో, జంతువుల కొవ్వు కలిసిందనే అసత్య ఆరోపణలను నిరసిస్తూ,పసుపు నీళ్లతో ఆలయమెట్లు శుద్ధి చేశారు. చేతిలో కర్పూరం వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తిరుమల లడ్డు ప్రసాదంపై అసత్య ప్రచారం చేశారని, లడ్డు ప్రసాదంలో వినియోగించే నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందనే ఆరోపణలు పూర్తిగా అసత్యమని, ప్రభుత్వ దర్యాప్తు సంస్థ చార్జిషీట్లో స్పష్టం చేసిందన్నారు. ఈ రకమైన అసత్య ఆరోపణలు చేసి ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది హిందువుల మనోభావాలను కూటమి నేతలు దెబ్బతీశారని, దేవుడిని అడ్డం పెట్టుకొని రాజకీయాల నడపటం వారి దిగజారుడుతనానికి నిదర్శనమని, ఆ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి అన్ని చూస్తున్నాడని, వీరికి తగిన గుణపాఠం త్వరలోనే చూపిస్తాడని,రాజకీయాలకు దేవుడిని అడ్డం పెట్టుకోవడం కూటమినేతలకు సరికాదన్నారు. వెంకటేశ్వర స్వామి పై ప్రజలకున్న విశ్వాసాన్ని,నమ్మకాన్ని వమ్ము చేసే విధంగా ప్రవర్తించిన, కూటమి ప్రభుత్వ నాయకులు నేడు సిట్ దర్యాప్తు సంస్థ ఇచ్చిన ఛార్జిషీట్లో పేర్కొన్న విషయాన్ని గమనించాలన్నారు.

# నైపుణ్యాలే అసలైన సంపద

**పొన్నూరు, జనవరి 31,ప్రభాతవార్త:** మెడల్ గెలిచామా... .ఓడిపోయామా...అన్నదే ముఖ్యం కాదని, పోటీల్లో పాల్గొనడం ద్వారా నేర్చుకునే అనుభవం, పొందే నైపుణ్యాలే అసలైన సంపదని విశాఖపట్నం వాల్తేరు డివిజన్ ఆఫ్ ఈస్ట్ కోస్ట్ రైల్వే డివిజనల్ ఫైనాన్స్ మేనేజర్ భవ్య వట్టికూటి(ఐఆర్ఎంఎస్) అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో చిన్నారుల కోసం నిర్వహిస్తున్న రెండో ఎడిషన్ రాష్ట్రస్థాయి





బాల మహోత్సవ్ కార్యక్రమాన్ని శనివారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భవ్య వట్టికూటి మాట్లాడుతూ తాను విజ్ఞాన్‌లో చదువుతున్న రోజుల్లోనే సివిల్స్ సాధించాలనే కల తన మనసులో మొదలైందని, దానికి అనుగుణంగా నిరంతరం శ్రమించి పదేళ్ళ తర్వాత ఆ లక్ష్యాన్ని చేరుకున్నానని తెలిపారు. సివిల్స్ సర్వీసెస్‌కు ఎంపికై మళ్ళీ విజ్ఞాన్ సంస్థకు తిరిగి రావడం తనకు గర్వకారణంగా, ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు కలలు కని, వాటిని కష్టపడి, పట్టుదలతో సాధించాలని సూచించారు. బాల మహోత్సవ్‌లో విద్యార్థులు కొత్త విషయాలు ప్రయత్నించడానికి మంచిఅవకాశంగా మలచుకోవాలని చెప్పారు. మీరు క్రీడల కోసం వచ్చారంటే సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కొత్త విషయాలు ప్రయత్నించినప్పుడే మీలో ఉన్న నైపుణ్యాలు, సామర్థ్యాలు బయట పడతాయన్నారు. కొత్త విషయాలు ప్రయత్నించడం ద్వారా అనేక పాఠాలు నేర్చుకుంటారని, అదే సమయంలో మంచి అనుభవం కూడా దక్కుతుందని వివరించారు. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సమన్వయం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు.

**ప్రతి ఆట ఒక పాఠమే: పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు**

ప్రతి ఆట ఒక పాఠమే.గెలుపును ఆనందంగా స్వీకరించాలి, ఓటమినీ ఒక విలువైన పాఠంగా భావించాలని విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ ఛైర్మన్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. విద్యార్థులు ఎక్కువ పోటీల్లో పాల్గొనడం ద్వారా వారి ప్రతిభ, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ మరింత మెరుగవుతాయన్నారు.వచ్చే సంవత్సరం నుంచి బాల మహోత్సవ్‌లో మరిన్ని ఆటలను చేర్చబోతున్నట్లు చెప్పారు. వాలీబాల్, క్రికెట్, ఫుట్‌బాల్ వంటి క్రీడల్లో ప్రపంచం గుర్తించిన గొప్ప ఆటగాళ్ళను పరిశీలిస్తే, వారి విజయశాతం ఎప్పుడూ వంద శాతం ఉండదని మనకు అర్థమవుతుందన్నారు. సాధారణంగా వారి గెలుపు శాతం యాభై చుట్టూనే ఉంటుందన్నారు. క్రీడలు విద్యార్థులను శారీరకంగా మాత్రమే కాకుండా మానసికంగాకూడా బలంగా తయారు చేస్తాయన్నారు. క్రీడల్లో విజయం సాధించాలంటే వ్యక్తిగత ప్రతిభతోపాటు జట్టు సభ్యులతో కలిసి పనిచేయడం చాలా అవసరమన్నారు.

**స్నేహ భావం పెంపొందాలి: విజ్ఞాన్స్ సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి**

బాలమహోత్సవ్ లాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో పోటీ స్ఫూర్తితోపాటు స్నేహ భావం కూడా పెంపొందాలనేది మా ఉద్దేశమని తెలిపారు. ఈ వేడుకల్లో 50కిపైగా పోటీలు, వినోద కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఇక్కడ గెలుపు మాత్రమే ముఖ్యమైంది కాదు, పాల్గొనడమే అసలైన విజయమన్నారు. ప్రతి విద్యార్థి ఈ అనుభవాలను మధుర జ్ఞాపకాలుగా తీసుకెళ్లాలని, ఇతర పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులతో మాట్లాడి, పరస్పరం పరిచయాలు పెంచుకుని, వారిని స్నేహితులుగా మార్చుకోవాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహిస్తామన్నారు.

**50కిపైగా ఈవెంట్లు-క్రీడలు, కళలు, సాహిత్యం, సాంస్కృతిక పోటీలు:**

విజ్ఞాన్స్ బాల మహోత్సవ్‌లో భాగంగా విద్యార్థులకు జూనియర్స్ విభాగం(5వ తరగతి నుంచి 7వ తరగతి వరకు), సీనియర్స్ విభాగం(8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు)లో మొత్తం 50కిపైగా పోటీలు ప్రారంభించారు. క్రీడా పోటీలలో భాగంగా వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బాస్కెట్‌బాల్,ఫుట్‌బాల్, చెస్ అథ్లెటిక్స్ వంటి విభాగాల్లో పోటీలు ప్రారంచించారు. బాల మహోత్సవ్ పోటీల్లో విద్యార్థులు నువ్వా నేనా అన్నట్లు పోటీపడుతున్నారు. అథ్లెటిక్స్‌లో భాగంగా 100,400,800మీటర్ల పరుగు పందెం నిర్వహించారు. కార్యక్రమంలో ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు పై అనుచిత వ్యాఖ్యలు తగదు

### -జీడీసీఎమ్మెస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు

**పొన్నూరు, జనవరి 31,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై మాజీ మంత్రి, వైకాపా నాయకుడు అంబటి రాంబాబు అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు



జీడీసీఎమ్మెస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు అన్నారు. అమరావతిరోడ్డులోని చిల్లీస్ రెస్టారెంట్ వద్ద, గత వైకాపా ప్రభుత్వం హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ విషయంలో జరిగిన కల్తీ వ్యవహారంపై హిందూ భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయంటూ హిందూ సంఘాలు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. అంబటి రాంబాబు అల్లరి మూకలతో అక్కడికి వచ్చి దౌర్జన్యంగా ఫ్లెక్సీలను తొలగించే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు హరిబాబు చెప్పారు. హిందూ సంఘాలతో కలిసి రాంబాబు చర్యలను వడ్రాణం అడ్డుకున్నారు. వైకాపా పాలనలో అంతా కల్తీయేనన్నారు. నిత్యావసర సరుకుల నుంచి మద్యం వరకు అంతా కల్తీచేసి ప్రజల జీవితాలతో చెలగాటమాడుకున్నారన్నారు. శ్రీవారి లడ్డూలో కూడా కల్తీ నెయ్యి వాడి అపవిత్రం చేయడం దుర్మార్గమైన చర్యగా వడ్రాణం పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం విద్వేషాలకు, బలవంతాలకు తావులేకుండా శాంతి భద్రతలను కాపాడడమే ధ్యేయంగా ముందుకు సాగుతామన్నారు. వైకాపా నాయకులు ప్రవర్తన అత్యంత దుర్మార్గంగా ఉందన్నారు. ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పినా ఇంకా ఆ పార్టీ నాయకులు బుద్ధి రాకపోవడం శోచనీయమన్నారు. వడ్రాణం వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒక రోజు ముందే పింఛన్లను పంపిణీ చేసిన అధికారులు

**పొన్నూరు, జనవరి 31,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఒకటో తేదీ సెలవు రోజు కావడంతో ముందు రోజే సామాజిక పెన్షన్లను పంపిణీ చేసి ఫించన్ దారుల ముఖాల్లో ఆనందాన్ని చూస్తుందని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు



అన్నారు. ఫిబ్రవరి ఒకటో తేదీ ఆదివారం రావడంతో శనివారం నాడే పింఛన్లను ఇంటింటికి వెళ్ళి పింఛన్లను పంపిణీ చేశారు. ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు పలు వార్డుల్లో పర్యటించి పరిశీలించారు. నూరుశాతం పింఛన్ల పంపిణీయే లక్ష్యంగా ప్రతి నెలా నిర్దేశించిన సమయానికి పూర్తి చేస్తున్నామన్నారు. సిబ్బంది అంకిత భావంతో పనిచేస్తున్నారని, అందువల్లే సకాలంలో పించన్లను పంపిణీ చేయగలుగు తున్నామన్నారు. పించన్‌దారులు కూడాచాలా ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నట్లు కమిషనర్ చెప్పారు.

## చట్టాలను అమలు చేయాలని అడగడం దేశద్రోహమా..?

### -ప్రజా సంఘాల నాయకులు

**పొన్నూరు, జనవరి 31,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ చట్టాలను సక్రమంగా అమలు చేయాలని అడగడమే దేశ ద్రోహమా...? అని పౌరహక్కుల సంఘం రాష్ట్ర కోశాధికారి డాక్టర్ తుమారి రాజారావు ప్రశ్నించారు. గత నెల 10,11తేదీలలో



తిరుపతిలోని సిపిఐ కార్యాలయంలో పౌరహక్కుల సంఘం 20వ రాష్ట్ర మహాసభల సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ఎత్తిచూపుతూ వేసిన పోస్టర్‌ను సాకుగా తీసుకున్న తిరుపతి పోలీసులు ఆర్ఎస్ఎస్ కార్యకర్త ఇచ్చిన తప్పుడు ఫిర్యాదు మేరకు పౌరహక్కుల సంఘం ఉభయ రాష్ట్రాల సమన్వయకర్త కృష్ణమోహన్‌పై నమోదు చేసిన దేశద్రోహం కేసును రద్దు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక మానవ హక్కుల వేదిక కార్యాలయంలో శనివారం జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో వారు డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన కృష్ణమోహన్‌ను తక్షణమే బేషరుతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాజారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తున్న పౌరహక్కుల సంఘం నాయకులు క్రాంతి చైతన్యపై దేశద్రోహం కేసు నమోదు చేసి అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి భారత రాజ్యాంగం, రాజ్యాంగ చట్టాలు ధ్వంసం అవుతున్నాయన్నారు. మానవ హక్కుల వేదిక జిల్లా కన్వీనర్ జిఎస్ రాయెల్ మాట్లాడుతూ క్రాంతి చైతన్యపై దేశ ద్రోహం కేసు నమోదు చేసి అరెస్టు చేయడం రాజ్యాంగ న్యాయసూత్రాలను ఉల్లంఘించడమేనన్నారు. అక్రమ కేసులను ఎత్తివేయాలని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. కార్యక్రమంలో కుల నిర్మూలనా పోరాట సమితి నాయకులు కె.కృష్ణ, తోడేటి శ్రీనివాస్, సామాజిక కార్యకర్త పొందుగల మస్తాన్‌రావు, అంబేద్కర్ సేవా సంఘం కన్వీనర్ మామిడి సునీల్, కళాకారుడు ఆరేటిరామారావు, గుడిసెవాసుల సంఘం నాయకుడు బలగాని వెంకటేశ్వర్లు, కళాకారులు విజయకుమార్, డప్పు రాజేంద్ర తదితరులున్నారు.

## 15న రాక్షసుల ధర్మ ప్రవచనాలు ప్రవచనం

**పొన్నూరు, జనవరి 31,ప్రభాతవార్త:** ప్రతిమాసం వాణీదరహాసం సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక శ్రీగాయత్రీ మందిరం,శంకరమఠంలో రాక్షసుల ధర్మ ప్రవచనాలు అనే అంశంపై ప్రవచనం జరుగుతుందని బ్రాహ్మణ మహాసభ కార్యదర్శి, కోశాధికారి ఎఆర్‌కెఎస్టీ సాయి, దేశిరాజు బాలగంగాధర తిలక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 6.30గంటలకు ప్రారంభమయ్యే ప్రవచన కార్యక్రమంలో భక్తులు, సాహిత్యాభిమానులు, సాహితీ ప్రియులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రవచన శిరోమణి, రాష్ట్రపతి పురస్కృత, కళాప్రపూర్ణ, శారదాతిలక డాక్టర్ పిటిజివి రంగాచార్యులు శ్రీమద్రామాయణంలోని రాక్షసుల ధర్మప్రవచనాలు అనే అంశంపై ఉపన్యసిస్తారని వారు తెలిపారు. అందరూ ఆహ్వానితులేనని చెప్పారు.

## స్వర్ణ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

### -ప్రత్యేక పూజలో పాల్గొన్న సమన్వయకర్త అంబటి

**పొన్నూరు, జనవరి 31,ప్రభాతవార్త:** కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామిని కూడా రాజకీయాలకు వాడుకోవడం ఒక్క చంద్రబాబునాయుడి ప్రభుత్వానికే సాధ్యమైందని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. స్థానిక శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయ ప్రాంగణంలో కొలువై ఉన్న శ్రీ స్వర్ణ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం వైకాపా ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబటి మురళీకృష్ణ విలేకర్లతో మాట్లాడుతూ తిరుపతి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి, జనసేనాని పవన్‌కళ్యాణ్, కూటమి నేతలు చేసిన విష ప్రచారం అసత్యమని కోర్టుకు సమర్పించిన చార్జీషీట్‌లో తేలిందన్నారు. లడ్డూ నాలుగు నమూనాలను నాలుగు ప్రాంతాల్లోని రీసెర్చ్ సెంటర్లకు పంపించి టెస్టు చేయించినట్లు చార్జీషీట్‌లో పేర్కొనడం జరిగిందన్నారు. జంతువుల కొవ్వు లేదని తేల్చి ఆయా సెంటర్ల వారు కోర్టుకు అఫిడవిట్ ద్వారా సిబిఐ నివేదించడం జరిగిందన్నారు. నిజాలు



తెలిసినప్పటికీ కూటమి ప్రభుత్వం ఇంకా అసత్య ప్రచారాలతో భక్తుల మనోభావాలను గాయపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా వెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదంపై అసత్య ప్రచారాలు మానుకోవాలని అంబటి కోరారు. ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ప్రమేయంతోనే తనపైన వైసీపి కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడం కూటమి ప్రభుత్వ దివాళాకోరు తనమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఆకుల వెంకటేశ్వరరావు, అంబటి వెంకటేశ్వరరావు, గేరా సంజీవ్, వట్టిప్రోలు రంగారావు, మరియరాణి, సుశోభిత, మూర్తిరాజు, బలగాని రమేష్ తదితరులున్నారు.

## బికె పాలెం గ్రామంలో జాతీయ ప్రకృతి వ్యవసాయ విధానం

**కాకుమాను జనవరి 31,(ప్రభాతవార్త) :** మండల పరిధి బికె పాలెం గ్రామం లో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ లో భాగంగా గ్రామం లో ప్రకృతి వ్యవసాయం చేసే రైతులను గుర్తించటం జరిగ్నిదని మండల వ్యవస్థాధికారి వి. సుధాకర్ శనివారం తెలిపారు.సుధాకర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేసే రైతుల పొలం లో మట్టి నమూనా తీసే విధానం గురుంచి ప్రకృతి వ్యసాయ సిబ్బందికి శిక్షణ ను ప్రయోగాత్మకముగా వివరించటం జరిగ్నిదన్నారు . ఈ కార్యక్రమంలో యన్ యఫ్ ఎ పి. వీరలక్ష్మి ,యఫ్ఎమ్‌టిడి. రజని , ఎమ్‌టిఆర్ . శ్రీనివాస్ , కాకుమాను మండలం ఐసిఆర్‌పిఎస్, టి ఐ సిఆర్‌పిఎస్, గ్రామ వ్యవసాయ సహాయకులు బెన్నీ, ఎంపీఇ ఓ శివప్రసాద్, ఎ ఇ ఓ అనిల్ పాల్గొన్నారు.



# సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం

**గుంటూరు వెస్ట్, జనవరి 31 ప్రజావార్త:** రుమల తిరుపతి లడ్డూల తయారీలో కల్తీ జరిగిన విషయాన్ని సుప్రీం కోర్టు నిర్ధారించినప్పటికీ వైసీపీ నీచ రాజకీయాలు చేస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ ఛైర్మన్ నసీర్ అన్నారు. శనివారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలో సీతానగర్, రామిరెడ్డి తోటలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ఒక రోజు ముందుగానే రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కుటుంబంలో పింఛన్ తీసుకుంటూ ఎవరైనా మరణిస్తే వారి స్పౌజ్ పింఛన్లు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఐదేళ్ల కాలంలో కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే పింఛన్లు పెంచిన జగన్ ఎక్కడ.. అధికారంలోకి వచ్చిన వెంటనే వెయ్యి రూపాయలు పింఛన్ పెంచిన సీఎం చంద్రబాబు ఎక్కడ అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 60 లక్షల మందికి పింఛన్లు అందించామని తెలిపారు. సంక్షేమం పేరుతో జగన్ ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ప్రజలు గత ఎన్నికల్లో ఛీకొట్టినా ప్రజలను మభ్యపెట్టేలా



వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. అసలు పాలు లేకుండా 20 కోట్ల లీటర్ల నెయ్యి వినియోగించినప్పటికీ.. తాము చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేలా వ్యాఖ్యలు చేస్తున్నారని చెప్పారు. ప్రజలంటే భయం లేదని, దేవుడంటే లెక్క లేదని అన్నారు. వైన్స్, మైన్స్ ను అక్రమంగా వినియోగించుకున్నారని, ఇలాంటి వారు ప్రజా రాజకీయాల్లోకి పనికి రారని విమర్శించారు.

## ఆర్‌విఆర్‌జెసి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల అద్భుత ఆవిష్కరణ

**గుంటూరు విద్యా జనవరి 31 ప్రభాతవార్త :** తమ కళాశాల విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన"స్మార్ట్ వాయిస్ కంట్రోల్డ్ వీల్ చైర్" జాతీయ స్థాయి వైజ్ఞానిక పోటీల్లో ప్రథమ బహుమతిని సాధించి, సమాజానికి ఉపయోగపడే వినూత్న ఆవిష్కరణలకు ఆర్.వి.ఆర్ జె.సి. కళాశాల కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోండటం కళాశాలకే గర్వకారణమని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో శారీరక వికలాంగులు మరియు వృద్ధుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఇంటర్నెట్ సదుపాయం అవసరం లేకుండా కేవలం మనిషి గొంతు ఆదేశాలతో పనిచేసే స్మార్ట్ వాయిస్ కంట్రోల్డ్ వీల్ చైర్ (ప్రొటోటైప్) విద్యార్థులు ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణకు ప్రథమ స్థానం దక్కడంతో పాటు రూ.25,000 నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను శనివారం నాడు కళాశాల సిబ్బంది అభినందించారు. దేశ ప్రగతిలో నూతన ఆవిష్కర ణలే కీలకంగా మారిన ఈ పోటీ యుగంలో తమ కళాశాల విద్యార్థులు




సమాజానికి మేలు చేసే సాంకేతిక పరిష్కారాలతో ముందుకు సాగడం గర్వకారణమని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎమ్. భార్గవ్ నాగ తేజ, కె. సాయి చైతన్య, తృతీయ సంవత్సరం చదువుతున్న పి. శేఖర్, ఐ.ఓ.టి విభాగంలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న యెన్. అఖిల్ శివ చౌదరి, ఈ నలుగురు విద్యార్థులు రూపొందించిన వీల్ చైర్ ఎటువంటి వైఫై లేదా మొబైల్ డేటా అవసరం లేకుండా పనిచేస్తుందని తెలిపారు.ముందుకు, వెనుకకు, ఎడమ్మ,కుడి వంటి సాధారణ మాటల ద్వారా వీల్ చైర్‌ను నియంత్రిం చవచ్చని, అడ్డంకులను గుర్తించే సెన్సార్లతో ప్రమాదాలను నివారించే సాంకేతికతను ఇందులో పొందుపరిచారని వివరించారు. అంతే కాకుండా వినియోగదారుని భద్రతను దృష్టిలో ఉంచుకుని అత్యవసర పరిస్థితుల్లో వైద్య సమాచారం సంబంధిత వ్యక్తులకు ఫోన్ ద్వారా అలెర్ట్ రూపంలో చేరే విధంగా రూపొందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ అండ్ ఆర్ డీ డైరెక్టర్ డా. కె. రవీంద్ర, డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాసరావు, ఐటి విభాగాధిపతి డా.నాగ మల్లేశ్వర రావు , మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా.డి.వి.వి.కృష్ణ ప్రసాద్, మెంటార్ డా. ఆలపర్తి ముద్దు తదితరులు కలరు.

## చంద్రబాబుపై అంబటి వ్యాఖ్యలకు ఖండిస్తూ తెదేపా నాయకుల నిరసన

**తెనాలి మున్సిపాలిటీ జనవరి31(ప్రభాతవార్త):** రాష్ట్ర ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేత అంబటి రాంబాబు ను తక్షణమే అరెస్ట్ చేసి చర్యలు తీసుకోవాలని,తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం, పట్టణంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయము వద్ద నుండి మార్కెట్ సెంటర్ వరకు ర్యాలీగా పార్టీ శ్రేణులు అందరూ, ర్యాలీగా అంబటి రాంబాబు దిష్టిబొమ్మను ఊరేగిస్తూ, ర్యాలీగా మార్కెట్ సెంటర్ చేరుకొని, అంబటి రాంబాబు జోహార్ అంటూ, ముఖ్యమంత్రి చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలి అంటూ, దిష్టిబొమ్మని చెప్పులతో కొడుతూ కాళ్లతో తన్నుతూ ఆంబోతు రాంబాబు డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.అనంతరం అంబటి రాంబాబు దిష్టిబొమ్మని దహనం చేశారు. కార్యకర్తలంతా మార్కెట్ సెంటర్‌లోని ప్రధానకూడలి వద్ద మానవహారంగా ఏర్పడి, అంబటి రాంబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మహిళా కార్యకర్తలు అంబటి రాంబాబు దిష్టిబొమ్మని చెప్పులతో కొడుతూ, అంబటి రాంబాబు డౌన్డౌన్ అంటూ ముఖ్యమంత్రి



చంద్రబాబు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆంబోతు రాంబాబుని తక్షణమే అరెస్టు చేయాలని శాపనార్థాలు పెడుతూ,పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎండి.కుద్దూస్ మాట్లాడుతూ,వైసీపీ మాజీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు రాష్ట్ర ముఖ్యమంత్రి,టీడీపీ అధినేత చంద్రబాబుపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం సభ్య సమాజం తల దించుకునేలా ఉందని, ఆయన తక్షణమే ముఖ్యమంత్రి చంద్రబాబు కి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని,లేకపోతే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆయనను ఎక్కడ తిరగనివ్వరని, మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని,అందుకే ఆయనని ఆంబోతు రాంబాబు అంటారని, ఖబడ్దార్ అంబటి అంటూ, ఖుద్దూస్ హెచ్చరించారు.ఈ సందర్భంగా మార్కెట్ వద్ద నాలుగు కూడలి సెంటర్‌లో అంబటి రాంబాబు దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.అంబటి రాంబాబును వెంటనే అరెస్ట్ చేయాలని టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. పట్టణ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు పనిదపు దుర్గా మాట్లాడుతూ, అంబటి రాంబాబు నోరు అదుపులో పెట్టుకోవాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన పార ఇన్సూరెన్స్ డబ్బుల్లో కూడాకక్కుర్తి పడ్డ అంబటి రాంబాబు వైఖరిని ప్రజలు మర్చిపోలేదని,నీ వైఖరి మార్చుకోకపోతే ప్రజల చేత చెప్పుదెబ్బలు తినే రోజు దగ్గరలోనే ఉందని పణిదపు దుర్గా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుద్దూస్,జొన్నాదుల మహేష్,పసుపులేటి త్రిమూర్తి,వసంతం అశోక వర్ధన,నల్లిబోయిన నాగేశ్వర రావు ,కౌన్సిలర్లు బోయపాటి అరుణ,దివి అనిత,అన్నం పిన్నారావు, బ్రహ్మేశ్వర రావు,అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, మల్లవరపు విజయ్,పుట్టి అవినాష్,అత్తోట శరత్,ఫణిదపు దుర్గ, రవీంద్ర,కన్నయ్య,యోగేష్, చావలి రాజేంద్రప్రసాద్, సుభాష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త కార్మిక సమ్మెకు సిద్ధమైన కార్మికవర్గం : సిఐటీయు

**తెనాలి టౌన్ జనవరి31(ప్రభాతవార్త):** ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త కార్మికసమ్మెకు కార్మికవర్గం సిద్ధంగా ఉందని సిఐటీయు నాయకులు బాబూ ప్రసాద్ తెలిపారు. శనివారం చెంచుపేటలోని ప్రజాసంఘాల కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా సమ్మెకు సిద్ధం అవుతున్న ప్రత్యేకంగా మహిళా కార్మికులు ఎటాక్ ఆన్ వర్కర్స్ రైట్స్ అన్ ఈక్వలిటీస్ కంటిన్యూ టు



రైస్, ఆర్థిక అసమానతలు బాగా పెరిగాయి ఇంకా పెరుగుతూనే ఉన్నాయని,కార్మికులు సృష్టిస్తున్న సంపద, కొద్దిమందివద్ద ప్రోగు పడుతున్నదని, మరోప్రక్క ప్రజలు దారిద్రం లోకి నెట్టబడ్డారని, పాలకులు ఇందుకు తోడ్పడు తున్నారని,వాళ్ల పాలసీల ద్వారా,అత్యల్పంగా వేతనాలు,వేతనాల లో కోతలు,మరియు సకాలంలో వేతనాలు చెల్లించక పోవడం,నెలల తరబడి బకాయిలు పెట్టడం,డిఏ డీర్నెస్ అలవెన్సు అసంఘటిత రంగ కార్మికులకు కాంట్రాక్ట్ కార్మికులకు అవుట్ సోర్స్ కార్మికుల కు వివిధ స్కీమ్ వర్కర్స్ లకు కరువు భత్యం లేకుండా పోవడం. కర్టైలింగ్ ఎగ్జిస్టింగ్ బెనిఫిట్స్ వున్న సౌకర్యాలను రద్దు చేయటం,వర్కింగ్ కండిషన్స్:పని పరిస్థితులు దుర్భరంగా మారడం అనారోగ్య కార వాతావరణం భద్రత లేకపోవడం .పని గంటల పెంపుదల అవసరమైన విశ్రాంతి లేకపోవడం ప్రమాదాలు చోటు చేసుకోవడము ప్రాణాంతకమైన ప్రమాదాలు పెరగటం వృత్తి పరమైన వ్యాధులను అరికట్టేందుకు చర్యలు లేకపోవడం కార్మికుల ఆయుస్సు పై ప్రభావం కార్మికుల ఆయుస్సు కుంచించు కు పోవటం గత 12 యేళ్ళు గా యాజమాన్యం లేక ప్రభుత్వ అధికారుల కఠిన చర్యలు నిర్దయ ఎటాక్ ఆన్ వర్కర్స్ రైట్స్ కార్మికుల ప్రాథమిక హక్కుల పై దాడులు కార్మిక సంఘాల ను నిర్వీర్యం చేసే కుట్రలు తరుచూ నాయకులను అరెస్టులు చేయడం పోలీస్ స్టేషన్లలో నిర్బంధించటము, తమ కష్టాలు బాధ లు సమస్యలు చెప్పు కోవాలని ప్రయత్నం చేస్తే నిర్బంధం అన్ని కలిసి తమ జీవితాలను దుర్భరం చేస్తున్న పూర్వ రంగంలో,యావనమంది మేల్ ఫిమేల్ వర్కర్స్ సమ్మె కు సిద్ధం అవుతున్నారని బాబూ ప్రసాద్ తెలిపారు.అలాగే కార్మికులు నిరవధిక సమ్మెకు కూడా సిద్ధం అంటున్నారని,తమ దుర్భర పరిస్థితులను మరింత దుర్భరంచేసే,తమను బానిస లుగా మార్చే 4,లేబర్ కోడ్ లను రద్దుకోసం పట్టుదలతో కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని ప్రయత్నం లలో వున్నారని ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు తెలిపారు.

## పుసులూరులో కౌలు రైతు ఆత్మహత్య

**పెదనందిపాడు జనవరి 31 (ప్రభాతవార్త)** మండలంలోని పుసులూరు గ్రామానికి చెందిన కౌలు రైతు దొడ్డంపూడి శివ శంకర్ రావు (42) శుక్రవారం రాత్రి పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. గత ఐదు సంవత్సరాల నుంచి కౌలుకు చేస్తున్న వ్యవసాయంలో నష్టాలు రావడం వల్ల అప్పులు పాలయ్యారని కుటుంబ సభ్యులు



తెలిపారు. ఇటీవల సొంత ఇల్లు కూడా అమ్మి అప్పులు చెల్లించినట్లు చెప్పారు. ఇంకా అప్పులు తీరకపోవడంతో ఒత్తిడితో ఆత్మహత్యకు పాల్పడినట్లు చెప్పారు. మృతునికి భార్య, చదువుకుంటున్న ఇద్దరు కూతుర్లు ఉన్నారు. శుక్రవారం రైతు సంఘం నాయకులు పసుపులేటి శేషగిరిరావు వారి భౌతిక కాయాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకటశివరావు, దొప్పలపూడి రమేష్ బాబు లు మాట్లాడుతూ కౌలు రైతు కుటుంబానికి 7 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని, ఆడపిల్లలు ఇద్దరి చదువులకు అయ్యే ఖర్చు ప్రభుత్వం భరించాలని విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు,కళ్ళజోళ్ళు పంపిణీ

**తెనాలి టౌన్ జనవరి31(ప్రభాతవార్త):** జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా, రాష్ట్రవ్యాప్తంగా 94,689 మంది విద్యార్థులకు,ఉచిత కంటి పరీక్షలు మరియు కళ్ళజోళ్ళు పంపిణీ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 3 నుంచి ప్రారంభంకానుందని,ఈ కార్యక్రమాన్ని,తెనాలి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత,రాష్ట్రపౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్,మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొని ఈ రాష్ట్రవ్యాప్త కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారని,ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ డైరెక్టర్ మాగంటి రత్నాకర శాస్త్రీ ఒక ప్రకటలో తెలిపారు. ఆరేళ్ల నుంచి 18 ఏళ్లలోపు ప్రభుత్వ పాఠశాలల, విద్యార్థినీ విద్యార్థులకుకంటి పరీక్షల చేసి అనంతరం అవసరమని గుర్తించిన వారికి కంటి అద్దాలు అందిస్తారని రత్నాకర శాస్త్రీ తెలిపారు. సుమారు రూ.2.52 కోట్ల వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా వున్న విద్యార్థినీ విద్యార్థుల కు ఈ కంటి పరీక్షలు చేసి



కంటిఅద్దాలు అందించనున్నారని,విద్యార్థుల చూపు ఆరోగ్యమే రాష్ట్ర భవిష్యత్తుకు పునాది. అనే సదాశయంతో ముందు చూపుతో, విద్యార్థుల ఆరోగ్యమే ప్రధానంగా, తెనాలి లో మంత్రి మనోహర్ ప్రారంభించే ఈ కార్యక్రమం ప్రభుత్వ పాఠశాల ల్లో చదివే విద్యార్థినీ విద్యార్థులు అందరూ సద్వినియోగ పరచుకోవాలని శాస్త్రీ కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖమాత్యులు సత్యాకుమార్ మన తెనాలి విచ్చేయటం పట్ల శాస్త్రీ హర్షం వ్యక్తం చేశారు.

## నేడు అవగాహనలో నేత్ర వ్యాధులపై ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్,జనవరి 31,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ గత 18సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈ ఆదివారం చర్మ వ్యాధులు,నేత్రవ్యాధులపై ఆరోగ్య సభ నిర్వహించనుంది.ఫిబ్రవరి 1వ తేది ఆదివారం ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించే ఆరోగ్యసభకు ప్రముఖ చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ కోట రాహుల్ కృష్ణ,నేత్ర వ్యాధి నిపుణులు డాక్టర్ శ్రావణీలు ప్రధాన వక్తలుగా పాల్గొంటారన్నారు. చర్మవ్యాధులు,నేత్ర వ్యాధులపై అవగాహన కల్పిస్తారన్నారు.సభలో అవగాహన సంస్థకు ఆప్తులు సంస్థ జీవిత సభ్యులు,ప్రముఖ మధుమేహ వ్యాధి నిపుణులు డాక్టర్ కె.సురేష్‌కుమార్ కవితల పుస్తకానికి ప్రసిద్ధ డికిన్‌సన్ అవార్డు వచ్చిన సందర్భంగా అవగాహన సంస్థ సభ్యులు సత్కార కార్యక్రమం ఏర్పాటు చేశారు.

01-02pg 12 GNT_01-02pg10.qxd 31/Jan/26 9:32 PM Page 1





## థాయ్‌లాండ్ మాస్టర్స్ ఫైనల్స్‌కు దేవిక

**న్యూఢిల్లీ:** థాయ్‌లాండ్ మాస్టర్స్-2026లో భారత్ షట్లర్ దేవిక సిహాగ్ దూసుకెళ్లింది. థాయిలాండ్ మాస్టర్స్ సూపర్ 300లో నిలిచిన ఏకైక భారతీయురాలు దేవిక సిహాగ్ శనివారం మహిళల సింగిల్స్ ఫైనల్‌కు చేరుకుంది. సెమీఫైనల్స్‌లో దేవిక 22-20, 21-13 తేడాతో చైనీస్ తైపీకి చెందిన ఐదో సీడ్ హువాంగ్ యు హ్సున్ పై కేవలం 38 నిమిషాల్లోనే విజయం సాధించింది. దేవిక తొలి గేమ్‌లో 15-20తో వెనుకబడి ఉంది. అయితే తదుపరి దూకుడుతో 7 పాయింట్లతో తొలి గేమ్‌ను కైవసం చేసుకుంది. రెండో గేమ్‌లో సిహాగ్ జోరు పెంచి వరుస గేమ్‌లలో మ్యాచ్‌ను ముగించడంలో ఎటువంటి తప్పిదానికి అవకాశం ఇవ్వకుండా విజయం సాధించి ఫైనల్స్‌కు చేరుకుంది. అంతకు ముందు క్వార్టర్ ఫైనల్స్‌లో దేవిక వరల్డ్ 16వ ర్యాంకర్, థాయిలాండ్‌కు చెందిన సుపానిడా కటేథాంగ్‌పై సంచలన విజయం సాధించింది. ప్రపంచ ర్యాంక్‌లో 63వ స్థానంలో ఉన్న దేవిక, టాప్ సీడ్ కేటెథాంగ్‌ను 21-19, 21-18 తేడాతో వరుస గేమ్‌లలో ఓడించింది. ఇక పురుషుల సింగిల్స్‌లో మన్నెపల్లి తరుణ్ చైనాకు చెందిన జు జువాన్ చెన్ చేతిలో కేవలం 37 నిమిషాల్లో 11-21, 17-21 తేడాతో వరుస గేమ్‌లలో ఓడిపోయాడు. అలాగే మహిళల సింగిల్స్‌లో మలేషియాకు చెందిన వాంగ్ లింగ్ చింగ్ తో గంటా నాలుగు నిమిషాలు జరిగిన ఈ పోటీలో ఇషారాణి బారువా 21-18, 16-21, 13-21 తేడాతో పరాజయం చెందింది.




## మహిళల కబడ్డీ ఛాంపియన్‌గా హర్యానా

**న్యూఢిల్లీ:** 72వ మహిళల సీనియర్ జాతీయ కబడ్డీ ఛాంపియన్‌షిప్ 2026లో హర్యానా జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. ఈ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో డిపెండింగ్ ఛాంపియన్స్ ఇండియన్ రైల్వేస్‌పై 39-37 తేడాతో విజయం సాధించిన హర్యానా టైటిల్‌ను కైవసం చేసుకుంది. హర్యానా చివరి దశలో విజయం సాధించడానికి ముందంజలో ఉన్నా, రైల్వేస్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకునే ఒత్తిడిలో కూడా అద్భుతమైన ప్రదర్శనను అందించింది. హర్యానా తరఫున నికితా అత్యుత్తమ ప్రదర్శన చేసి 17 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. అలాగే హర్యానా జట్టులోని రుచి తొమ్మిది పాయింట్లతో బలమైన మద్దతును అందించగా, రాజ్ రాణి దాడులలో హర్యానాను నియంత్రణలో ఉంచడానికి దోహదపడింది. మ్యాచ్ కీలక దశల్లో ఆమె జట్టుకు మద్దతు ఇచ్చింది. ఇండియన్ రైల్వేస్ తరఫున పూజ 11 పాయింట్లతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. పూజకు సోనాలి షింగేట్ నుండి మరో బలమైన ఆల్ రౌండ్ సహకారం లభించింది. వారు ఒక్కొక్కరు ఆరు పాయింట్లు జోడించారు. ఆలస్యంగా ముందుకు సాగినప్పటికీ నాకౌట్ దశల్లో హర్యానా స్థిరమైన ప్రదర్శనలతో టైటిల్‌ను గెలుచుకుంది. క్వార్టర్ ఫైనల్స్‌లో మధ్యప్రదేశ్‌ను అద్భుతంగా ఓడించిన తర్వాత, హర్యానా టోర్నమెంట్‌కు ముందు ఫేవరెట్‌గా ఉన్న హిమాచల్‌ప్రదేశ్‌ను సెమీఫైనల్‌లో ఓడించింది. మరోవైపు, ఇండియన్ రైల్వేస్ టోర్నమెంట్ అంతటా తమ అనుభవాన్ని ప్రదర్శించింది. క్వార్టర్ ఫైనల్స్‌లో మహారాష్ట్ర, సెమీ ఫైనల్స్‌లో తమిళనాడుపై ఘన విజయం సాధించి ఫైనల్‌కు చేరుకుంది. టైటిల్ పోరులో తృటిలో ఓడిపోయే ముందు కూడా పోటీలో అత్యంత నిలకడగా రైల్వేస్ జట్టు పట్టుదలతో వ్యవహరించింది. ఇక సెమీఫైనలిస్టులుగా ఓడిన హిమాచల్‌ప్రదేశ్, తమిళనాడు జట్లకు కాంస్య పతకాలు లభించాయి.

# ఆస్ట్రేలియా ఓపెన్ విజేతగా రిబకినా

## హోరాహోరీ పోరులో సబలెంకా ఓటమి



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా ఓపెన్-2026 మహిళల సింగిల్స్ విజేతగా కజకిస్తాన్ స్టార్ ఎలెనా రిబకినా నిలిచింది. శనివారం జరిగిన ఫైనల్ పోరులో ప్రపంచ నంబర్ 1 ఆర్యనా సబలెంకాపై 6-4, 4-6, 6-4 తేడాతో విజయం సాధించిన రిబకినా తొలి ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ఐు దక్కించుకుంది. ఈ ఫైనల్ మ్యాచ్‌లో చివరి వరకూ నువ్వానేనా అన్నట్లు సాగింది. తొలి సెట్‌లో నిలకడైన ఆటతో 6-4 తేడాతో రిబకినా గెలుచుకుంది. అనంతరం సబలెంకా తన మార్కు పవర్ హిట్టింగ్‌తో పుంజుకుంది. ఈ సెట్‌లో రిబకినాను 6-4 తేడాతో ఓడించిన సబలెంక మ్యాచ్‌ను నిర్ణయాత్మక మూడో సెట్‌కు తీసుకెళ్లింది. ఈ సెట్‌లో కూడా సబలెంకా సత్తా చాటింది. వరుస గేమ్‌లు గెలుస్తూ 3-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అయితే రెండుసార్లు బ్రేక్ చేసిన రిబకినా 6-4 తేడాతో సెట్‌ను సొంతం చేసుకుంది.

# డబ్ల్యుపిఎల్ ఫైనల్‌లో బెంగళూరు

## రెండో ప్లేస్‌లో గుజరాత్.. మూడో స్థానానికి గట్టి పోటీ

**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్) 2026 చివరి అంకానికి వచ్చేసింది. యూపీ వారియర్జ్ పై విజయం సాధించి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు డబ్ల్యూపీఎల్ 2026 సీజన్‌లో ఫైనల్‌లో అడుగుపెట్టిన తొలి జట్టుగా నిలిచింది. ఈ సీజన్‌లో లీగ్ దశలో అన్ని మ్యాచ్‌లు (ఎనిమిది) ఆడిన ఆర్‌సీబీ ఆరు విజయాలను సాధించి +1.247 నెట్ రన్ రేటు కలిగి 12 పాయింట్లతో పాయింట్ల పట్టిక లో అగ్రస్థానాన్ని ఖాయం చేసుకుంది. ఆర్‌సీబీతో పాటు, గుజరాత్ జయింట్స్, ముంబై ఇండియన్స్ 8 మ్యాచ్‌లు ఆడగా, మిగిలిన రెండుజట్లు తలా 7మ్యాచ్‌లు ఆడేశాయి. ఇక లీగ్ దశలో ఏ జట్టు ఆర్‌సీ బీ పాయింట్లను దాటడం కాదు కదా సమం చేసే అవకాశం లేదు. ఈ క్రమంలోనే ఆర్‌సీబీ ఫైనల్‌కు చేరుకుంది. లీగ్ నిబంధనల ప్రకారం టేబుల్ టాపర్ (పాయింట్ల పట్టికలో అగ్రస్థానం) జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. పాయింట్ల పట్టికలో రెండు, మూడు స్థానాల్లో నిలిచిన జట్లు ఎలిమినేటర్ మ్యాచ్ ఆడతాయి. ఇందులో గెలిచిన జట్టు ఫైనల్ కు చేరుకుంటుంది. ఇప్పటికే





బెంగళూరు ఫైనల్ చేరుకోవడంతో మిగిలిన రెండు స్థానాల కోసం ఏకంగా 2 జట్లు పోటీపడుతున్నాయి. ఈ సీజన్‌లో గుజరాత్ ఇప్పటి వరకు 8 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 5 మ్యాచ్‌ల్లో విజయం సాధించి -0.168 నెట్ రన్ రేట్‌తో 10 పాయింట్లతో పట్టికలో రెండో స్థానంలో కొనసాగుతోంది. గుజరాత్ తమ చివరి లీగ్ మ్యాచ్ ముంబైపై విజయం సాధించడంతో ఎలిమినేటర్ మ్యాచ్‌కు అర్హత సాధించింది. అలాగే ఈ సీజన్‌లో ఇప్పటి వరకు ముంబై ఇండియన్స్ 8 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో మూడు మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. ప్రస్తుతం ఆ జట్టు ఖాతాలో -0.059 నెట్ రన్ రేట్, ఆరు పాయింట్లుతో పట్టికలో మూడో స్థానంలో ఉంది. ఇక ఈ సీజన్‌లో ఇప్పటి వరకు ఢిల్లీ క్యాపిటల్స్ ఏడు మ్యాచ్‌లు ఆడింది. మూడుమ్యాచ్‌ల్లో గెలిచి 6పాయింట్లతో పట్టికలో నాలుగోస్థానంలో కొనసాగుతోంది. తన చివరి మ్యాచ్‌ను యూపీతో ఆడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే ముంబై వర్సెస్ గుజరాత్ మ్యాచ్‌తో సంబంధం లేకుండా ఎలిమినేటర్‌కు అర్హత సాధిస్తుంది. ఓడిపోతే మాత్రం ఇతర జట్ల ఫలితాలు, రన్‌రేట్ లెక్కల పై ఆధాపడి ఉంటుంది. యూపీ వారియర్జ్ ఇప్పటి వరకు ఏడు మ్యాచ్‌లు ఆడింది. ఇందులో రెండు మ్యాచ్‌ల్లోనే విజయం సాధించింది. నాలుగు పాయింట్లతో చివరి స్థానంలో నిలిచింది, ఈ జట్టు ఎలిమినేటర్‌కు అర్హత సాధించాలంటే ముందుగా ఢిల్లీ పై భారీ తేడాతో గెలుపొందాలి. అప్పుడు అన్ని జట్ల పాయింట్లు సమమైనా నెట్‌రన్‌రేటు మెరుగ్గా ఉంటే యూపీ ఎలిమినేటర్‌కు అర్హత సాధిస్తుంది. ప్రస్తుత పరిస్థితుల్లో యూపీ ఎలిమినేటర్‌కు చేరుకోవాలంటే ఏదైన అద్భుతం జరగాల్సిందే.




## ప్రపంచ అథ్లెటిక్స్ మీట్‌లో తేజస్విన్‌కు హైజంప్ టైటిల్

**న్యూఢిల్లీ:** ప్రపంచ అథ్లెటిక్స్ కాంస్య మీట్ 2026, డెలాస్ డాడ్స్ ఇన్విటేషనల్‌లో హైజంప్ టైటిల్‌ను తేజస్విన్ శంకర్ కైవసం చేసుకున్నాడు. అమెరికాలోని మాన్‌హట్టన్‌లో శనివారం జరిగిన ఈ పోటీలో పారిస్ ఒలింపిక్ రజత పతక విజేత షెల్బీ మెక్‌వెన్‌ను ఓడించి సంచలన విజయం సాధించాడు. ఈ టోర్నీలో శంకర్ అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు, మొదటి ప్రయత్నంలోనే 2.26 మీటర్ల వరకు అన్ని మార్కులను సాధించి హోమ్ ఫేవరెట్ షెల్బీని అధిగమించాడు. అతడు 2.26 మీటర్లతో తన మూడు ప్రయత్నాలలోనూ విఫలమైన తర్వాత 2.22 మీటర్లతో రెండవ స్థానంలో నిలిచాడు. ఫిబ్రవరి 2023లో బోస్టన్‌లో 2.26 మీటర్ల దూరంతో ఇండోర్ హైజంప్ టైటిల్‌ను గెలుచుకున్న తర్వాత శంకర్ చేసిన అత్యుత్తమ ప్రయత్నం ఇది.



## టి 20లో పాక్ గెలుపు

### 90 రన్స్ తేడాతో ఆస్ట్రేలియా ఓటమి

**న్యూఢిల్లీ:** టీ20 ప్రపంచ కప్ కోసం పాకిస్తాన్ అద్భుతంగా సిద్ధ మవుతోంది. మొదటి టీ20 గెలిచిన తర్వాత, పాక్ లాహోర్‌లో శనివారం జరిగిన రెండవ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాను నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 90 పరుగుల తేడాతో ఓడించింది. 199 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఆస్ట్రేలియా 15.4 ఓవర్లలో 108 పరుగులకే ఆలౌట్ అయింది. అబ్రార్ అహ్మద్, షాదాబ్ ఖాన్ చెరో 3 వికెట్లు పడగొట్టారు. అంతకుముందు, పాకిస్తాన్ కెప్టెన్ సల్మాన్ అఘా కేవలం 40 బంతుల్లో 76 పరుగులు చేసి పాకిస్తాన్ 198 పరుగులు చేసింది. వికెట్ కీపర్ బ్యాటర్ ఉస్మాన్ ఖాన్ కూడా 36 బంతుల్లో 53 పరుగులు చేసి అర్ధ సెంచరీ చేశాడు. అయితే, స్టార్ బ్యాటర్ బాబర్ అజామ్ 5 బంతుల్లో కేవలం 2 పరుగులకే అవుట్ అయ్యాడు. ఆస్ట్రేలియా తరపున ఐదుగురు బౌలర్లు ఒక్కొక్కరు వికెట్ తీసుకున్నారు, ఆడమ్ జంపా జట్టులో కీలక ఆటగాడు. ఇక ఆస్ట్రేలియా సిరీస్‌లో 1-0 తేడాతో వెనుకబడి ఉంది.

## టాటా స్టీల్ చెస్‌లో అర్జున్, ప్రజ్ఞా ఓటమి

**న్యూఢిల్లీ:** విజ్క్ ఆన్ జీలో జరిగిన 2026 టాటా స్టీల్ చెస్ మాస్టర్స్‌లో రౌండ్ 11 మ్యాచ్‌లలో భారత గ్రాండ్‌మాస్టర్లు ఎరిగైసి అర్జున్, ప్రజ్ఞానంద రమేష్‌బాబు ఇద్దరూ ఓడిపోయారు. శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో తెల్లటి పావులు కలిగిన అర్జున్ 2025 ఫిడే ప్రపంచ కప్ విజేత జావోఖిర్ సిందరోవ్ కంటే వెనుకబడిపోయాడు. టైటిల్ కోసం పోటీ ముమ్మరం కావడంతో ఉజ్బెక్ గ్రాండ్‌మాస్టర్ లీడర్ నోడిర్‌బెక్ అబ్దుసత్తోరోవ్‌తో కలిసి అగ్రస్థానంలో నిలిచే ప్రయత్నం చేశాడు. అదే సమయంలో, ప్రజ్ఞానంద జర్మనీకి చెందిన విన్సెంట్ కీమర్ చేతిలో ఓడిపోయాడు, ఇది టోర్నమెంట్‌లో అతని మూడవ ఓటమిని సూచిస్తుంది. మరోవైపు, ప్రస్తుత ప్రపంచ చెస్ ఛాంపియన్ దొమ్మరాజు గుకేష్ తోటి భారతీయుడు అరవింద్ చితంబరంతో జరిగిన మ్యాచ్‌లో తెల్లటి ముక్కలతో డ్రాగా ముగించాడు. కేవలం రెండు రౌండ్ల ఆట మిగిలి ఉండగా, 11 రౌండ్ల తర్వాత 5.5 పాయింట్లతో గుకేష్ ఎనిమిదో స్థానంలో నిలిచి అత్యుత్తమ స్థానంలో నిలిచాడు. టాటా స్టీల్ మాస్టర్స్ ప్రస్తుత ఛాంపియన్ ప్రజ్ఞానంద 4.5 పాయింట్లతో 11వ స్థానంలో ఉన్నాడు. 14 మంది ఆటగాళ్ల ఫీల్డ్‌లో అరవింద్ మరియు అర్జున్ చెరో 4 పాయింట్లతో 12వ మరియు 13వ స్థానంలో ఉన్నారు.



వాణిజ్యం



## వెండి, బంగారం ధరల్లో అనూహ్య పతనం!

**న్యూఢిల్లీ,జనవరి 31:** బులియన్ మార్కెట్‌లో దూసుకునిపోయిన బంగారం వెండిధరలు వారాంతంలో ఒక్కసారిగా తగ్గిపోయాయి. అంతర్జాతీయ విపణిలో ఔన్స్ బంగారం ఒక్కరోజులో 594 డాలర్లు క్షీణించి 4732 డాలర్లు, వెండిధర 36 డాలర్లు క్షీణించి 78 డాలర్లకు పరిమితం అయ్యాయి. ఈప్రభావం దేశీయ బులియన్ మార్కెట్‌పై చూపించింది. 10 గ్రాముల స్వచ్ఛత బంగారం రూ.21,860కిపైగా తగ్గి రూ.1,57,840కి చేరింది. అలాగే కిలో వెండి ధర కూడా రూ.లక్షకుపైగా పతనం అయి రూ.2.99 లక్షలవద్ద స్థిరపడింది. ముందురోజు ఈ ముగింపుధరలు రూ.1,79,800గాను, రూ.3,99,600గాను కొనసాగిన సంగతి తెలిసిందే. ఇక ఎంసిఎక్స్‌లో జరిగే తులం బంగారం ఏప్రిల్ కాంట్రాక్టుధర రూ.1,80,499వద్దప్రారంభం అయి రూ.1,83,439వద్ద గరిష్టాన్ని తాకింది. ఆతర్వాత మళ్లీ దిగజారి రూ.1,50,849కి చేరుకుంది. 18శాతం క్షీణించినట్లు బులియన్ నిపుణుల అంచనా. అలాగే వెండిధరలు మార్చినెల కిలో కాంట్రాక్టుధరలు రూ.3,83,898వద్దప్రారంభం అయి రూ.3,89,986వద్ద గరిష్టస్థాయికి చేరింది ఆ తర్వాత రూ.2,91,922 వద్దకనిష్టస్థాయికి చేరుకుని అక్కడే ముగిసింది. ఈ కాంట్రాక్టుధరల్లో 27శాతం నష్టంజరిగినట్లు ట్రేడర్లు అంచనావేసారు.

# కేంద్ర బడ్జెట్: ఎక్స్ఛేంజిల్లో ట్రేడింగ్!




**ముంబయి,జనవరి 31:** కేంద్ర ప్రభుత్వం 2026-27 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో భారత స్టాక్ ఎక్స్ఛేంజీలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఆదివారం అయినప్పటికీ స్టాక్ మార్కెట్లలో పూర్తిస్థాయి ట్రేడింగ్ నిర్వహించనున్నట్లు ప్రకటించాయి. దీంతో ఇన్వెస్టర్లు బడ్జెట్ ప్రకటనలకు అనుగుణంగా తమ వ్యూహాలను మార్చుకునేందుకు వీలు కలుగుతుంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రేపు ఉదయం 11 గంటలకు లోక్‌సభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ నేపథ్యంలో మార్కెట్లు యథావిధిగా ఉదయం 9:15 గంటల నుంచి మధ్యాహ్నం 3:30 గంటల వరకు పనిచేస్తాయని నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) ఒక సర్క్యులర్‌లో స్పష్టం చేసింది. నిర్మలా సీతారామన్‌కు ఇది వరుసగా తొమ్మిదో బడ్జెట్ కావడం విశేషం. ఎన్డీయే కూటమి వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చాక ప్రవేశపెడుతున్న రెండో పూర్తిస్థాయి బడ్జెట్ ఇది. ఫిబ్రవరి 1న సెటిల్‌మెంట్ హాలిడే కావడంతో ట్రేడింగ్‌పై కొన్ని నిబంధనలు వర్తిస్తాయి. జనవరి 30న కొనుగోలు చేసిన షేర్లను బడ్జెట్ రోజున (ఫిబ్రవరి 1) అమ్మడానికి వీలుండదు. అలాగే బడ్జెట్ రోజున కొన్న స్టాక్స్‌ను మరుసటి రోజు విక్రయించడం సాధ్యం కాదు. ప్రభుత్వ రుణ ప్రణాళిక, ద్రవ్య లోటు లక్ష్యాలపై ఇన్వెస్టర్లు ప్రధానంగా దృష్టి సారించారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ద్రవ్య లోటు జీడీపీలో 4.1శాతం నుంచి 4.2శాతం మధ్య ఉండొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కాగా, ఆర్థిక సర్వే 2025-26ను ఇప్పటికే ఈ నెల 29న పార్లమెంటులో ప్రవేశపెట్టారు.

## 195 లక్షల టన్నులకు పెరిగిన చక్కెర ఉత్పత్తి



**ముంబయి,జనవరి 31:** చక్కెర ఉత్పత్తి దేశంలో ఒక్క జనవరినెలలోనే 195.03 లక్షల టన్నులకు పెరిగింది. గత సీజన్‌లో ఇదే కాలంలో 164.79 లక్షల టన్నులకు చేరిన ఉత్పత్తి ఈ ఏడాది గణనీయంగాపెరిగిందని భారత చక్కెర ఉత్పత్తిదారుల సంఘం వెల్లడించింది. వార్షిక ప్రాతిపదికన ఉత్పత్తిలో 18.4 శాతం పెరుగుదలను నమోదుచేసింది. ఇస్మా వివరాల ప్రకారం, ప్రస్తుతం దేశవ్యాప్తంగా 515 చక్కెర ఫ్యాక్టరీలు పనిచేస్తున్నాయి. గత సంవత్సరం ఇదే సమయంలో పనిచేస్తున్న 501 మిల్లుల కంటే కొంచెం ఎక్కువ. చక్కెర క్రషింగ్ సీజన్ సాధారణంగా అక్టోబర్‌లో ప్రారంభమవుతుంది. డేటా ప్రకారం, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, కర్ణాటక దేశంలోనే అత్యధికంగా చక్కెర ఉత్పత్తి చేసే రాష్ట్రాలు. ఈ మూడు రాష్ట్రాలలో ఈ సంవత్సరం ఉత్పత్తి పెరిగింది. మహారాష్ట్రలో చక్కెర ఉత్పత్తి 7.872 మిలియన్ టన్నులకు చేరుకుంది, గత సీజన్ ఇదే కాలంతో పోలిస్తే ఇది దాదాపు 42 శాతం ఎక్కువ. రాష్ట్రంలో ప్రస్తుతం 206 ఆపరేషనల్ మిల్లులు ఉన్నాయి, గత సంవత్సరం ఇదే కాలంలో 190 ఉన్నాయి. రెండవ స్థానంలో ఉన్న ఉత్తరప్రదేశ్ జనవరి చివరి నాటికి 5.51 మిలియన్ టన్నుల చక్కెరను ఉత్పత్తి చేసింది. ఇది గత సంవత్సరం కంటే దాదాపు 2.5 మిలియన్ టన్నులు (సుమారు 5 ) ఎక్కువ, దీనికి స్థిరమైన క్రషింగ్ మద్దతు ఉంది. కర్ణాటకలో క్రషింగ్ కూడా మెరుగుపడింది, గత సీజన్‌తో పోలిస్తే ఉత్పత్తి దాదాపు 15 పెరిగింది. కేంద్ర వ్యవసాయ మంత్రిగా శరద్‌పవార్ కొనసాగిన తరుణంలో ఆయన ప్రత్యేకించి ఆర్థికశాఖ, ప్రధానులతో చర్చించి చక్కెర మిల్లులకు ఎగుమతులపై ఆంక్షలు సడలింపులు, ఇథనాల తయారీ వంటి వాటిపై పలు ప్రయోజనాలకోసం కృషిచేసేవారు. ఇపుడు చక్కెర మిగులునిల్వలు క్లియర్‌చేసుకోవాలని ఉత్పత్తిదారులకు ఎగుమతి ఆర్డర్లు ఒక్కటే కీలకం.




# ఎల్టీసిజి, ఎస్టీసిజిలను పునఃసమీక్షించాలి!

## ఆర్థిక మంత్రికి ఇన్వెస్టర్ల సూచనలు

**న్యూఢిల్లీ,జనవరి 31:** కేంద్ర బడ్జెట్‌లోమూడు కీలక ప్రకటనలుచేస్తే స్టాక్ మార్కెట్లు దూసుకుపోతాయని మార్కెట్‌నిపుణులు సూచిస్తున్నారు. ఈ అంశాలకు జెరోధా సీఈవో నితిన్ కామత్ కూడా మద్దతుతెలిపారు. షేర్లపై దీర్ఘకాలిక మూలధన లాభాల (ఎల్టీసిజి) పన్నులో ఏడాదికి రూ.1.25 లక్షల వరకు మినహాయింపు ఆ మొత్తాన్ని మించిన లాభాలపై 12.5 శాతం పన్ను అమలులో ఉంది. అయితే ఈ పన్ను మినహాయింపు పరిమితిని రూ.5 లక్షలకు పెంచాలని ఇన్వెస్టర్లుకోరుతున్నారు. స్వల్పకాలిక మూలధన లాభాల (ఎస్టీసీజీ)పై ప్రస్తుతం 20 శాతం పన్ను ను 10 శాతాకి తగ్గించాలని సూచిస్తున్నారు. రూ.1.5 లక్షల వరకు లాభాలపై పన్ను మినహాయింపు ఇవ్వాలన్న డిమాండ్ వస్తోంది. డిమాండ్‌గా షేర్ల కొనుగోలు, అమ్మకాలపై విధించే సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్ ఎస్టీటీని పూర్తిగా రద్దు చేయాలని లేదా మరింతగా తగ్గించాలని కోరుతున్నారు. ఈక్విటీ డెలివరీపై 0.1 శాతం డెరివేటివ్స్‌పై.01 శాతం, ఇంట్రాడే ట్రేడింగ్‌పై 0.025 శాతం ఎస్టీటీవసూలు చేస్తున్నారు. ట్రేడింగ్‌పరిమాణం భారీగా ఉన్నవారికి పెనుభారం అవుతోందని నిపుణులు చెబుతున్నారు. బడ్జెట్ 2026కు ముందు జెరోధా సీఈవో నితిన్ కామత్ ఎస్టీటీపై ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్టీసీజి పన్ను లేని సమయంలో ఎస్టీటీని అమలు చేశారు. ఇప్పుడు ఎల్టీసీజీ పన్ను తిరిగి వచ్చిన తర్వాత కూడా ఎస్టీటీని కొనసాగించడం వల్ల పెట్టుబడిదారులపై ద్వంద్వ పన్నుల భారం పడుతోందని ఆయన వ్యాఖ్యానించారు. మూడు డిమాండ్లలో కనీసం కొన్నింటినైనా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రకటిస్తే, స్టాక్ మార్కెట్‌లో భారీ ర్యాలీ కనిపించే అవకాశం ఉందని రిటైల్ ఇన్వెస్టర్లకు ఇది భారీ ఊరటనిస్తుందని భావిస్తున్నారు.

### ఈక్విటీలపై రాబడికి ఐటిచట్టం

# సెక్షన్ 87-ఎ వర్తించదు!

### డెల్లాయిట్ ఇడి దీపికా మాథుర్



**న్యూఢిల్లీ,జనవరి 31:** వేతన జీవులకు పన్ను భారం తగ్గించే ఉద్దేశంతో ఆదాయ పరిమితిని కేంద్రం రూ.12 లక్షలకు పెంచిన విషయం తెలిసిందే. అయితే, ఓ ప్రత్యేక సందర్భంలో మాత్రం ఈ పరిమితికన్న ఆదాయం తక్కువ ఉన్నప్పటికీ పన్ను చెల్లించాల్సి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. సాధారణ ఉద్యోగి ఏడాదికి రూ.12.75 లక్షలు సంపాదిస్తేప్రామాణిక తగ్గింపు రూ.75 వేలు మినహాయింపు తర్వాత రూ.12 లక్షలపై పన్ను రూ.60 వేలు. ఆదాయ పన్ను సెక్షన్ 87ఏ ప్రకారం ఈ మొత్తానికీ మినహాయింపు వర్తిస్తుంది. దీంతో సదరు ఉద్యోగిపై ఎలాంటి పన్ను భారం పడదని డెలాయిట్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దీపికా మాథూర్ తెలిపారు. ఈక్విటీలపై రాబడికి ఈ 87ఏ సెక్షన్ వర్తించదని మాథుర్ వివరించారు. దీర్ఘకాలిక పెట్టుబడుల ద్వారా ఏడాదికి రూ.1.25 లక్షలు ఆర్జిస్తే ఆ మొత్తంపై 12.5 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఉద్యోగి మొత్తం ఆదాయం రూ.12 లక్షల లోపు ఉన్నప్పటికీ అందులో ఈక్విటీల ద్వారా పొందిన ఆదాయం రూ.1.25 లక్షల కంటే ఎక్కువైతే పన్ను భారం తప్పదని చెప్పారు. ఓ ఉద్యోగి మొత్తం ఆదాయం రూ.11 లక్షలు (జీతం రూ.9.75 లక్షలు, ఈక్విటీ రూ.1.25 లక్షలు) ఈక్విటీల ద్వారా వచ్చిన ఆదాయం పరిమితికి లోబడి ఉండడం వల్ల ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం ఉండదన్నారు. ఉద్యోగి ఆదాయం రూ.11 లక్షలు (జీతం రూ.8 లక్షలు, ఈక్విటీ రూ.3 లక్షలు) అయితే మాత్రం ఈక్విటీలో రూ.1.25 లక్షలు పోగా మిగిలిన రూ.1.75 లక్షలపై రూ.12.5 శాతం పన్ను చెల్లించాల్సి వస్తుందన్నారు. ఈక్విటీల ద్వారా పొందిన ఆదాయం పరిమితి (రూ.1.25 లక్షలు) కి మించడమే దీనికి కారణమని మాథూర్ వివరించారు. ఈక్విటీలపై దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను రేట్లు రెండు పన్ను విధానాల్లోనూ ఒకేలా ఉన్నాయి. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వచ్చే వడ్డీకి రిబేట్ వర్తిస్తుంది, ఈక్విటీ లాభాలకు వర్తించదు. అయినప్పటికీ, రూ.1.25 లక్షలు దాటిన లాభాలపై మాత్రమే 12.5 శాతం ప్రత్యేక రేటుతో పన్ను విధిస్తున్నందున, ఈక్విటీలపై కఠినంగా పన్ను వేస్తున్నారని చెప్పడం సరికాదని మాథుర్ వెల్లడించారు.

# ఆర్బీఐ విదేశీ కరెన్సీ ఖజానా కళకళ



**ముంబయి,జనవరి 31:** భారతదేశ విదేశీ మారక నిల్వలు జీవితకాల గరిష్టాలకు పెరిగాయి. జనవరి 23తో ముగిసిన వారంలో ఫారెక్స్ నిల్వలు 8.053 బిలియన్ డాలర్లు, పెరిగి రికార్డు స్థాయిలో 709.413బిలియన్‌డాలర్లకు చేరాయి. ఆర్బీఐ ఖజానాలో బంగారం, విదేశీ కరెన్సీ నిల్వలు పెరగడంతో ఈ వృద్ధి కనిపించింది. ప్రత్యేకించి గత కొన్ని వారాల వ్యవధిలోనే భారత ఖజానాలోని విదేశీ కరెన్సీ నిల్వలు (డాలర్, యూరో, పౌండ్, యెన్, రూబుల్ వంటివి) భారీగా పెరిగాయని ఆర్‌బీఐ నివేదికలో ప్రస్తావించింది. జనవరి 23తో ముగిసిన వారంలో విదేశీ కరెన్సీ నిల్వలు 2.367 బిలియన్ డాలరు మేర 562.885 బిలియన్ డాలర్లకు చేరాయి. ముందు వారంతో పోలిస్తే, జనవరి 23తో ముగిసిన వారంలో భారత ఖజానాలోని బంగారం నిల్వలు సైతం 5.635 బిలియన్ డాలర్లు మేర పెరిగి 123.088 బిలియన్ డాలర్లకు చేరాయి. భారతదేశ విదేశీ మారక నిల్వలు చివరిసారిగా 2024 సెప్టెంబరులో 704.89 బిలియన్ డాలర్ల గరిష్ట స్థాయికి చేరాయి. 16 నెలల తర్వాత మళ్లీ ఈ వారంలోనే భారత ఫారెక్స్ నిల్వలు రూ.65 లక్షల కోట్ల స్థాయిని చేరాయి. 2022లో భారత్ విదేశీ మారక నిల్వలు ఏకంగా 71 బిలియన్ డాలర్లు తగ్గిపోయాయి. కానీ 2023 నుంచి తీరుమారింది. భారత్ విదేశీ మారక నిల్వలు 2023లో 58 బిలియన్ డాలర్లు, 2024లో 20 బిలియన్ డాలర్లు, 2025లో 56 బిలియన్ డాలర్లు చొప్పున పెరిగాయి. 11 నెలల పాటు విదేశీ వాణిజ్యం చేసేందుకు సరిపడా విదేశీ కరెన్సీ నిల్వలు భారత్ వద్ద సిద్ధంగా ఉన్నాయని ఆర్‌బీఐ వెల్లడించింది. విదేశీ వాణిజ్యం, అంతర్జాతీయ లావాదేవీలు, విదేశీ పెట్టుబడులు, రుణాలు, విదేశీ మారక నిల్వల విషయంలో భారత్ బలంగా ఉందని స్పష్టం చేసింది. విదేశాల కరెన్సీ నిల్వలను ఆర్థిక పరిభాషలో ఫారిన్ కరెన్సీ అసెట్స్ (ఎఫ్‌సీఏ) అంటారు. విదేశీ మారక నిల్వల్లో సింహభాగం విదేశాల కరెన్సీ నిల్వలు బంగారం నిల్వలు ఉంటాయి. మూడో స్థానంలో స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్‌డీఆర్) ఉంటాయి. 2026 జనవరి 23 నాటికి భారతదేశం చేతిలో 18.737 బిలియన్ డాలర్లు విలువైన ఎస్‌డీఆర్‌లు ఉన్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14